సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
సోమవారం ● 21 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 177 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/

చిలీలో భూకంపం



శాన్‌టియాగో: చిలీలో శనివారం రాత్రి భూకంపం సంభవించింది. భూకంప లేఖినిపై దీని తీవ్రత 6.7గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్లు సమాచారం అందలేదు. చిలీలోని కోక్యూంబోకు 15.6 కిలోమీటర్ల దూరంలో 56కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో కొక్యూంబో తీరంలో నివసించే వారు వెంటనే ఇళ్లను ఖాళీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తర్వాత ఆ ఆదేశాలను రద్దు చేసింది. సునామీ సృష్టించే తీవ్రమైన భూకంపం కాదని వారు తేల్చేశారు.

సిక్కిం రాష్ట్రంలో యూనివర్సల్ బేసిక్ ఇన్‌కమ్ పథకం

యాలకుల తోటలో.... ఏలికల ఘనత



2లో

అప్పులకుప్పగా భారత్



(ప్రత్యేక ప్రతినిధి)

మోడీ పైసా అప్పు తేలేదు..తిరిగి ఇతర దేవలకు కోట్లు సాయం చేస్తున్నాడు అని తెల్లారి లేస్తే మోడీ భక్తులు గొంతులు చించుకుంటారు. కానీ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్ డీఏ సర్కారు పాలనలో దేశం అప్పులకుప్పగా మారుతోంది. మోడీ ఏలుబడిలో గడిచిన నాలుగున్నరేళ్లలో దేశ రుణ భారం దాదాపు 50 శాతం పెరిగిపోయింది. భారత రుణ భారం రూ.82 లక్షల కోట్లను దాటిపోయింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ అప్పులపై ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. ఎనిమిదో ఎడిషన్ స్టేటస్ పేపర్ ప్రకారం గతేడాది సెప్టెంబర్ నాటికి మొత్తం కేంద్ర ప్రభుత్వ రుణాలు రూ.8203253 కోట్లను చేరుకున్నాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరిన జూన్ 2014లో రూ.5490763 కోట్లుగానే ఉన్నాయి. దీంతో మోదీ హయాంలో సర్కారీ రుణాలు మరో రూ.2712490 కోట్లు పెరిగాయన్నమాట. దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తానన్న నమో.. అప్పుల సేకరణకున్న ఏ అవకాశాన్నీ విడిచిపెట్టకపోవడం గమనార్హం. కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి రాకముందు గోల్డ్ బాండ్ల ద్వారా సమీకరించిన రుణాలేమీ లేవు. అయితే ఇప్పుడు ఆ మార్గంలో అందుకున్న అప్పుల విలువ రూ.9089 కోట్లుగా ఉంది. ఇక మార్కెట్ ఆధారిత రుణాలూ గతంతో పోల్చితే 47.5 శాతం పెరిగి రూ.52 లక్షల కోట్లకుపైగా పేరుకుపోయాయని ఈ నివేదిక స్పష్టం చేసింది.ప్రభుత్వ ఆదాయానికి వ్యయానికి మధ్య అంతరం తారాస్థాయికి చేరుతుండటంతో ద్రవ్యలోటు లక్ష్యాలు దెబ్బతింటున్నాయి. ఆదాయం కంటే ఖర్చులు పెరిగిపోతుండటంతో పాలనాపరమైన నిర్వహణలో భాగంగా ప్రభుత్వం అప్పుల బాట పడుతోంది. ముఖ్యంగా ఎన్నికలు సమీపిస్తుండటంతో ఓటర్లను ఆకట్టుకోవడంలో భాగంగా సంక్షేమ పథకాల కేటాయింపులను పెంచుతుండటం కూడా ఆర్థిక క్రమశిక్షణకు భంగం వాటిల్లుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి

మిగతా 2లో

విశాఖ సాగరతీరంలో.. భాస్కరోదయం

సోమవారం కొత్త కలెక్టర్ బాధ్యతల స్వీకరణ.. ఆరంభంతోనే అరుదైన బాణీ

స్వాగత సత్కారాలు, బొకేలు వద్దని ఆదేశం.. జిల్లా ఉన్నతాధికారులకే ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సుదీర్ఘ కాలం ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసి బదిలీ అయిన ప్రవీణ్‌కుమార్ స్థానంలో నియమితులైన కృత్తకలెక్టర్ కాటంనేని భాస్కర్ సోమవారం ఉదయం 10గంటలకు భాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా రికార్డ్ స్థాయిలో నాలుగున్నరేళ్లుకి పైగా పనిచేసి రికార్డ్ సృష్టించారు. విధి నిర్వహణలో తాలా నిక్కచ్చిగా ఉంటారని ప్రతీతి. అనవసర హంగులు ఆర్భాటాలకు భాస్కర్ దూరం.తన భాధ్యతల స్వీకరణ కార్యక్రమాన్ని పెద్ద ఈవెంట్‌గా మార్చవద్దని కేవలం జిల్లా కేంద్రాలలో పని



చేస్తున్న ఉన్నతాధికారులు మాత్రమే కలవాలని జిల్లాలో ఇతర అధికారుల రావద్దని వచ్చిన వారు కూడా ఎటువంటి బొకేలు తీసుకురావద్దని భాస్కర్ స్పష్టం చేసి తన పరిపాలన ఎలా ఉండబోతోందో సాంపిలే గా రుచి చూపారు. 94 సంవత్సరాల్లో 65 మంది పశ్చిమకు కలెక్టర్లుగా పనిచేయగా అత్యధిక కాలంపాటు పనిచేసిన వ్యక్తిగా భాస్కర్ నిలిచారు. ఆయన జులై 2014 నుంచి 2019 జనవరి 17 వరకు బాధ్యతలు నిర్వర్తించారు.పశ్చిమలో నాలుగున్నేళ్ల పాటు కలెక్టర్‌గా పనిచేసిన తాను ప్రజలతో ఆత్మీయతానుబంధాన్ని ఏర్పరుచు కున్నారు. అంతకంటే మించి అనుభవ

మిగతా 2లో



ఎమ్మెల్యే పదవికి
ఆకుల రాజీనామా

రాజమహేంద్రవరం: శాసనసభ్యత్వానికి రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను స్పీకర్ కోడెల శివప్రసాద్‌కు ఆయన అందజేయనున్నారు. భాజపా ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆయన రాజీనామా చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణకు ఫ్యాక్స్ ద్వారా రాజీనామా లేఖను పంపనున్నారు. ఆయన ఈ నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఆయన తన కార్యాచరణను ప్రకటించాల్సి ఉంది.

పవన్ మనోడే వదిలేయండి

తెలుగు తమ్ముళ్ళకు బాబు హుకుం ● రాజకీయాలలో పవన్‌కళ్యాణ్ సహజీవన పంథా!

టీడీపీ విమర్శలు సంధిస్తున్న నాలుగు పార్టీల జాబితా నుంచి ఉన్నట్టుండి జనసేన గాయబ్ అయిపోయింది. టెలికాన్ఫరెన్స్ లో ఇదే అంశాన్ని చంద్రబాబు ప్రస్తావించారట. వైసీపీ బీజేపీ టీఆర్ ఎస్ లపై మాత్రమే విమర్శలు సంధించాలని చంద్రబాబు చెప్పగా... మరి జనసేన మాటేమిటని పార్టీ సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రస్తావించగా... చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారట. చెప్పింది చేయండని అనవసర విషయాలు ప్రస్తావించవద్దని చంద్రబాబు క్లాస్ పీకారట. అంటే... టీడీపీ విమర్శలు సంధించే పార్టీల జాబితా నుంచి జనసేన గాయబ్ అయ్యిందన్న మాటేగా. జనసేన మీద విమర్శలు చేయొద్దనేగా. అంటే... గత కొన్ని రోజులుగా చంద్రబాబు అమలు చేస్తున్న వ్యూహానికి పవన్ కల్యాణ్ మెత్తబడిపోయారనే భావించక తప్పదన్న వాదన వినిపిస్తోంది. అంటే... ఈ ఎన్నికల్లోనూ టీడీపీతో జనసేన పొత్తు కుదిరినట్టే. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దోరణి అర్థంకాకుండా ఉంది. ఆయన ఎప్పుడు ఏ తరహా ప్రకటన చేస్తారన్నది తెలియకుండా ఉంది. ఇది ఆయన అభిమానులకు కలవరపరచే అంశమే. తాజాగా ఆయన చంద్రబాబు మీద కక్షతో టీఆర్ఎస్ పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు మద్ధతు ఇస్తోందని చెప్పడం ద్వారా పవన్



కళ్యాణ్‌లోని లోపల మనిషి బయటకు వచ్చారనుకోవాలి. సరిగ్గా చంద్రబాబు నాయుడు పనికట్టుకుని ఏ ఆరోపణ అయితే చేశారో.. అదే విషయాన్ని పవన్ కూడా చేసి, చంద్రబాబు మనసు చూరగొనడానికి ప్రయత్నించారా అన్న అనుమానం కలుగుతుంది. చంద్రబాబు కాని ఆయన పార్టీ నేతలు కాని గత ఏడాదిన్నరగా పవన్ కళ్యాణ్‌ను ఎన్ని రకాలుగా అవమానించింది చూశాం. గుంటూరులో జరిగిన సభలో పవన్ కళ్యాణ్ ఏపీ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై, ఆయన కుమారుడు, మంత్రి లోకేష్ సంచలన రీతిలో అవినీతి ఆరోపణలు చేశారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్‌పై టీడీపీ కూడా విరుచుకుపడింది. పవన్‌ను ఆటలో అరటి పండుగా టీడీపీ అభివర్ణించేది. మోడీకి జగన్‌తో పాటు పవన్ కూడా ఏజెంట్లు అని ప్రచారం చేసింది. మళ్లీ ఏమైందో తెలియదు కాని చంద్రబాబునాయుడు మాత్రం పవన్ కళ్యాణ్‌ను దువ్వడం ఆరంభించారు. పవన్‌కు ట్రాప్ వేశారు. ఆ ట్రాప్‌లో పడరని అనుకున్నాం కాని, దానిని వమ్ముచేస్తూ పవన్ కళ్యాణ్ సడన్‌గా చంద్రబాబు స్వరం వినిపించారు. వైసీపీతో పాటు టీడీపీని కూడా విమర్శిస్తున్నట్లు కనిపించినా, ఆయన కేంద్రీకరించింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పైన, జగన్ పైన అన్నది అర్థం అవుతూనే ఉంది. నిజానికి ఎవరైనా అధికారంలో ఉన్నవారిపై పోరాడతారు. వారిపై గట్టి విమర్శలు చేస్తారు. కాని పవన్ కళ్యాణ్ అందుకు భిన్నంగా మాట్లాడారు. చంద్రబాబుపై కేసీఆర్‌కు కక్ష ఉందని పవన్ కళ్యాణ్ కనిపెట్టారు. అదేదో తప్పు అన్నట్లుగా ఆయన మాట్లాడుతున్నారు. నిజానికి ఏపీలో టీఆర్ఎస్‌కు ఏమి బలం ఉంటుంది? ఫెడరల్ ఫ్రంట్ వేరు.. పొత్తు వేరు అన్న సంగతి గుర్తుంచుకోవాలి. కేసీఆర్ తనకు మద్ధతు ఇవ్వలేదని పవన్ కళ్యాణ్ దుగ్ధతో ఉన్నారా? చంద్రబాబు కూడా తాను కేసీఆర్‌తో పొత్తుకోసం ప్రయత్నించానని, కాని ఆయన ఒప్పుకోలేదని గతంలో చెప్పారు. ఆ తర్వాత తాను ఏ పార్టీని అయితే చెత్త పార్టీ అన్నారో, అదే కాంగ్రెస్‌తో

మిగతా 2లో



పడవలు బోల్తా

170 మంది గల్లంతు

ఇటలీ : మధ్యదరా సముద్రంలో విషాదం చోటు చేసుకొంది. వలసదారులతో ప్రయాణిస్తున్న రెండు పడవలు మునిగిపోవడంతో దాదాపు 170 మంది గల్లంతయ్యారు. గల్లంతైన వారంతా చనిపోయి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. లిబియా తీరంలో శనివారం ఒక పడవ మునిగిపోయినట్లు ఇటలీ నావికాదళం వెల్లడించింది. దీనిలో దాదాపు 117 మందికిపైగా ఉన్నట్లు వారు అంచనా వేశారు. వీరిలో 10 మంది మహిళలు, ఇద్దరు చిన్నారులు, ఒక శిశువు కూడా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ పడవ లిబియాలోని గారాబుల్లి రేవు నుంచి ప్రయాణం మొదలు పెట్టిన 10 గంటల తర్వాత మునిగి పోయినట్లు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ మైగ్రేషన్ ప్రతినిధి వెల్లడించారు. ఈ పడవలో మొత్తం 120 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. మరో పడవ మొరాకో నుంచి బయల్దేరి మధ్యదరా సముద్రానికి పశ్చిమాన అలబోరన్ సముద్రంలో మునిగిపోయింది. ఈ పడవలో 53 మంది ఉన్నారు. ఈ పడవ నుంచి ప్రాణాలతో బయటపడిన ఒక వ్యక్తిని తీరప్రాంతంలో అధికారులు గుర్తించి చికిత్స అందిస్తున్నారు.



గోవుల్లు తెల్లన...

3లో

జగమేమాయ!



ఇవే ఎన్నికలప్పుడు ఇస్తే ప్రలోభాలంటారు.. అదేఇప్పుడిస్తే ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చి రేపుఓట్లు దండుకోవచ్చని కాబోలు..!

జల్లికట్టు.. రికార్డ్ పట్టు



చెన్నై: గిన్నీస్ బుక్ రికార్డు కోసం తమిళనాడులో అతిపెద్ద జల్లికట్టును అధికారులు ఏర్పాటు చేశారు. పుదుకొట్టై జిల్లా విరాలీమలైలో సీఎం పళనిస్వామి ఆదివారం జల్లికట్టు పోటీలను ప్రారంభించారు. దీనిలో 2500 ఎద్దులు, 3వేల మంది యువకులు పాల్గొన్నారు. నామక్కల్ జరిగిన జల్లికట్టుకు కొల్లిమలైకు చెందిన మణికంఠన్ తన ఎద్దు తీసుకెళ్లాడు. ఈ ఎద్దు వాడివాసల్ నుంచి వెలుపలికి రాగా, దాని వేగానికి భయపడిన వీరులు పట్టుకోలేకపోయారు. దీంతో ఎద్దు పరుగులు తీస్తూ మైదానానికి వెలుపల ఉన్న 50 బావిలో పడిపోయింది.

అక్రమ వలసదారులకు ఉపశమనం

ప్రభుత్వ ప్రతిష్టంభనకు తెరదించేలా ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్: దాదాపు నెల రోజులుగా అమెరికా ప్రభుత్వం మూతపడి ఉన్న నేపథ్యంలో ఆ పరిస్థితికి తెరదించేందుకు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నాలు ప్రారంభించారు. ఇదే సమయంలో సరిహద్దు వెంట గోడ కట్టి తీరాలన్న తన పంతాన్ని నెగ్గించుకొనేలా ఆయన రాజీ ప్రతిపాదనలను ప్రస్తావించారు. చిన్నతనంలోనే అక్రమంగా సరిహద్దు దాటి అమెరికాలోకి ప్రవేశించిన వారు(డ్రీమర్స్), యుద్ధాల కారణంగా వివిధ దేశాల నుంచి వచ్చిన వారికి తాత్కాలిక ఉపశమనం కల్పిస్తామని ఆయన తాజాగా ప్రకటించారు. ప్రస్తుతం అమెరికాలో 7 లక్షల మంది డ్రీమర్లకు పౌరసత్వం మినహా, పని చేసుకునేందుకు మాత్రమే అనుమతి ఉంది. వీరితోపాటు వివిధ దేశాల నుంచి వచ్చిన మరో 3 లక్షల మంది ఇతర అక్రమ వలసదారులు సైతం ఈ పాలసీ కిందే ఉపశమనం పొందుతున్నారు. టీపీఎస్ కింద రక్షణ పొందుతున్న



వారికి మరో మూడేళ్ల పాటు వీసాలను పొడిగిస్తామని ట్రంప్ తాజాగా ప్రతిపాదించారు. అమెరికాలోకి చట్టబద్ధంగా వచ్చే వలసదారుల విషయంలో దేశానికి గర్వించదగ్గ చరిత్ర ఉందని, కానీ చాలా కాలంగా వలస

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | సోమవారం 21-1-2019

విశాఖ సాగరతీరంలో.. భాస్కరోదయం

(మొదటిపేజీ తరువాయి)

పాఠాలను నేర్చుకున్నారు. ఈ-కార్యాలయ విధానాన్ని అమలు చేయడంలో, ఉద్యోగుల వేలిముద్రల హాజరు విధానం అమలులోనూ ఇతర జిల్లాలకంటే సమర్ధంగా నిర్వహించగలిగారు. ప్రతి ఇంటికీ విద్యుత్తు కనెక్షన్‌ను అందించడంతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయగలిగారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి సాగునీటిని విడుదల చేయడంలో, గోదావరి పుష్కరాల నిర్వహణలో భాస్కర్ విశేష కృషి చేసారు.

పలు సంస్కరణలు.. అభివృద్ధి పనులు..

పశ్చిమగోదావరి జిల్లా అభివృద్ధికి కలెక్టర్ భాస్కర్ అనేక చర్యలు చేపట్టారు. అభివృద్ధి పనుల నిర్వహణతోపాటు అనేక సంస్కరణలను ఆయన రూపొందించి అమలు చేశారు. జిల్లాలో ఈ-కార్యాలయ విధానాన్ని అమలు చేయడం ద్వారా కాగితరహిత పాలనను అందించగలిగారు. ప్రభుత్వ పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేయడం ద్వారా రాష్ట్రస్థాయిలో ఇతర జిల్లాల్లోకంటే ముందంజలో నిలిచారు. ప్రజా సంతృప్తికర పాలన అందించడంలో, జీడీపీ సాధనలో ముందు వరుసలో నిలిచారు. జిల్లాలో అందరికీ వంటగ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం ద్వారా పొగరహిత జిల్లాగా తీర్చిదిద్దగలిగారు. అదేవిధంగా నూరు శాతం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించడం ద్వారా బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దారు. అంత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన నిర్మాణ పనుల్లో భాస్కర్ కీలక భూమిక పోషించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కుడికాలువ పూర్తి కావడానికిగానూ భూసేకరణ విషయంలో ఎంతో కీలకంగా వ్యవహరించారు. రైతులతో మాట్లాడి వారిని ఒప్పించడమే కాకుండా ఇటీవలే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి నిర్వహించిన కాంక్రీటు పనులకుగాను ప్రతిష్ఠాత్మకమైన గిన్నిస్ రికార్డును పొందడంలో ఆయన పాత్ర కూడా ఉండటం చిరస్థాయిగా నిలిచే అంశం. మీకోసం కార్యాక్రమానికి ఆయన ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. దాదాపు ప్రతి సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించడమే కాక దరఖాస్తులు సత్వరం పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకునే వారు. దీంతోపాటు డయల్‌యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తూ ప్రజలు తెలియజేసిన సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపాల్సిందిగా ఆదేశాలు జారీ చేసేవారు. దీనివల్ల ఎన్నో సమస్యలు పరిష్కారానికి నోచుకున్నాయి. పరిసరాల పరిశుభ్రత, మొక్కల పెంపకం, ఇంటింటా చెత్త సేకరణ, అందరికీ ఆరోగ్యం కార్యక్రమాల్లో మెరుగైన ఫలితాలు సాధించారు. కాన్పు సమయంలో మాతా శిశు మరణాలను గణనీయంగా తగ్గించేందుకు వైద్య ఆరోగ్య శాఖలో నూతన విధానాన్ని తీసుకువచ్చి విజయం సాధించారు. గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీ, సిమెంట్ రహదారుల నిర్మాణంలోనూ గణనీయమైన ప్రగతి సాధించారు. పలు శాఖలను సమన్వయ పరుస్తూ ఉపాధి హామీ పథకం కింద పలు ప్రగతి పనులు చేపట్టి రాష్ట్రస్థాయిలో జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చారు. ఇంతటి అభివృద్ధి పనులు, సంస్కరణలు నిర్వహించిన ఘనతను భాస్కర్ సాధించినప్పటికీ అధికారులు, ఉద్యోగులపాలిట కటువుగా ప్రవర్తించేవారనే ప్రచారం తరచూ జరుగుతూ వచ్చింది.


కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ ఉద్యోగులను కించపరిచే విధంగా భాస్కర్ వ్యాఖ్యలు చేయడాన్ని ఉద్యోగ సంఘాల నాయకులు తీవ్రంగా నిరసించడం, ఆందోళనలు నిర్వహించిన సంఘటనలున్నాయి. అటువంటి పరిస్థితుల్లో జిల్లాకు చెందిన మంత్రులు సైతం జోక్యం చేసుకుని ఉద్యోగ సంఘాల నాయకులతో, భాస్కర్‌తో చర్చలు నిర్వహించి వివాదాన్ని సద్దుమణిగేలా చేశారు. అలాగే ఓ సారి వారం రోజులు భాస్కర్ సెలవుపై వెళ్లి తిరిగి వచ్చి అధికారులతో సమీక్ష జరిపి సాక్షాత్ జిలా జాయింట్ కలెక్టర్ పా తీవ్రంగా మండిపడ్డారు. అయితే తనకు ఉద్యోగులపై ప్రత్యేకమైన కోపమేమీ లేదని, లక్ష్యాల సాధనలో కాస్తంత కటువుగా వ్యవహరించక తప్పని పరిస్థితని కలెక్టర్ అంతరంగిక చర్చల్లో చెబుతూ ఉండేవారు. ఎస్సీ కార్పొరేషన్‌లో ఉద్యోగులకు సంబంధించిన వివాదంలో హైకోర్టు తీర్పును అమలు చేయని కారణంగా జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్‌కు హైకోర్టు నెలరోజుల సాధారణ జైలు శిక్షను విధించడం అప్పట్లో సంచలనంగా మారింది.

వాకింగ్‌కి వెళ్లిన బీజేపీ నేత హత్య..!!




భోపాల్ : మధ్యప్రదేశ్‌లోని బర్వానీ ప్రాంతానికి చెందిన బీజేపీ నేత మనోజ్ థాకరే మృతి చెందారు. ఆదివారం ఉదయం వాకింగ్‌కి వెళ్లిన మనోజ్ గ్రామంలోని రాధా స్వామి భవన్ సమీపంలో విగతజీవిగా కనిపిం చినట్టు బర్వానీ ఏఎస్పీ చెప్పారు. మృత దేహానికి కొద్ది దూరంలో రక్తపు మరకలతో కూడిన ఒక రాడ్ను కనుగొన్నట్టు తెలిపారు. దర్యాప్తు చేపట్టా మని వెల్లడించారు. మనోజ్ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉం డొచ్చని వర్ల పోలీస్టేషన్ ఇన్చార్జి దినేష్ కుశ్వాహ అనుమానం వ్యక్తం చేశారు. కాగా, రాజకీయ నేతల వరుస హత్యలు మధ్యప్రదేశ్లో కలకలం రేపుతున్నాయి. వారం రోజుల క్రితం మంద్సౌర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రెసి డెంట్ ప్రహ్లాద్ బంధ్వార్ను దుండగులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ప్రహ్లాద్ హత్య కేసుతో సంబంధాలున్నాయని రాజస్థాన్లోని ప్రతాపఘర్లో మనీస్ బైరాగి అనే బీజేపీ కార్యకర్తను పోలీసులు అరెస్టు చేశారు.

దక్షిణ ధ్రువానికి చేరుకున్న మహిళా ఐపిఎస్



డెహ్రాడూన్: భారత్‌కి చెందిన ఒక ఐపీఎస్ అధికారిణి దక్షిణ ధ్రువానికి చేరుకొన్నారు. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ డీఐజీ అపర్ణ కెఅర్ జనవరి 13వ తేదీన దక్షిణ ధ్రువానికి చేరుకొన్నారు. ఆమె 2002లో యూపీ కేడర్ ఐపీఎస్ అధికారి ణిగా ఎంపికయ్యారు. ఈ విష యాన్ని డెహ్రాడూన్లోని ఐటీబీపీ నార్తర్న్ ఫ్రాంటియర్ ప్రధాన కార్యలయం నేడు ప్రకటించింది. ఈ అరుదైన ఘట్టాన్నిసాధించిన తొలి మహిళా ఐపీఎస్ అధికారిగా అపర్ణ నిలిచారు.

నేడు బెజవాడకు పవన్




విజయవాడ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం బెజవాడకు రానున్నారు. ఈ నెల 22 వరకు పవన్ బెజవాడలోనే ఉండనున్నారు. బిజెపి ఎమ్మెల్యే ఆకుల సోమవారం పవన్ సమక్షంలో జనసేనలో చేరనున్నారు. ఈ పర్యటనలో పవన్ పార్టీ పార్లమెంటరీ కమిటీలను కూడా అధికారికంగా ప్రకటించనున్నారు. వచ్చే నెల 9లోపు కీలక నేతలు జనసేన పార్టీలో చేరుతారని పార్టీ వర్గాలు తెలిపాయి.

కోల్‌కతాలో భారీ అగ్నిప్రమాదం

కోల్‌కతా : దక్షిణ కోల్ కతాలోని ఐదంతస్తుల భవనంలో ఆదివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం కారణంగా లక్షల రూపాయల విలువ చేసే పలు దుకాణాలకు, సామాగ్రికి తీవ్ర నష్టం జరిగింది. ప్రమాదంలో ఎవరూ మరణించినట్లు సమాచారం లేదు. మంటలను అదుపు చేసేందుకు 19 ఫైరింజన్లు వచ్చాయి. ప్రమాదం జరగ్గానే భవనంలోని కుటుంబాలను ఖాళీ చేయించడంతో గాయపడటంగానీ, ప్రాణ నష్టం గానీ జరగలేదు. శ్వాశ సంబంధమైన సమస్యలు ఉన్నవారిని ఆస్పత్రికి తరలించారు. భవనానికి లిఫ్ట్ లేక పోవడంతో జనం మెట్ల మీది నుంచి కిందికి చేరుకున్నారు. ప్రమాదానికి సరైన కారణం తెలియలేదు.

ఇంటికి చేరుకున్న అమిత్ షా



ఢిల్లీ : బిజెపి అధ్యక్షుడు అమిత్ షా ఢిల్లీలోని ఎయిమ్స్ అస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. స్వైన్ ఫ్లూ బారినపడ్డ షా.. ఎయిమ్స్లో చికిత్స చేయించు కున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం కుదుటపడడంతో ఆదివారం డిశ్చార్జ్ చేశారు. ఈ విషయాన్ని బిజెపి ప్రతినిధి అనిల్ బలుని తెలిపారు.

విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పైకి దూసుకెళ్లిన బస్సు

ముగ్గురికి తీవ్ర గాయాలు

చెన్నై : తమిళనాడులోని కాంచీపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విధుల్లో ఉన్న ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్‌ను అతివేగంగా దూసుకొచ్చిన ఓ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్‌తో పాటు రోడ్డు పక్కన నిల్చున్న మరో ఇద్దరు కూడా తీవ్ర గాయాలపాలయ్యారు. గుడువాంజేరి పట్టణంలోని ఓ కూడలి వద్ద శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా నడిరోడ్డుపై నిల్చుని డ్యూటీ చేస్తున్న కానిస్టేబుల్‌ను బస్సు ఢీకొడుతున్న చిత్రాలు కూడలిలో ఉన్న సీసీటీవీలో నమోదయ్యాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. అతివేగమే ఇంతటి ప్రమాదానికి కారణమైందని పోలీసులు తెలిపారు. కాగా, క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

అక్రమ వలసదారులకు ఉపశమనం

(మొదటిపేజీ తరువాయి)

విధానంలో లోటు పాట్లు ఉన్నాయని ట్రంప్ అన్నారు. ఎన్నికల్లో తాను ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చుకొనేందుకు ఒక మార్గం కాకపోతే మరో దారిలో వెళ్తానని వ్యాఖ్యానించారు. నాలుగు వారాల ప్రభుత్వ ప్రతిష్టంభనకు తెరదించేలా ట్రంప్ ఈ ప్రతిపాదన చేశారు. మెక్సికో సరిహద్దు వెంబడి గోడ కట్టేందుకు 5.7 బిలియన్ డాలర్లను ట్రంప్ కోరుతున్న సంగతి తెలిసిందే. దీన్ని డెమొక్రటిక్ సీనియర్ నేతలు విబేధించడంతో ఆర్థిక బిల్లులు ఆమోదం పొందక ప్రభుత్వ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ట్రంప్ తాజాగా చేసిన ప్రకటనను ప్రతినిధుల సభ స్పీకర్ నాన్సీ కొట్టి పారేశారు. ట్రంప్ గతంలో చేసిన ప్రతిపాదనలన్నీ కూడా ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఇవి సరైన విశ్వాసాన్ని కలగజేసేలా లేవని అభిప్రాయపడ్డారు.

మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

న్యూఢిల్లీ: పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్‌పై 23 పైసలు, డీజిల్‌పై 29 పైసలు పెరిగాయి. పెరిగిన ధరల అనంతరం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.70.95లు ఉండగా డీజిల్ రూ.65.45లు ఉంది.

ముంబైలో లీటర్ పెట్రోల్‌పై 23 పైసలు, డీజిల్‌పై 31 పైసలు పెరిగాయి. దీంతో ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ.76.58లు ఉండగా, డీజిల్ రూ.68.53లు ఉంది.

మనోడే వదిలేయండి

(మొదటిపేజీ తరువాయి)

పొత్తు పెట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ కూడా చంద్రబాబు పాలన అంతా అవినీతి మయం అని ఇప్పటికి పలుమార్లు విమర్శించారు. కాని ఆయన వైఖరి మార్చుకుంటారా? లేక టీడీపీని తక్కువ విమర్శించి, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పై ఎక్కువ బాణాలు సంధిస్తారా అన్న చర్చ జరుగుతున్నప్పుడు పవన్ ఈ వ్యాఖ్యలు చేయడం ద్వారా తనకు, చంద్రబాబుకు ఏదో బాండ్ మళ్లీ కుదిరిందన్న అనుమానానికి ఆస్కారం ఇచ్చారు. గుంటూరు ఎంపీ జయదేవ్ గతంలో పవన్ కళ్యాణ్‌కు ఏమో సమర్పించామని అన్నారట. పవన్ ప్రత్యర్థులు ప్యాకేజీకి ఒప్పుకున్నారని ఆరోపిస్తుంటారు. పవన్ కనుక నిజంగానే టీడీపీకి ఉపయోగపడే విధంగా ఏ నిర్ణయాలు తీసుకున్నా, భాషణలు చేసినా, అదే సందేహం వస్తుంది. 2014లో పవన్‌కళ్యాణ్ పార్టీని స్థాపించడం, ఆ తర్వాత తను పోటీచేయకుండా తెలుగుదేశం, బీజేపీలకు సహజీవనం మాదిరి మద్దతు ఇచ్చినతీరు అప్పట్లోనే ఆశ్చర్యం కలిగించింది. రాజకీయాలలో సంబంధ, భాంధవ్యాలు ఉంటాయి. కాని ఒకరకంగా ఇది అక్రమ రాజకీయ సంబంధంగా సాగిందన్న అభిప్రాయం ఏర్పడింది. దేశచరిత్రలో ఏ ప్రముఖుడు అయినా పార్టీపెడితే ఎన్నికలలో పోటీచేయని సందర్భం లేదు. తను పోటీచేయకుండా ఇతర పార్టీలకు మద్దతు ఇచ్చిన నేపథ్యం లేదు. కాని పవన్ కళ్యాణ్ ఒక్కరే అలాచేశారు. ఒకరకంగా ఆయన టీడీపీ, బీజేపీలతో సహజీవనానికి అంగీకరిం చారని అనుకోవాలి. తదుపరి ఆయా సందర్భాలలో పవన్ కళ్యాణ్ తెలుగుదేశం ప్రభుత్వంతో కలిసి నడిచారు. ఎన్ని అరాచకాలు జరిగినా ఆయన పెదవి విప్పలేదు. పవన్ కళ్యాణ్ కూడా టీడీపీ, బీజేపీలతో అక్రమ సంబంధమో, సక్రమ సంబంధమో పెట్టుకు న్నారు. జగన్ ఎవరితో పొత్తు పెట్టుకోకపోయినా వారి అక్రమ సంబంధాలను అంటగట్టే ప్రయత్నం చేస్తు న్నారు. వారు సహజీవనం చేసినా అది చూడము చ్చటగానే ఉంటుందని జనం అనుకోవాలి. ఎదుటి వారు చేసినా, చేయకపోయినా.. అబద్ధాలు ప్రచారం చేసి గగ్గోలు పెడతారు. సరిగ్గా పవన్ కూడా అదే పనిచేస్తున్నారా అన్న అభిప్రాయం కలిగేలా వ్యవహరిస్తున్నారు. దీనివల్ల ఆయన క్రెడిబిలిటీనే పోతుంది.

-కొమ్మినేని శ్రీనివాసరావు

యాలకుల తోటలో.. ఏలికల ఘనత

(ప్రత్యేక ప్రతినిధి)

అధికశాతం అక్కడే పండుతుంది. అసలు ప్రపంచం మొత్తమ్మీద లెక్కచూస్తే గ్వాటిమాలా తరువాత ఇక్కడే అధికంగా పండుతుంది. ఎక్కడో తెలుసా..? సిక్కిం.! ఉత్తరాన ఓ అగ్రశక్తి చైనా... తూర్పున మరో స్వతంత్ర దేశం భూటాన్... పశ్చిమాన అమధ్య చైనా మింగేసిన టిబెట్.. దక్షిణాన పశ్చిమబెంగాల్... బంగ్లాదేశ్ సరిహద్దుకు దగ్గరలో, కీలకమైన సిలిగురి కారిడార్ దగ్గరలో ఉండే ఓ చిన్న రాష్ట్రం.. అత్యంత తక్కువ జనాభా ఉన్న, రెండో అతి చిన్న రాష్ట్రం అది... జస్ట్, ఆరు లక్షల జనాభా... అంతే... ఈ రాష్ట్రం విశేషాలు చాలా చాలా ఉన్న య్ గానీ, ఇప్పుడు . ఎందుకు వార్తల్లోకి ఎక్కింది..? ప్రపంచంలోనే తొలిసారిగా ఇది 'యూని వర్సల్ బేసిక్ ఇన్కమ్' పథకాన్ని ప్రవేశపెడుతున్నది... అంటే..? జాతి, మతం, తెగ, కులం, వృత్తి, ఆదాయం ఎట్సెట్రా దేనితోనూ సంబంధం లేకుండా.. తన రాష్ట్రంలోని ప్రతి పౌరుడికీ ప్రభుత్వం నెలనెలా కొంత డబ్బు ఇస్తుంది... అదీ స్కీం... నువ్వెంత సంపాదించు కుంటున్నావో నీ ఇష్టం... కానీ ప్రతి పౌరుడి కనీసావసరాలకు తగిన డబ్బును ప్రభుత్వం సమకూర్చాలనేది ఈ స్కీం ఉద్దేశం.. ఒక్కడూ ఆకలి చావుకు గురి కావద్దు, ఒక్కడూ డబ్బుల్లేక కూడు లేక, గుడ్డ లేక, గూడు లేక అవస్థలు పడెద్దు... అదీ సంకల్పం. మన సోకాల్డ్ డెవలప్డ్ రాష్ట్రాల్లో 'అత్యంత ఉదారంగా' అనేక సంక్షేమ పథకాల పేరిట జనంలోకి పంప్ చేస్తున్నారు కదా, అవన్నీ కలిపేసి



ఇలాంటి ఒక్క స్కీమ్ పెట్టడం ఎంత బెటరో కదా...నిజంగా దీని మీద జరగాల్సినంత చర్చ మీడియాలో జరగడం లేదు. దేశంలోని మేధా వులందరికీ ఓ చులకన భావం. ఏమిటంటే..? ఆఫ్ట రాల్ ఆరు లక్షల మంది ఉన్నారు కాబట్టి చేయగలరు. ఇతర ప్రాంతాల్లో ఎలా సాధ్యమవుతుంది..? ఇదీ చాలా మంది ప్రశ్న... కానీ తప్పు.. ఎంత చెట్టుకు అంత గాలి మాత్రమే. దేశంలో అతి తక్కువ జీడీపీ ఉన్న రాష్ట్రాల్లో ఇది మూడేది. అయినా సరే, ఇలాంటి స్కీం ప్రవేశపెడుతు న్నందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పాన్ని, ధైర్యాన్ని మెచ్చుకోవాలి. (మోడీ సేమ్, మొత్తం దేశానికి ఇలాంటి స్కీమ్ ప్రకటించే ఆలోచనలో ఉన్నట్టు వార్తలు వినిపించాయి..) యాలకుల గురించి ఎందుకు చెప్పానంటే..? యాలకులు అనగానే గుర్తొచ్చే పేరు సిక్కిమే కాబట్టి..! సేమ్, మంచు చిరుతలు, అత్యంత విలువైన కస్తూరి జింకలు, గ్లేసియర్లు అనగానే గుర్తొచ్చేది కూడా సిక్కిమే... దేశంలోకెల్లా అత్యంత అధిక వర్షపాతం ఉన్న రాష్ట్రం... అత్యంత తక్కువ జనసాంద్రత.. ఈ రాష్ట్రం ఇప్పుడు యూనివర్శల్ బేసిక్ ఇన్కమ్ ప్రవేశపెట్టడమే కాదు.. ఇంకొన్ని చెప్పుకోదగిన విశేషాలూ ఉన్నాయ్ పదండి. అనేక గ్లేసియర్లు (దాదాపు 80.28 ఎత్తయిన హిమాలయ పర్వతశిఖ రాలు... అత్యంత జీవవైవిధ్యం ఉన్న ప్రాంతం... 450 దాకా విలువైన ఆయుర్వేద మూలికలు దొరికే ఏకైక స్థల... దట్టమైన పచ్చదనం.. మొత్తం మూడో వంతు అడవులే... మమ్మల్ని కూడా ఇండియన్ యూనియన్లో చేర్చుకోండి మహాప్రభో అని ఆ ప్రజలు అడిగినా సరే... మన నెహ్రూ గారి కథ తెలిసిందే కదా... సిక్కిం, భూటాన్ మా యూనియన్ లోని రాష్ట్రాలు, ప్రాంతాలు కావు అని తేల్చి చెప్పేశాడు. ఎప్పటిదాకా..? 1975 దాకా అది భారతదేశంలో భాగమే కాదు.. రెఫరెండమ్ పెడితే 97.5 శాతం మంది ఇండియాలో విలీనం కోరుకున్నారు. అసలు 2003 దాకా చైనా దాన్ని ఇండియాలోని ఓ రాష్ట్రంగా పరిగణించలేదు. అదీ దీని కథ...

అప్పులకుప్పగా భారత్

(మొదటిపేజీ తరువాయి)

(2018-19)గాను పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ద్రవ్యలోటును దేశ జీడీపీలో 3.3 శాతానికి (రూ.6.24 లక్షల కోట్లు) కట్టడి చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2017-18)లో ద్రవ్యలోటును 3.5 శాతానికే కట్టడి చేశారు. అయితే గతేదాది నవంబర్‌తో ముగిసిన ఎనిమిది నెలల కాలంలోనే ద్రవ్యలోటు రూ.7.17 లక్షల కోట్లకు చేరింది. ఇంకా నాలుగు నెలలు మిగిలి ఉండగానే 114.8 శాతంగా నమోదు కావడం ప్రభుత్వాన్ని కలవరపెడుతోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. మరోవైపు పెట్టుబడుల ఉపసంహరణ సైతం ఫలితాలు ఇవ్వడం లేదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల విక్రయం ద్వారా ఖజానాకు రూ.80000 కోట్ల నిధులను తరలించాలని మోడీ సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇప్పటి దాకా రూ.34000 కోట్లకుపైగానే సమీకరించింది. ఓ వైపు పెరుగుతున్న రుణ భారం.. మరోవైపు నెరవేరని పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యం.. ఇంకోవైపు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) తదితర మార్గాల ద్వారా పడిపోతున్న ఆదాయం.. మోడీ సర్కారుపై ముప్పేట దాడినే చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ సంస్థల నుంచి డివిడెండ్లపై ఆశలు పెట్టుకున్న ప్రభుత్వం.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మిగులు నిల్వలపై కన్నేసింది. ఆ సొమ్ముతో పాత పెద్ద నోట్ల రద్దు జీఎస్టీ అమలుతో ఏర్పడిన ఇబ్బందులనేగాక ఐఎల్ అండ్ ఎఫ్ ఎస్ రుణ సంక్షోభం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో కలిగిన సమస్యలనూ అధిగమించవచ్చునని భావించింది. అది కుదురకపోవడంతో ఆర్బీఐ నుంచి మధ్యంతర డివిడెండ్ ను మోడీ సర్కారు కోరుతున్న విషయం తెలిసిందే.



క్రాంతదర్శి కందుకూరి పుస్తక ఆవిష్కరణ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ చెన్నై తెలుగువాణికి చెందిన తూమాటి సంజీవరావు ప్రచురణ చేసిన క్రాంతదర్శి కందుకూరి 400 పేజీల వ్యాస సంకలనం పుస్తకాన్ని ఏయూ వీసీఆచార్య జి.నాగేశ్వరరావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా సంజీవరావు దంపతులను సత్కరించారు డివి సూర్యారావు సమీక్షించారు దాట్ల దేవదానం రాజు శుభాకాంక్షలు అందించారు మాలయవాసిని సిమ్మన్న ద్విభాష్యం రాజేశ్వరరావు పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు

విద్యుత్ బీసీ ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల పూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో నిర్వహించారు. ఆదివారం ఏయూ కాన్వొకేషన్ హాలులో ఉద్యోగులు నిర్వహించిన కార్యక్రమానికి విద్యుత్‌శాఖా మంత్రి కళా వెంకట్రావు ముఖ్యఅతిదిగా హాజరై డైరీ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. కాపులను బీసీలలో చేర్చిన ఘనత టీడీపీదేనన్నారు. బీసీలంతా బేషజాలకు పోకుండా ఒక్కతాటిపై నడ వాలన్నారు. గత 13సంవత్సరాలుగా డైరీప్రచురించి ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో అత్యధికంగా బీసీ విద్యుత్‌శాఖ ఉద్యోగలు పాల్గొన్నారు.

రౌడీషీటర్లు సత్ప్రవర్తనకలిగి ఉండాలి : ఏసీపీ లంక అర్జున్





ఎన్ఏడీ,న్యూస్ లీడర్ : రౌడీషీట్ కలిగిన రౌడీషీటర్ల సత్ప్రవర్తన కలిగి ఉండకపోతే వారిపై చర్యలు తప్పవని ఎసిపి లంక అర్జున్ పేర్కొన్నారు .ఈ మేరకు ఆదివారం ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్లకు అవగాహన కల్పించారు . ఆయా ప్రాంతాల్లో ఎవరయినా ఏ విధమైన చట్ట వ్యతిరేకమైన పనులు చేసిన యెడల సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు .ఇప్పటికే ఈ ప్రాంతంలో కొన్ని అల్లర్ల రీత్యా స్థానిక ఏర్పోర్ట్ జోన్ పోలీసులు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.కుటుంబంలో చిన్నపాటి నేరాల విషయంలో కుటుంబాల పిల్లల నుండి దూరమవడం కాకుండా వారి పిల్లల బంగారు భవిష్యత్తుకు దూరం అవుతున్నారన్నారు .అదేవిధంగా ప్రముఖ వైద్యులు సుశర్మ కార్యక్రమాన్ని ఉద్దేశించి రౌడీషీటర్లకు కొన్ని సూచనలు ఇచ్చారు .ఈ కార్యక్రమాల్లో ఎయిర్ పోర్టు పోలీస్ స్టేషన్ సీఐ జెరిపోతుల శ్రీనివాసరావు ఏ ఎస్ ఐ బేగం సిబ్బంది పాల్గొన్నారు .



పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన ప్రవీణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న వీజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు. – న్యూస్‌లీడర్, విశాఖపట్నం

వెంకన్న సేవలో డాక్టర్ పీవీఆర్



అన్న సమారాధన చేస్తున్న డాక్టర్ పీవీఆర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ధనుర్మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో వైసీపీ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పీవీ రమణమూర్తి పాల్గొన్నారు. అన్న సమారాధనలో ఆయన పాల్గొని అన్న ప్రసాద వితరన చేపట్టారు. 28వ వార్డు అధ్యక్షుడు రంధి గోపాల కృష్ణ, పార్లమెంట్ జిల్లా కార్యదర్శి బొడ్డేటి ప్రసాద్ యల్లంకి చిన్నమ్మలు తదితరులుపాల్గొన్నారు.

ఏపీ జేఏసీ అమరావతి ఈసీ సమావేశం



జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న సభ్యులు

విజయనగరం, న్యూస్‌లీడర్ : ఈ రోజు స్థానిక రెవెన్యూ హెూమ్లో జిల్లా ఏపీ జేఏసి అమరావతి ఛైర్మన్ పి. జనార్ధనరావు, పి.రామ చంద్రరావు జనరల్ సెక్రటరీ వారి ఆధ్వర్యంలో జిల్లా, తాలూకా యూనిట్లు ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగు జరిగినది. ఏపీ జేఏసి అమరావతి ఏర్పాడి సంవత్సరం అయినందున వచ్చే నెల ఫిబ్రవరి 5వ తేదిన విజయవాడలో గల తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్రం మొత్తం 13 జిల్లాల,తాలూకాల అధ్యక్ష కార్యదర్శులు సమావేశం జరుపుటకు నిర్ణయించడం జరిగినదని జె.ఏ.సి. అమరావతి జిల్లా ఛైర్మన్ పి.జనార్ధనరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యవర్గ సభ్యులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ జిల్లా సెక్రటరీ పి. రామచంద్రరావు, ట్రెజరర్ ఎ.విజయకుమార్ , వైస్ ప్రెసిడెంట్ బాలాజీ పాణిగ్రహి, ఏపీ జేఏజీ తాలూకా ఛైర్మన్ కె.వి. రమణరాజు, సెక్రటరీ వై.శంకర్రావు, వైస్ ప్రెసిడెంట్ పిఏ. ఆనందరావు, యు. జగన్నాధరావు, బి.వి.రమణ, ఎం.పి.తిరుపతిరావు, శేషుకుమారి పాల్గొన్నారు.

అమ్మవారి హుండీ లెక్కింపు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో హుండీ లెక్కింపు చేపట్టారు. గత 26 రోజులకు గాను నగదు రూ. 52,55,453, బంగారం 257.900 మిల్లీ గ్రాములు, వెండి 2.161 మిల్లీ గ్రాములు, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా 87, సౌత్ ఆఫ్రికన్ 200 రాండ్, బ్యాంక్ ఆఫ్ నగర మలేషియా 2 ఆర్ఎం బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ 20 ఫౌండ్స్, సింగపూర్ 10, న్యూజిలాండ్ 5, కువైట్ 1/2 దినార్ వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌జె మాధవి తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో శివ రామరాజు, కార్యనిర్వాహణాధికారి, కూరపామ్ మార్కెట్ సహాయ కమీషనర్ వారి కార్యాలయం, విశాఖపట్నం, ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి శ్రీ వి. రాంబాబు, ఎస్. సూర్యకుమారి, పర్యవేక్షకులు ఎన్.వి. వి.ఎస్.ఎస్.ఏ.ఎన్. రాజు, శ్రీహరి భావనారాయణ, మేనేజర్, ఆంధ్ర బ్యాంక్ కొత్త రోడ్, విశాఖపట్నం వారు, శ్రీ హరి సేవ, గోపాలపట్నం సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

24 నుంచి విశాఖలో త్యాగరాజు ఆరాధనోత్సవాలు



కర్ణాటక శాస్త్రీయ సంగీత కళానిధి సద్గురు త్యాగరాజ స్వామికి విశాఖ నగరం వేదికగా ఉత్తరాంధ్రా సంగీత కళాకారులు సంగీత నీరాజనం అందించనున్నారు. ఈ నెల 24 నుంచి ఆరు రోజుల పాటు (29 వరకు) విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యవం లో విశాఖ నగరం లోని మద్దిలపాలెం లో గల కళాభారతి కళా ప్రాంగణం లో త్యాగరాజ ఆరాధనోత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ , విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, కళాభారతి సంస్థ ,. . సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల. సమావేశం లో కార్యదర్శి జి ఆర్ కె ప్రసాద్ (రాంబాబు) మాట్లాడుతూ వందలాది మంది వర్ధమాన సంగీత కళాకారుల నుంచి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ప్రసిద్ధ కళాకారులు ఇదే వేదికపై గాత్ర కచేరీలు, వీణ కచేరీలు, వయోలిన్ కచేరీలు చేయనున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ వైణికులు, మహతి కళానిధి, సునాద సుధానిధి, వీణా వైద్య విశారద, జాతీయ సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత అయ్యగారి శ్యామసుందర్ ముఖ్య అతిధిగా హాజరు కానున్నారు. ఇదే సభలో ఆలిండియా రేడియా వయోలిన్ విద్వాంసులు, ముట్నూరి శ్రీనివాస నరసింహ మూర్తి బృందం చే వయోలిన్ హరివిల్లు రమ్య అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. ఈ వయోలిన్ హరివిల్లు లో ముట్నూరి శ్రీనివాస నరసింహ మూర్తి కి డాక్టర్ పంతుల రమ, హెచ్. రామ్ చరణ్, పి. జ్ఞానదేవ్, తదితరులు వాయిద్య సహకారం చేయనున్నారు. జనవరి 25 ఉదయం 7 :30 గంటల నుంచి త్యాగరాజ స్వామి సంకీర్తనలతో తిరువీధి ఉత్సవం జరుగనుంది. ప్రముఖ విద్వాంసులకు త్యాగరాజస్వామి గా అలంకారం చేసి, కళాభారతి పరిసర వీధుల్లో త్యాగరాజస్వామి రచించిన సంకీర్తనలతో తిరువీధి నిర్వహించనున్నారు, ఈ ఉత్సవం లో ప్రముఖ కళాకారులూ, వర్ధమాన కళాకారులూ పాల్గొనున్నారు. తదుపరి ఉదయం 8 : 30 గంటల నుంచి కళాభారతి ప్రధాన వేదిక పై 200 మంది కళాకారులచే ఘన పంచరత్న కీర్తనల సేవ జరుగుతుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ప్రతి రోజు ఉదయం 7 : 30 గంటల నుంచి రాత్రి 9: 15 గంటల వరకు 10 నిముషాలు, 15 నిముషాలు, 30 నిమిషాల విడతలుగా మూడు విభాగాలుగా సంగీత కచేరీలు జరుగనున్నాయి. ఈ కచేరీల్లో కేవలం త్యాగరాజ స్వామి విరచిత కృతులు మాత్రమే పడవలసి యుంటుంది. విద్యార్థి దశలో సాధన చేసేవారికి 10 నిముషాల సమయం, ఆలిండియా రేడియో "బి" గ్రేడ్ ఆర్టిస్టుల కళాకారులకు 15 నిమిషాల సమయం, వున్నత స్థాయి విద్వాంసులకు 30 నిమిషాల సమయం కేటాయించడం జరుగుతుంది. ప్రముఖ. సంగేత విద్వాంసులు. 15 వేల మందికి పైగా. శిష్య ప్రశిష్యులను. తయారు చేసిన సంగీత విద్వాన్. ఐ వి ఎల్ శాస్త్రి. నీ సంగీత కళాభారతి. అవార్డు తో పురస్కరించు కుంటున్నట్టు. సీ ఎస్ ఎన్ రాజు. తెలిపారు. ఎంపిక కమిటీ చైర్మన్ పంతుల గోపాల రావు మాట్లాడుతూ సుమారు 967 మందికి పైగా కళాకారులూ దరఖాస్తు చేశారని, కేవలం 890 మందికి అవకాశం కల్పించడం జరిగిందని నిర్వాహకులు తెలియచేస్తున్నారు. ఈ 6 రోజుల సంగీత సంబరాల్లో మొత్తం 298 కచేరీలు జరుగుతాయని తెలిపారు. వీరిలో. తెలుగు రాష్ట్రాలు నుంచే కాక. తమిళనాడు. కర్ణాటక. ఒరిస్సా మహారాష్ట్ర తో పాటు అమెరికా నుంచి కూడా కళాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. నగర వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని త్యాగరాజస్వామికి ఘన నీరాజనం అందించాలని నగరవాసులను ఆహ్వానిస్తున్నారు. సమావేశంలో వి ఎం డి ఏ. వ్యవస్థాపక కార్యదర్శి ఐ వి ఎల్ శాస్త్రి ,. అధ్యక్షులు సీ ఎస్ ఎన్ రాజు, కార్యదర్శి, జి ఆర్ కె ప్రసాద్ రాంబాబు , ఎంపిక కమిటీ. చైర్మన్ పంతుల గోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాంధ్రపై పవన్ ఫోకస్



అమరావతి : ఎన్నికలు దగ్గర పడుతుండడంతో పార్టీ బలోపేతంపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ దృష్టి పెటా రు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో పర్యటించిన జనసేనాని.. మరికొన్ని జిల్లాల నేతలతో అక్కడి పరిస్థితులపై సమీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా ఉత్తరాంధ్రపై పవన్ దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. ఈక్రమంలోనే మరోసారి ఆయన విశాఖ వెళ్లనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 22న పవన్ విశాఖ వెళ్తారు. 23వ తేదీన శ్రీకాకుళం జిల్లా నాయకులతో సమావేశమవు తారు. అదే రోజు మధ్యాహ్నం పాడేరులో బహిరం గసభలో పాల్గొంటారు. 24వ తేదీన విజయనగరం జిల్లా నేతలతో, 25వ తేదీన విశాఖపట్నం జిల్లా నేతలతో పవన్ చర్చిస్తారని పార్టీ నేతలు చెప్పారు

రైల్వేలో 'ఆపరేషన్ ఉత్కృష్ట్'



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఈస్ట్ కోస్ట్ రైల్వేలో భా గమైన వాల్తేరు డివిజన్ ఉన్నతాధికారులు ఈ మేర కు విశాఖ నుంచి ప్రారం భమ య్యే సుమారు 100 రైళ్లలో ముఖ్యమైన రైళ్ల వివరాలను అప్‌గ్రేడేషన్‌కు సిద్ధం చేస్తున్నారు. ఇండియ న్ రైల్వే దీనికి 'ఆపరేషన్ ఉత్కృష్ట్'గా నామకరణం చేసింది. సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్, మెయిల్ రైళ్లలోని కోచ్‌లలో ఈ ఆధునికీకరణ పనులు చేపట్టనున్నారు. ఇంటీరియర్ డెకరేషన్స్, కోచ్‌లకు బయట బ్యూటిఫికేషన్ (ఎక్స్‌టీరియర్స్) ఆధునికీ కరణను నిర్దిష్టమైన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టనున్నారు. ఇటీవలే విశాఖ రైల్వే డివిజన్‌లో వివిధ పనుల కోసం రైల్వేబోర్డు చైర్మన్‌ను కలిసి రూ.300 కోట్లు వచ్చేందుకు పనులను చేపట్టనున్నట్లు పార్లమెంటరీ సబార్డినేట్ కమిటీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి విశాఖలో వెల్లడించిన విషయం తెలిసిందే..

శరవేగంగా గొల్లలపాలెం రోడ్డు పనులు

రావికమతం, న్యూస్‌లీడర్

మండలంలోని గొల్లలపాలెంలో తారురోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. బిఎన్ రోడ్డు నుంచి గొల్లలపాలెం మీదుగా మేడివాడ వరకూ ఉన్న నాలుగు కిలో మీటర్ల వరకు రోడ్డు నిర్మాణం పూర్తయితే గొల్లలపాలెం గ్రామస్థులు మండల కేంద్రానికి సునాయాసంగా రాకపోకలు సాగిస్తారు. గతంలో ఇక్కడ మట్టి రోడ్డు ఉండటంతో వర్షాల సమయంలో అనేక ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని మరుపాక ఎంపిటిసి జెర్రిపోతుల రాంబాబు, ఎంపిపి దంగేటి రామకృష్ణ, జెడ్పీటీసీ రాజాన శ్రీవాణి, టీడీపీ మండల అధ్యక్షులు రాజాన కొండనాయుడు ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు దృష్టికి తీసుకువెళ్లారు.

యువత అన్ని రంగాల్లో ముందుకు రావాలి

వైసీపీ నగర అధ్యక్షులు మళ్ల విజయప్రసాద్



ఎన్ఏడీ, న్యూస్ లీడర్ : స్థానిక జీవీఎంసీ 41వ వార్డు ఐటీఐ జంక్షన్ ఊర్వశి కూడలి కాయిత పైడియ్య కల్యాణ మండపంలో వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు . విశాఖ వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్ ఆధ్వర్యములో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా నియోజవర్గాములో ఉన్న యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు .యువత ప్రతి రంగంలోని ముందుండి అన్ని విషయాల్లో పోటీ పడాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు .యువతరం అన్ని రంగాల్లో ముందుండి రానున్న రాజకీయాలకు ఆసరాగా ఉండాలన్నారు .దేశ రాజకీయాల్లో యువత చాలా కీలకమన్నారు .ప్రస్తుత పాలకులు యువతను విస్మరించి బాబొస్తే జాబొస్తుందని నమ్మ పలిపి యవతకు వెన్నుపోటు పొడిచారని ఈ సందర్భంగా అయన పేర్కొన్నారు .రానున్న రోజుల్లో యువత అధికార పార్టీకి బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా అన్నారు .నాటి పాలకులు అవినీతినే మంత్రంగా భూకబ్జాలు దోపిడీలు వ్యవస్థలు ను నిర్వీర్యం చేసి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆయన సందర్భంగా పేర్కొన్నారు .ఎన్నికల ముందు చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలను పక్కన పెట్టి ఆంధ్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసి నడ్డి విరిచారని ఆయన ఎద్దేవా చేశారు .పథకాల పేరుతో ఎన్నో కోట్ల రూపాయలు ఆర్జించి పచ్చ చొక్కాలు వేసుకున్న నాయకులకి తప్ప ఆ పథకాలు వేరొకరికి ఏవిధంగా కూడా ఉపయోగంగా లేకుండా ఉన్నాయని అన్నారు .గడిచిన నాలుగున్నరేళ్లలో 600 వరకు చంద్రబాబు ఎలక్షన్ మ్యానిఫెస్టులో హామీలిచ్చారు వాటిని ఇప్పుడు మరచి తుంగలో తొక్కారని ,చంద్రబాబు ముక్యమంత్రి అయినా తరవాత మొదటి సంతకం డ్వాక్రా రుణమాఫీ చేశామని డబ్బాకొట్టుకుం టున్నారు .2019 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదల సొంతింటి కలను నెరవేర్చుతామని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రములో నగర వైస్సార్సీపీ యూత్ అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ వెస్ట్ యూత్ కన్వినర్ గేదల రమణ ప్రచార కమిటీ అధ్యక్షుడు బి ఎస్ కృష్ణ (ఆల్ఫా కృష్ణ) వాణిజ్య విభాగం అధ్యక్షుడు బాకీ శ్యాం కుమార్ రెడ్డి , 41వ వార్డు వైఎస్ఆర్ సీపీ అధ్యక్షురాలు ముర్రు వాణి నానాజీ మాజీ కార్పొరేటర్ జియ్యని శ్రీధర్ చెంగల ఈశ్వర రావు ,కిరణ్ రెడ్డి, దొడ్డి సతీష్ మరియు మహిళలు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

సమస్యల వలయంలో రైల్వేస్టేషన్లు

కేంద్ర మంత్రులు పరిశీలించినా ఫలితం శూన్యం
శ్రీకాకుళం ఎంపీ సొంత మండలంలో అభివృద్ధికి నోచుకోని వైనం



శిదిలావస్థకు చేరుకున్న కోటబొమ్మాళి రైల్వే స్టేషన్ పై ఓవర్ బ్రిడ్జి

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : శ్రీకాకుళం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర రవాణా, బిసీ సంక్షేమశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వగ్రామమైన నిమ్మాడకు కూతవేటు దూరంలో ఉన్న కోటబొమ్మాళి, హరిశ్చంద్రపురం రైల్వేస్టేషన్లులో సమస్యల కూత వినిపిస్తున్నాయి. ముఖ్యంగా కోటబొమ్మాళి రైల్వేస్టేషన్‌లో నిత్యం విద్యార్థులు, వ్యాపారవేత్తలు, ప్రజలుతో కిటకిటలాడుతుంది. ఈ స్టేషన్ నుంచి కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన సుమారు 300 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఇక్కడ నుంచి నిత్యం విశాఖ, ఇంటర్‌సిటీ, పూరి – తిరుపతి ఎక్స్ ప్రెస్‌లే కాక పలాస– విశాఖ, గుణుపూర్ – విశాఖ పాసింజర్లు ఇక్కడ ఆగుతాయి. ఈ స్టేషన్ నుంచి రోజుకి సుమారు 2వేలు మంది ప్రయాణీకులు ఇటు హైదారాబాద్, తిరుపతి, మద్రస్, విశాఖ ఆటు పూరి, ఒడిస్సా వరకు రాకపోకలు సాగిస్తున్నారు. రోజుకు సుమారు రూ. 30వేలు వరకు ఆదాయం వస్తుంది. దశాబ్ధాల కాలం నాటి నుంచి ఈ స్టేషన్‌లో సరైన సౌకర్యలు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టుంది. ఈ స్టేషన్‌లో ప్లాట్ ఫారమ్‌లు లోతుగా ఉండటం వల్ల రైలు ఎక్కేదిగే ప్రయాణీకులు నానా అవస్తలు పడుతున్నారు. అలాగే సుమారు 60ఏళ్ళ క్రితం నిర్మించిన పై ఓవర్ బ్రిడ్జి శిదిలావస్థకు చేరుకోంది. దీంతో స్టేషన్‌లో ఒక ప్లాట్ ఫారమ్ నుంచి మరొక ప్లాటు ఫారంకు చేరాలంటే ప్రయాణీకులు ప్రాణాలు అరచేతిలో పట్టుకొని పట్టాలు దాటాల్సి వస్తుంది. అలాగే మరుగుదొడ్లు ఉన్న దానికి తాళం వేసి ఉండటం, వాటర్ పైపులు ఉన్న అందులో నీరులేక ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా మంచినీటి పైపుల వద్ద పరిశుభ్రంగా లేక ప్రయణీకులు నీళ్ళు తాగేందుకు అసహించుకుంటున్నారు. స్వీపర్లు లేక ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉంటుంది. దీంతో ప్రయాణీకులు చాల ఇబ్బంది పడుతున్నారు. ప్రయాణీకులకు ఎంతో సౌకర్యం ఉన్నా ఈ రైల్వే స్టేషన్‌లో సరైన మౌళిక సదుపాయాలు లేక పోవటంతో ప్రయాణీకులు నరకయతనపడుతున్నారు. ఇక జిల్లాలో జాతీయరహదారికి అనుకొని ఉన్న రైల్వేస్టేషన్ హరిశ్చంద్రపురం. అయితే ఎంత మంది ప్రజాప్రతినిధులు, అధికారులు మారినా, ప్రజలు ఎన్ని విజ్ఞప్తిలు చేసినా ఈ స్టేషన్‌లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేసి ఉన్నాయి. రెండేళ్ళక్రితం పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మెహన్‌నాయుడు కృషి వల్ల ప్లాట్ ఫారమ్‌లపై ప్రయాణీకుల కూర్చోనేందుకు షెల్టర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించినప్పటికీ స్టేషన్ నుంచి ఎన్‌హెచ్ మీదుకు వెళ్ళేందుకు ప్రయాణీకులు అనువైన రహదారి నిర్మించటంలో విఫలమయ్యారు. ఉన్న మెట్లు మార్గంకు ఇరువైపుల పిచ్చి మొక్కలు, పొదలు గుబురుగా పెరిగి ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతుంది. ఇదే విధంగా స్టేషన్ నుంచి రోడ్డు పైకి చేరుకొనేందుకు పక్కగా నిర్మించిన తారురోడ్డు పిచ్చి మొక్కలతో కప్పబడింది. వీటిని తొలగించేందుకు సంబందిత అధికారులు చొరవ చూపిన పరిస్థితి కనిపించలేదు. ఇప్పటికే మంచినీరు, మరుగుదొడ్లు సౌకర్యంలేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు ఈ ముళ్ళ పొదల మాటున రాత్రి పాసింజరు రైలు దిగిన సమయంలో ఏ ప్రమాధం సంభవిస్తోందోనని ఆందోళన చెందుతున్నారు. ఈ స్టేషన్ అభివృద్ధికి సంబందించి 1998లో అప్పటి రైల్వేశాఖ మంత్రులు బంగారు లక్ష్మణ్, బండారు దత్తాత్రేయ, 2012లో కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డిలతో పాటు అప్పటి విశాఖ డీఆర్ఎం చంద్రలేఖముఖర్జి, జీఎంలు పరిశీలించి అభవృద్ధికి హామీ ఇచ్చినప్పటికీ వాటిలో ఒక్కటి కూడా నెరవేర్చకపోవటం పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం విశాఖ – గుణుపూర్ పాసింజరు రైలు నైనా ఇక్కడ ఆపాలని ఆ ప్రాంతీయులు కోరినప్పటికీ ఫలితం శూన్యం, పోలాకి, కోటబొమ్మాళి, నరసన్నపేట, టెక్కలి మండలాల నుంచి జాతీయ రహదారి గుండా ఈస్టేషన్‌కు చేరుకొని పాసింజరు రైలులో ప్రయాణించాలన్న ప్రజల కోరిక తీర్చేందుకు అభివృద్ధి చేయాలని హరిశ్చంద్రపురం మాజీ సర్పంచ్ పూజారి శైలజాసత్యన్నారాయణ విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే ఉన్నతాధికారులు ఈ స్టేషన్ అభవృద్ధి పై ప్రత్యేక దృష్టి సాధించాలని కోరుతున్నారు.



పిచ్చి మొక్కలతో కప్పి ఉన్న ఎన్‌హెచ్ మీదుగా గల మెట్ల మార్గం

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ వికారి నామ సంవత్సరం,
ఉత్తరాయణం,
హేమంత ఋతువు
పుష్య మాసం
శుక్ల పక్షం

పుష్య పూర్ణిమ ప.10-46 వరకు
పుష్యమి రా.2-26 వరకు
వర్జ్యం మ.12-23 నుండి 1-47 వరకు
దు.ము: మ. 12-19 నుండి 1-18 వరకు
పు.దు.ము. మ. 2-31 నుండి 3-33 వరకు
రా.కా: ఉ.7-52 నుండి 8-24 వరకు

విశాఖపట్నం
సోమవారం 21-1-2019

స్త్రీ బుద్ధి

సకల మానవ సంబంధాలకు ఆర్థికాంశాలే ప్రాతిపదిక అంటారు కారల్ మార్క్స్. అయినప్పటికీ మానవ సంబంధాల విశ్లేషణలో మగవారినీ, ఆడవారినీ వేరుగా చూస్తున్నారు. మానవ మనస్తత్వం గురించి మాట్లాడేటపుడు ప్రత్యేకించి జెండర్‌ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఇవాళ అన్ని రంగాలలో మహిళలు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. కానీ మహిళ స్వభావంపైన ప్రతికూల సూత్రీకరణలు చేస్తున్నారు. మహిళల ఆలోచనలకు వక్రభాష్యాలు చెబుతున్నారు. మహిళలు ఎలా ఉండాలో, ఎలా ఆలోచించాలో పురుషాధిక్య ప్రపంచం నిర్ణయిస్తున్నది. మహిళల జీవితాల్ని నిర్దేశించే పితృస్వామిక భావజాలం నమసి పోనందునే 'ఆడమనసు' అనే భావన పాతుకుపోయింది. జెండర్ రీత్యా ఆడ, మగ వేరు కావచ్చు. అంత మాత్రాన ఆడమనసు, మగమనసు అని వేరేగా ఉంటాయా? కవులు, కళాకారులు, తత్వవేత్తలు మాత్రమే 'ఆడమనసు' అనే మాటని విభిన్న సందర్భాల్లో వాడుతున్నారు. ఇదేమి గౌరవప్రదమైన బ్రాండ్ ఇమేజ్ కాదు. 'ఆడమనసు' అన్నట్టుగా 'మగమనసు' అనే మాట ఎక్కడా వినిపించదు. ఎందుకంటే ఆడవాళ్ళు ఆధిక్యతా స్థానంలో లేరు. మాతృస్వామిక వ్యవస్థలోనూ పెత్తనం చేసిన దాఖలాలు కనిపించవు. అందుకే ఏ సమాజంలోనూ, ఏ భాషలోనూ, ఏ సంస్కృతిలోనూ 'మగమనసు' అనే భావన కనిపించదు. ఆడవాళ్ళ మనస్తత్వం, బుద్ధి, ప్రవర్తనల మీదనే మగవారి తీర్పులు కనిపిస్తాయి చరిత్ర నిండా. పురాణాల దగ్గర్నించి ఆధునిక రచనల దాకా మహిళల మనస్తత్వం మీద అపసవ్య విశ్లేషణలే చూస్తుంటాం. 'స్త్రీ బుద్ధి ప్రళయాంతకః' అన్నది మహాభారతం. మహిళల వల్లనే మహాభారత యుద్ధం జరిగిందని సూత్రీకరించారు. కురువంశమే కలకాలం పాలించాలన్న నాటి రాజుల దుర్మార్గ తాపత్రయ ఫలితమే మహాభారత యుద్ధం. కానీ నెపం మాత్రం ఆడవాళ్ళ మీద మోపారు. రాజులనీ, ఆడవాళ్ళనీ నమ్మరాదని చెప్పింది పంచతంత్రం. పంచతంత్ర కథలు నీతివంతమైనవని పిల్లలకు చెబుతుంటారు. అంటే ఆడవాళ్ళను నమ్మరాదని చిన్ననాటి నుంచి నేర్పడమే కదా. ఇది ఎంత అన్యాయం! స్త్రీలు చపలచిత్తులని, వారి నోట ఆవగింజయినా దాగదని సినిమాల్లో, సీరియళ్ళల్లో చూపిస్తూనే ఉన్నారు. ఇది ఎంత అసంబద్ధం! మగవాళ్ళు స్థిరమనస్కులా? ఆడవాళ్ళు చపలచిత్తులా? ఈ సూత్రీకరణల శాస్త్రీయతని ప్రశ్నించకపోతే వివక్షాపూరితమైన భావజాలం నమసిపోదు. స్త్రీలయినా, మగవారయినా నిరంతరం ఒకేతీరుగా ఆలోచిస్తారా? వారి భావాలు, అభిప్రాయాలు మారకుండా ఉంటాయా? నలుగురు ఆడవాళ్ళ మధ్యనే కాదు నలుగురు మగవాళ్ళ మధ్యన సైతం ఒక మాట దాగదు. వాటిని చిలువలుపలువలుగా ప్రచారం చేయడం వల్లనే గాసిప్స్‌కు అంతులేకుండా పోయింది. యూట్యూబ్ చానల్స్‌లో కుసంస్కారంతో కూడిన శీర్షికలు పెట్టి ఆడవాళ్ళ లైంగికత మీద జుగుప్సాకరమైన వ్యాఖ్యానాలు చేస్తున్నది మగమహానుభావులే. వారిలోని పురుషదురహం కారం పచ్చిగా సోషల్‌మీడియాలో యథేచ్ఛగా కనిపిస్తున్నది. ఈ వాస్తవం లోకానికి తెలిసినా ఆడవాళ్ళ నోట మాట దాగదనే ప్రచారం కొనసాగు తూనే వుంది. పూటకో మాట మాట్లాడే రాజకీయ నాయకుల్ని చూస్తే ఎవరు చపలచిత్తులో అర్థమవుతుంది. అయినప్పటికీ చపలచిత్తులనే నిందని స్త్రీలు మోస్తున్నారు. ఏ సందర్భంలో 'స్త్రీ మనసు అగాథం' అని షేక్స్పియర్ రాశాడో గానీ అప్పట్నించి మహిళ మనసు మీద విపరీత వ్యాఖ్యానాలు వినిపిస్తూనే ఉన్నాయి.

కర్నాటకం..ఇంకా చాలానే ఉంది...!

అధికారంలో ఉన్న వారు కుర్చీ ఎలా కాపాడుకోవాలో అని నిత్యం ఆలోచిస్తూంటారు. ప్రతిపక్షంలో ఉన్నవారు వారిని ఎలాగైనా పడదోసి అధికార పీఠం అధిష్టించాలని ఆరాటపడుతూంటారు. ఇది ఎప్పటికీ ఆగని ఆట. ఇక, అసెంబ్లీ, పార్లమెంట్‌లలో సీట్లు తక్కువపడి మ్యాజిక్ ఫిగర్‌కు అటు ఇటుగా ఊగిసలాడుతూంటే అది రాజకీయ చెలగాటే అవుతుంది. అచ్చం అలాంటి ఆట ఇపుడు కర్నాటకలో జరుగుతోంది. ఇది సూక్ష్మంగా కర్నాటకం అని చెప్పుకున్నా అంతూ పొంతూ లేని రాజకీయ సయ్యాట ఇక్కడ సాగిపోతూనే ఉంది. అయిననూ ప్రయత్నించవలె అంటున్నారు యడ్యూరప్ప. తాజాగా ప్రయోగించిన ఆపరేషన్ కమల్ సక్సెస్ కాకపోవడంతోఆయన ఒకింత డీలా పడినా మరో ఛాన్స్ వస్తుందన్న ఆశతో ఉన్నారు. గత కొన్ని రోజులుగా కర్ణాటకలో జరుగుతున్న హైడ్రామాకు ఫుల్ స్టాప్ పడలేదని,కామా మాత్రమేనంటున్నారు బీజేపీ నేతలు. యడ్యూరప్ప కూడా అదే ధీమాను తమ సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్లు సమాచారం. మొత్తం 13 నుంచి పదిహేను మంది వరకూ కాంగ్రెస్, జేడీఎస్ లలో అసంతృప్త నేతలు తమవైపు వస్తారనుకున్నారు. ఈ సంఖ్యకు తగ్గట్లుగానే యడ్యూరప్పకు స్వయంగా పదమూడు మంది ఎమ్మెల్యేలు ఫోన్లో హామీ ఇవ్వడంతో ఆయన హడావిడిగా ఆపరేషన్ ను ప్రారంభించారని చెబుతున్నారు. తొలుత స్వతంత్ర సభ్యులు ఇద్దరు నగేష్, శంకర్ లు సంకీర్ణ సర్కార్ కు మద్దతు ఉపసంహరిస్తూ గవర్నర్‌కు లేఖ ఇవ్వడమే తంటా తెచ్చిపెట్టిందంటున్నారు. ఈ సంఘటనతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమయింది. మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ముఖ్యమంత్రి కుమారస్వామి, పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి వేణుగోపాల్, మంత్రి డీకే శివకుమార్ లు నేరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో టచ్ లోకి వెళ్లారు. మంత్రి పదవి కావాలనుకుంటే తమ పదవులను త్యాగంచేసి ఇస్తామని వారికి హామీ ఇచ్చారు. రాజకీయ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వారికి సూచించారు. బీజేపీలోకి వెళదామనుకున్న వారిలో ఎక్కువమంది ఉత్తర కర్ణాటకకు చెందిన శాసనసభ్యులే ఉండటం విశేషం. వీరితో నేరుగా మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడి ఒప్పించగలిగారు. పదవులు శాశ్వతం కాదని, రాజకీయాల్లో తొందరపాటు నిర్ణయాలు తగవని వారికి క్లాసులు పీకారు. వారి భవిష్యత్తుపై సిద్ధరామయ్య గట్టిగా హామీ ఇవ్వడంతో దాదాపు ఉత్తర కర్ణాటక కు చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు తమ ఆలోచనను విరమించుకున్నట్లు చెబుతున్నారు. మంత్రి పదవి కాకుండా మిగిలిన నియోజకవర్గ సమస్యలన్నీ తానే దగ్గరుండి పరిష్కరిస్తానని సిద్ధరామయ్య హామీ ఇచ్చారు. వారు కూడా ఎక్కువగా నియోజకవర్గ సమస్యలనే ఏకరవు పెట్టడంతో ప్రతి పనీ తాను చేయిస్తానని హామీ ఇవ్వడంతో వారంతా కమలం పార్టీలో చేరికకు విముఖత చూపారన్నది టాక్. అయితే కాంగ్రెస్ ప్రస్తుతానికి గట్టున పడినా త్వరలోనే కొందరు ఎమ్మెల్యేలు తమకు గూటికి వస్తారన్న ఆశలో ఇప్పటికీ యడ్యూరప్ప ఉండటం విశేషం. తమంతట తాముగా వస్తేనే పార్టీలోకి చేర్చుకుంటామని యడ్యూరప్ప పైకి చెబుతున్నప్పటికీ తన ప్రయత్నాలు ముగిసిపోలేదని సంకేతాలనయితే ఇచ్చారు. కుమారస్వామి నియంత ధోరణికి, ఏకపక్ష నిర్ణయాలను నిరసిస్తూనే అనేక మంది కాంగ్రెస్ నేతలు తమ గూటికి వస్తారంటున్నారని యడ్యూరప్ప మరోసారి వ్యాఖ్యలు చేశారు. దీంతో అధికార పార్టీకి ప్రతిరోజూ నిద్రలేకుండా చేస్తున్నారు యడ్యూరప్ప. మరో ఛాన్స్ రాకపోతుందా? అని ఆశతో



ఎదురుచూస్తున్నారు యడ్డీ. అంటే ఆపరేషన్ కమల్ కు ఫుల్ స్టాప్ పడలేదన్నది స్పష్టంగా అర్థమవుతుంది. ఇవన్నీ ఇలా ఉంటే కర్నాటకలో ఏడు నెలల క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ జేడీఎస్ సర్కార్ అపవిత్రమైనది. ఎందుచేతనంటే ఎన్నికలకు ముందు వారు పొత్తులు పెట్టుకోలేదు సరికదా ఒకరిని ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు. అంతే కాదు, నీవెంత అంటే నీవెంత అన్నట్లుగా ఘర్షణ వైఖరితో రాజకీయం చేశారు. ఆ తరువాత అధికారం కోసం అవసరార్థం చేతులు కలిపారు. కేవలం 37 మంది ఎమ్మెల్యేలు కలిగిన జేడీఎస్‌కు ముఖ్యమంత్రి పీఠం అప్పగించి కాంగ్రెస్ చేతులు కట్టుకుని కూర్చుంది. ఈ ముచ్చట చూస్తూ కాంగ్రెస్ నాయకులు, సీనియర్లు చింతించని రోజు లేదు. ఎనభై సీట్లు కలిగిన అతి పెద్ద పార్టీ, జాతీయ పార్టీ బోయిగా మారడం ఏంటన్న బాధ వారిలో చాలానే ఉంది. అంతెందుకు ముఖ్యమంత్రిగా పనిచేసిన సిద్ధరామయ్య సైతం తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు. దాన్ని ఆయన లోపల ఉంచుకుంటున్నారు, ఎమ్మెల్యేలు మాత్రం బయటకు వెళ్లగక్కుతున్నారు. అటువంటి వారిని చేరదీసేందుకు బీజేపీ రెడీగా ఉంది. ఆ పార్టీకి అందరి కంటే సభలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. 104 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ కాచుకుని కూర్చుంది. ఆ పార్టీకి అచ్చంగా 9 మంది ఎమ్మెల్యేలు ఉంటే చాలు పీఠం కైవశం అయిపోతుంది. అందుకే తరచూ యడ్యూరప్ప అలా బెదిరిస్తున్నారు. దాంతో, కుమారస్వామి సర్కార్ తుమ్మితే ఊడే చందంగా తయారైంది. మరో వైపు లోక్‌సభ ఎన్నికలు వస్తున్నాయి.. అక్కడ కూడా కాంగ్రెస్, జేడీఎస్‌ల మధ్య సీట్ల పంపకంతో చాలా వివాదాలు జరుగుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల కోసమే కాంగ్రెస్ కుమారస్వామిని కుర్చీ మీద కూర్చోబెట్టిందన్న మాట కూడా ఉంది. ఆ సంగతి బాగా ఎరిగిన మాజీ ప్రధాని దేవేగౌడ ఎక్కువ ఎంపీ సీట్లు డిమాండు చేస్తున్నారు. ఈ తగవులు మరింతగా ముదిరినా రేపటి ఎన్నికలలో లోక్‌సభలో తేడా కొట్టేసినా మునిగేది అచ్చంగా కుమారస్వామి సర్కారే. అందుకే ఇపుడు కామా తప్ప ఈ రగడకు ఫుల్‌స్టాప్ పడలేదని అంటున్నారు.

> కాంగ్రెస్ ప్రస్తుతానికి గట్టున పడినా త్వరలోనే కొందరు ఎమ్మెల్యేలు తమకు గూటికి వస్తారన్న ఆశలో ఇప్పటికీ యడ్యూరప్ప ఉండటం విశేషం. తమంతట తాముగా వస్తేనే పార్టీలోకి చేర్చుకుంటామని యడ్యూరప్ప పైకి చెబుతున్నప్పటికీ తన ప్రయత్నాలు ముగిసి పోలేదని సంకేతాలనయితే ఇచ్చారు. కుమార స్వామి నియంత ధోరణికి, ఏకపక్ష నిర్ణయాలను నిరసిస్తూనే అనేక మంది కాంగ్రెస్ నేతలు తమ గూటికి వస్తారం టున్నారని యడ్యూరప్ప మరోసారి వ్యాఖ్యలు చేశారు. దీంతో అధికార పార్టీకి ప్రతిరోజూ నిద్రలేకుండా చేస్తున్నారు యడ్యూరప్ప. మరో ఛాన్స్ రాకపోతుందా? అని ఆశతో ఎదురుచూస్తున్నారు యడ్డీ. అంటే ఆపరేషన్ కమల్‌కు ఫుల్ స్టాప్ పడలేదన్నది స్పష్టంగా అర్థమవుతుంది. ఇవన్నీ ఇలా ఉంటే కర్నాటకలో ఏడు నెలల క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ జేడీఎస్ సర్కార్ అప విత్రమైనది. ఎందుచేతనంటే ఎన్నికలకు ముందు వారు పొత్తులు పెట్టుకోలేదు సరికదా ఒకరిని ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు. అంతే కాదు, నీవెంత అంటే నీవెంత అన్నట్లుగా ఘర్షణ వైఖరితో రాజకీయం చేశారు. ఆ తరువాత అధికారం కోసం అవసరార్థం చేతు లు కలిపారు. కేవలం 37 మంది ఎమ్మెల్యేలు కలిగిన జేడీఎస్‌కు ముఖ్యమంత్రి పీఠం అప్పగించి కాంగ్రెస్ చేతులు కట్టుకుని కూర్చుంది. ఈ ముచ్చట చూస్తూ కాంగ్రెస్ నాయకులు, సీనియర్లు చింతించని రోజు లేదు. ఎనభై సీట్లు కలిగిన అతి పెద్ద పార్టీ, జాతీయ పార్టీ బోయిగా మారడం ఏంటన్న బాధ వారిలో చాలానే ఉంది.

భగవంతుని చూసిన తాపసి

భారతీయ జాతీయతపై రామకృష్ణ పరమహంస ప్రభావం అపారం. హిందూమతంలోని మూఢనమ్మకాలు, అధిక సంప్రాదాయాలను కొంతవరకు తొలగించి, హిందూమతాన్ని ఇస్లాం, క్రైస్తవ మతాల సవాళ్లకు దీటుగా నిలబెట్టిన మహనీయుడు రామకృష్ణుడు. అన్ని మతాల సారాన్ని ఆమూలాగ్రంగా ఆస్వాదించడం లక్ష్యంగా అవిరళ కృషి చేసి సిద్ధి పొందిన తాపసి ఆయన. అన్ని మతాలు భగవంతుని చేరడానికి విభిన్న మార్గాలని అనుభవ రీత్యా మొదటి సారి ప్రపంచానికి చాటి చెప్పిన ఆధ్యాత్మిక గురువు. 1836 ఫిబ్రవరి 18న పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో కామార్పుకూర్ గ్రామంలో ధార్మిక పేద బ్రాహ్మణులైన క్షుదీరాం, చంద్రమణీ దేవికి జన్మించారు. బాల్యంనుండీ ప్రకృతి ఆరాధకునిగా, సాధు సజ్జన ప్రసంగాలలో ఆసక్తి కనబరుస్తూ, వారికి సేవలందించేవాడు. ఉపనయనం కాగానే మొదటి భిక్ష ఒక శూద్ర యువతి వద్ద పొందుతానని మాటిచ్చి, పట్టుబట్టి, ఎందరు చెప్పినా వినక, యువతికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుని, సాంప్రదాయ మార్పుకు శ్రీకారం చుట్టాడు.

తండ్రి మరణానంతరం పెద్దన్న రాంకుమార్ కలకత్తాలో సంస్కృత పాఠశాల నడుపుతూ, పౌరోహిత్యం చేస్తున్న క్రమంలో, రాణీ రాషమొణి అనే యువతి దక్షిణేశ్వర్ కాళీమాత గుడి కట్టించగా, రాంకుమార్ పూజారిగా, రామకృష్ణుడు దేవతను అలంకరించేవాడు. రాంకుమార్ మరణించాక ఈయనే పూజారిగా మారాడు. గుడిలో ఉన్నది రాతి విగ్రహమా? లేక సజీవమా తెలుసుకునేందుకు రేయింబవళ్ళు చేసిన కఠోర ప్రార్థన ద్వారా అమ్మవారి దర్శనభాగ్యం కలిగింది. మనిషికి చేసేలాగే విగ్రహానికి సేవలు చేసేవాడు. అన్ని మతాల పరమ సత్యాన్ని గ్రహించాడనే ప్రచారంతో అన్ని మతాలవారూ ఆయన దర్శనానికి వచ్చేవారు. తోతాపురి అనే సాధువు అద్వైతాన్ని బోధించారు. తద్వారా మూడు రోజులలోనే నిర్వికల్ప సమాధిని పొందిన మహనీయుడు. భగవత్, ఆత్మసాక్షాత్కారం పొంది, తర్వాత ఇస్లాం, క్రైస్తవ మార్గాల సాధన ద్వారా ఫలితం పొందారు. ఆత్మజ్ఞాన అభ్యాసంతో పిచ్చివాడైనాడని పుకారులో, మూడుమైళ్ళ దూరాన గల జయరాంబాటి గ్రామానికి చెందిన రాంచంద్ర ముఖర్జీ ఇంటి ఐదేళ్ళ శారదాదేవితో పెళ్ళి జరిగింది. తాను నేర్చిన విద్యలన్నీ ఆమెకు నేర్పి, ఆమె గ్రహణ శక్తికి అచ్చెరువొంది, ఆమెను త్రిపుర సుందరి శక్తిగా, సాక్షాత్ కాళికా దేవిలా పూజించడం ప్రారంభించాడు. వారి సంబంధం సామాన్యులకు అర్థంకాని ఆధ్యాత్మికమైనది. అకాలంలోనే ఆయన పరమహంసగా పిలువబడినాడు. వివేకానందుడు భగవదనుగ్రహం పొందినవారికోసం తిరిగి, చివరకు రామకృష్ణుడిని కలిసి, భగవంతున్ని మీరు చూసారా మహాత్మా అని ప్రశ్నించి, సానుకూల సమాధానం పొందారు. క్యాన్సర్‌తో అనారోగ్యానికి గురై చనిపోయే ముందు తన ఆధ్యాత్మిక శక్తులన్నీ వివేకానందునికి ధారవోసి, 1886 ఆగస్టు 16న మహాసమాధిని పొందారు. అనంతరం 16మంది శిష్య గణానికి వివేకానందుడు సారథ్యం వహించాడు. కేశవచంద్రసేన్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్ రామకృష్ణుని సమకాలీన ఆరాధకులు. సృష్టిలో ఏకత్వం, అన్ని జీవులలో దైవత్వం, అన్ని మతాల సారం ఒక్కటే...కామం, స్వార్థం, కాంచనాల నుండి విడివడితే భగవంతుడిని పొందవచ్చునని, భగవంతుడిని చేరడానికి మతాలు కూడా మార్గాలే నని ఆయన బోధించారు. భారత జాతీయతపై ఆయన ప్రభావం అనిర్వచనీయం. రామకృష్ణ మిషన్ ఆయన బోధనలను ప్రచారం చేస్తూ, సన్యాసుల పరంపరను కొనసాగిస్తునే ఉంది.

సేవాభావం.. ఆమె వారసత్వ సంపద..



చిన్నప్రాయంలోనే శరణార్థులను చూసి చలించింది. అనాథలను అక్కున చేర్చుకుంది. అప్పుడే సొంత ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది కన్నీళ్లు తుడుస్తున్నది ప్రసన్న బండారి. మహిళల, పిల్లల సంక్షేమంలో ఆమె కృషికి జమ్నాలాల్ బజాజ్ అవార్డు పొందింది.

కోల్‌కతాకు చెందిన ప్రసన్న 1934లో జన్మించింది. తండ్రి సామాజిక కార్యకర్తగా ఉండేవారు. దీంతో ఆమె చిన్నప్పటి నుంచే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేది. అలా అమె బాల్యం గడిచింది. అప్పుడే జరిగిన బెంగాల్ విభజనలో శరణార్థుల కష్టాలు ఆమెను కలిచి వేశాయి. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులను చూసింది. సామాజిక బాధ్యతగా మరింత పని చేయాల్సి వచ్చింది. అనాథ శిశువులను, నిరాశ్రయులైన పిల్లలను చేరదీసింది. బాలికలకు, మహిళలకు, వృద్ధులకు ఎనలేని సాయం అందించింది. ప్రస్తుతం ఆమెకు 85 యేండ్లు. 55 ఏండ్లుగా సామాజిక సేవకు ఆమె అంకితమైంది. చిల్డ్రన్ హోమ్స్, ఓల్డేజ్ హోమ్స్ ఏర్పాటు చేశారు. మొదట 20 నుంచి 40 మంది పిల్లలతో స్థాపించిన చైల్డ్ హోం ప్రస్తుతం 450 మందితో నడుస్తున్నది. దీంతో వారికోసమే ఓ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసింది. 8 నుంచి 18 యేండ్ల అనాథ పిల్లలను చేరదీసి వాళ్లకు ప్రేమను పంచింది. బాలికలకు, బాలురకు వేర్వురుగా ఆశ్రయం కల్పించి విద్యాబుద్ధులు నేర్పింది. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న గృహహింస ఆమెను కదిలించింది. దాని కోసం ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసింది. అలా సుమారు 3500 సమస్యలను పరిష్కరించింది. ఇలా కౌన్సెలింగ్ చేసి కుటుంబాలను కలుపుతున్నది. అందరికీ అండగా ఉంటున్న ప్రసన్న తన జీవితాన్ని సేవకు అంకితం ఇచ్చినందుకు సంతోషిస్తున్నది. ఇతరులకు ఎలా సాయం చేయాలో అందరూ ఆలోచించాలనీ, ఒకవేళ అది సాధ్యం కాకపోతే ఇతరుల కన్నీళ్లయినా తుడువగలగాలలని ప్రసన్న అంటున్నది.

చరిత్రలో ఈరోజు -21



1924 : రష్యా నాయకుడు లెనిన్ మరణం. (జ.1870)

1945 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు రాష్ బిహారీ బోస్ మరణం.

1959 : ప్రముఖ తెలుగు రచయిత ఎండ్లూరి సుధాకర్ జననం.

1950 : ప్రసిద్ధి చెందిన ఒక ఆంగ్ల రచయిత మరియు పాత్రికేయుడు జార్జ్ ఆర్వెల్ మరణం.(జ.1903)

1972 : త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు ఏర్పడ్డాయి.

2011 : తెలుగు సినిమా పరిశ్రమలో ప్రసిద్ధ దర్శకుడు ఇ.వి.వి.సత్యనారాయణ మరణం (జ.1958). ఇ.వి.విగా ప్రసిద్ధిచెందిన ఈదర వీర వెంకట సత్యనారాయణ (జూన్ 10, 1958 – జనవరి 21, 2011) తెలుగు సినిమా ప్రరిశ్రమలో ప్రసిద్ధ దర్శకుడు. తెలుగులో పలు విజయవంతమైన చిత్రాలు నిర్మించిన ఇతడు ప్రముఖ దర్శకుడు జంధ్యాల శిష్యుడు. ఈతడి మొదటి సినిమా రాజేంద్రప్రసాద్ కథానాయకుడిగా నిర్మింపబడిన చెవిలో పువ్వు. ఈ సినిమా అంతగా విజయవంతం కాలేదు. కొద్ది కాలంతర్వాత నిర్మాత రామానాయుడు ప్రేమఖైదీ చిత్రంలో అవకాశమిచ్చారు. ఆ చిత్రం విజయవంతం కావ టంతో పలు అవకాశాలు వచ్చాయి. జంధ్యాల వర వడిలో హాస్యప్రధాన చిత్రాలు నిర్మించాడు. జంధ్యాల కంటే కొంతఘాటైన హాస్యాన్ని చిత్రాల్లో ప్రవేశపెట్టారు. రాజేంద్ర ప్రసాద్‌తో ఆ ఒక్కటీ అడక్కు, అప్పుల అప్పారావు, ఆలీబాబా అరడజను దొంగలు వంటి చిత్రాలు మరియు నరేష్తో జంబలకిడి పంబ మొదలైన చిత్రాలు తీశారు. సీతారత్నంగారి అబ్బాయి, ఏవండీ ఆవిడ వచ్చింది (శోభన్ బాబు) లాంటి చిత్రాలతర్వాత ఆమె, తాళి వంటి మహిళాపరమైన చిత్రాలు తీశారు. అగ్రగ టులైన చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ లతో చిత్రాలు తీశారు. కొద్ది విరామం తర్వాత కుమారులిద్దర్ని హీరోలుగా పరిచయంచేశారు. సత్యనారాయణ పశ్చిమ గోదావరి జిల్లాలోని దొమ్మేరులో వ్యవసాయ కుటుంబంలో పుట్టాడు. నాన్న వెంకటరావు, అమ్మ వెంకటరత్నం. ఈయన కుటుంబానికి దొమ్మేరులో 70 ఎకరాల పొలం ఉండింది.

దిన ఫలాలు

సోమవారం -21-1-2019

మేషం: సుదీర్ఘమైన లేఖలను అందుకుంటారు. శక్తియుక్తులకు మించిన పనులను చేయవలసి వస్తుంది. కీలకమైన పను లను అమలు పరుస్తారు. మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుంది.

వృషభం: అధిక ధనవ్యయం. అన్యమష్కంగా ఉంటారు. దీర్ఘాలోచనలు చేస్తారు. స్థిరచరాస్తులను కొనుగోలు చేస్తారు. ఒక వర్గంతో సఖ్యత కోసం మధ్యవర్తిని ఆశ్రయిస్తారు.

మిథునం: ఆర్థికపరమైన పురోగతి బాగుంటుంది. ఒకటికి మించిన వ్యాపారాలను కూడా సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. కళాసాంస్కృతికరంగాలలో ప్రవేశం.

కర్కాటకం: యదార్థవాది లోక విరోధి అన్న నానుడి నిజమవుతుంది. దూరప్రాంత విషయాలు సానుకూల దిశలో ఉంటాయి. ఆత్మీయ, మిత్రవర్గం వలన లబ్ధి కలుగుతుంది.

సింహ: వైరివర్గం వల్ల ఏర్పడే ఇబ్బందులను ఏమాత్రం లెక్క పెట్టరు. భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామమాత్రమే అవుతుంది. పగలనకా రాత్రనకా కష్టిస్తారు.

కన్య: ఆత్మస్థైర్యం కొండంత అండగా నిలుస్తుంది. అహం భావం, దుడుకుతనం చోటు చేసుకుంటాయి. రహస్య ఒప్పందాలు కలిసొస్తాయి. స్థిరాస్తి వివాదాలు ఓ కొలిక్కి వస్తాయి.

తుల: సహోదరసహోదరి వర్గంతో సంభాషణలు సాగిస్తారు. బ్యాంక్ లావాదేవీలు లాభిస్తాయి. వర్గ రాజకీయాలను సమర్థవంతంగా నడుపుతారు.సృజనాత్మకత వెలుగు చూస్తుంది.

వృశ్చికం: ఎదుటివారి కష్టసుఖాలను సహృదయంతో అర్థం చేసుకుంటారు. కావు అనుకున్న పనులలో కదలికను తీసుకురాగలుగుతారు. శుభవార్తలు వింటారు.

ధనుస్సు: సుదీర్ఘమైన సంభాషణలు సాగిస్తారు. కుటుంబంలోని వృద్ధులకు సంబంధించిన బాధ్యతలను నెరవేర్చగలుగుతారు. వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది.

మకరం: నూతనోత్సాహంతో కార్యాచరణను ప్రారంభిస్తారు. ఎవరినీ గుడ్డిగా నమ్మకండి. సంతానం వలన ప్రఖ్యాతి లభిస్తుంది. సామాజిక సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

కుంభం: ఇతరుల విషయంలో తలదూర్చరు. పని ఒత్తిడి, అనూహ్యమైన ప్రయాణాలు చోటు చేసుకుంటాయి. క్రయవిక్రయాలలో మెళకువలు అవసరం.

మీనం: కార్యదక్షతను కనబరుస్తారు, మిమ్మల్ని ఆశ్రయించిన వారికి సహాయసహకారాలు అందిస్తారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సందర్భాలలో జాగ్రత్త అవసరం.

మహాభారతం

శల్య సారధ్యం



శ్రీకృష్ణుని కంటే గొప్పవాడివని శల్యుణ్ణి దుర్యోధనుడు పేర్కొనడంతో అతని ఆనందానికి అంతులేకుండాపోయింది. ఆ ఆనందంలో కర్ణునికి రథసారథిని అవుతానన్నాడతను. అయితే ఇష్టం వచ్చినట్టుగా తాను మాట్లాడతానని, అడ్డు చెప్పరాదని అన్నాడు. ఒప్పుకున్నారు కర్ణ–దుర్యోధనులు."కర్ణా! నా మాటలు నీకు వినసొంపుగా ఉండకపోవచ్చు. కాని, ఆలోచిస్తే హితాన్ని చేకూరుస్తాయి. అయితే ఆ హితవు నీకు నచ్చకపోవచ్చు. అది బాధాకరం కావచ్చు. అయినా నువ్వేమీ నన్ను అనరాదు" అన్నాడు శల్యుడు."బుద్ధి పరాక్రమశాలి! మద్రపతి! అర్జునునికి శ్రీకృష్ణుడిలా నువ్వు కూడా నాకు యుద్ధరంగంలో తగిన సూచనలు చేయవచ్చు. నేను కాదనను" అన్నాడు కర్ణుడు."కర్ణా! ధీరులు ఇతరుల స్తుతి నిందల్ని పట్టించుకోరు. ఎప్పుడు ఏది చేస్తే బాగుంటుందని చెప్పేటప్పుడు నిందా స్తోత్రాలు తప్పనిసరి. ఓరిమితో వాటిని ధీమంతులు స్వీకరించాలి" అన్నాడు శల్యుడు."ఇంద్రుని రథాన్నే ఎటు పడితే అటు నడపగలిగే సామర్థ్యం గల నేను నీ రథాన్ని నడపడం లెక్క కాదు. అర్జునుని అంతు చూస్తానంటున్నావు. చూడు మరి" అన్నాడు మళ్ళీ."మంచి మాటన్నావు మద్రపతీ" శల్యుని అభినందనగా చూశాడు దుర్యోధనుడు."కర్ణా! మన మద్రపతితో ఆ ఇంద్రుని రథసారథి మాతలి కూడా పోటీ పడలేడు. నీ అదృష్టం, శల్యుడు నీకు సారథి కావడం. ఇక శల్యుని సారథ్యంలో నువ్వు అర్జునుని అంతు చూడగలవని ఆశిస్తున్నాను" కర్ణుని భుజాలు పట్టుకున్నాడు దుర్యోధనుడు. ఉత్సాహపరిచాడతన్ని."మద్రేశ్వరా! నువ్వు కంటికి రెప్పలా కర్ణుని కాపాడుతున్నప్పుడు కర్ణుడు అర్జునుణ్ణి అవలీలగా జయిస్తాడు. జయించడమే కాదు, అర్జునుని నిర్జించి నేలపై కూల్చి వేస్తాడు" అని గట్టిగా నవ్వాడు దుర్యోధనుడు."అవునవును" అంటూ దుర్యోధనునితో పాటుగా తానూ నవ్వాడు శల్యుడు."రథాన్ని సిద్ధం చేయండి" ఆజ్ఞాపించాడు కర్ణుడు. శల్యుడు సారథ్య నిర్వహణకు సన్నాహం ప్రారంభించాడు. వివిధాయుధాలతో రథం సిద్ధమయింది. దాన్ని పూజించి, ప్రదక్షిణ నమస్కృతి సమర్పించాడు కర్ణుడు."శల్యభూపతీ! రథాన్ని అధిష్ఠించండి" వేడుకున్నాడు.

అంతే! కొండ చరియ మీదికి లంఘించిన సింహంలా రథంపై సమాశీనుడయ్యాడు శల్యుడు. శల్యుడలా సిద్ధమయ్యాక కర్ణుడు రథాన్ని అధిరోహించాడు. అది చూసి కౌరవవాహిని జేజేలు పలికింది. రథాన్ని అధిరోహించి గుండెను ఉప్పొంగించి నిలుచున్న కర్ణునితో ఇలా అన్నాడు దుర్యోధనుడు."కర్ణా! భీష్మ ద్రోణులిద్దరూ భీమార్జునుల్ని నేల కూలుస్తారనుకున్నాను. కాని, అనుకున్నది ఒకటి అయినది వేరొకటి. ఇప్పటికీ మించి పోయింది లేదు. ఆ పని నువ్వు చెయ్యాలి. ఆ భీమార్జునుల్ని నువ్వు మట్టుబెట్టాలి. అలాగే ఆ ధర్మరాజుని బంధించి నాకు అప్పగించాలి. నకుల సహదేవుల్ని కూడా వదిలిపెట్టకు. వాళ్ళ అంతు చూసి యమపురికి పంపించు! వేయేల! శత్రు సమూహాలన్నిటిని తుత్తునియలు చేయి! చాలు" "ఆజ్ఞ" అన్నాడు కర్ణుడు."రథాన్ని ముందుకు పోనీయ్" అన్నాడు శల్యునితో. రథం కదిలింది. తానొస్తున్నట్టుగా కర్ణుడు పెద్దగా గర్జించాడు. ఆ గర్జనకి దిశాంతరాళం గజగజ వణికిపోయింది. శల్యుని సారథ్యంలో రథం గాలికన్నా వేగంగా ముందుకు దూసుకుపోతోంది. సారథిని ఉత్సాహ పరచాలని తలచాడు కర్ణుడు. ఇలా అన్నాడు.

"మద్రేశ్వరా! నా పరాక్రమం ఎటువంటిదో నువ్విప్పుడు చూస్తావు. నా శరాఘాతాలు ఎటువంటివో, పాండవులను అవి ఏ విధంగా బాధించి పరుగులు పెట్టిస్తాయో కూడా చూస్తావు. ఆకాశంలోని దేవతలంతా నన్ను మెచ్చుకుంటారు చూడు! వాళ్ళ సంగతి వదిలేయ్! నువ్వే నా శరధాటిని చూసి మాటి మాటికీ మెచ్చుకుంటావు"నవ్వాడు ఆ మాటలకి శల్యుడు."కర్ణా! పాండవులు తేజోధనులు!

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి

విశాఖపట్నం
సోమవారం 21-1-2019

హామీ ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం

❖ కోటి రూపాయలతో పార్కు అభివృద్ధి ❖ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ



శంకరం ఎన్టీఆర్ గృహ సముదాయం

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగానే తొమ్మిది సంవత్సరాలుగా లబ్ధిదారులు పడుతున్న ఆవేదనను గుర్తించి గెలిచిన వెంటనే నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి గత పాలకులు చేసిన నిర్లక్ష్యంపై నివేదిక ఇచ్చిన వెంటనే ప్రతీ పేదవాడు ఒక గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లా బ్రతకాలని, ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం శంకరం గ్రామంలో ఎన్టీఆర్ ప్రత్యేక గృహాల వద్ద జరిగిన లబ్ధిదారులకు డ్రా అనంతరం ఇళ్లకు సంబంధించిన తాళాలు, బాండ్లను అందించారు. దీన్‌దయాళ్ స్కీం కింద ఆర్ఈసీఎస్ ప్రతి లబ్ధిదారుడుకు 169 రూపాయలకే కరెంటు మీటరును అందిస్తున్నామని, ఇక్కడ గృహాలు పొందిన వారికి త్రాగునీటిని సంపతిపురం మినరల్ వాటర్‌ప్లాంట్ నుంచి అందిస్తామన్నారు. కరెంటు ఒక సబ్‌స్టేషన్‌ను, కోటి రూపాయలతో ప్రకృతిసిద్ధమైన పార్కును, స్కూలును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అంతర్గత సీసీ రోడ్లను ఏర్పాటు చేశామన్నారు. 20బ్లాకులకు గాను 468 మందికి ఇళ్ల పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. మరో 11బ్లాకులను ఫిబ్రవరి నెలలో పంపిణీ చేస్తామన్నారు. ఒక్కొక్క లబ్ధిదారుడికి ప్రభుత్వం రెండు లక్షల 40వేలు ఖర్చు చేసిందని, అయితే చంద్రబాబునాయుడు ఈ లబ్ధిదారులకు ప్రత్యేకించి ఎటువంటి రూపాయ చెల్లించనవసరంలేదని ఎమ్మెల్యే పీలా చెప్పారు. అయితే ప్రతీ లబ్ధిదారుడు పదివేల రూపాయలు చెలిస్తే చాలన్నారు. అయితే సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వృద్ధులు, వికలాంగులకు గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఇళ్లను ఇవ్వడం జరుగుతుందని, మిగిలిన లబ్ధిదారులకు డ్రాపద్ధతి ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, పట్టణ నాయకులు 11 సంవత్సరాల కలను నెరవేర్చినందుకు ఎమ్మెల్యే పీలాను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, ఆర్ఈసీఎస్ ఛైర్మన్ మలసాల రమణారావు టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, కొణతాల రత్నకుమారి, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు కడిమిశెట్టి రాంజీ, కడిమిశెట్టి మహాలక్ష్మి, ఎంపీపీ కొణతాల వెంకట సావిత్రి, కొణతాల శ్రీనివాసరావు, పలకా సత్యనారాయణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, కాయల మురళీధర్, డాక్టర్ కె.సత్యవతి, బుద్ద రమణాజీ, ముప్పన సుబ్రహ్మణ్యం, అల్లెపు కామేశ్వరరావు, కామేధేను ప్రసాద్, పల్లెల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

ఘనంగా ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలు

పింఛన్ పత్రాలను అందజేసిన ఎంపీ ముత్తంశెట్టి



ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎలమంచిలి పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, విశాఖ డెయిరీ ఐకాన్ ఆసుపత్రి సీఈవో ఆడారి ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఎలమంచిలి పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ముందుగా కేక్ కట్ చేసి ఆనంద్‌కుమార్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పంచకర్ల మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ చేసిన వాగ్దానాలు కంటే పదిరెట్లు సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసిందన్నారు. సంక్షేమ పథకాలు విషయానికొస్తే జాతీయస్థాయిలో ఆంధ్రా అగ్రస్థానంలో ఉందన్నారు. 200 పింఛను ఎన్నికల అయిన వెంటనే 1,000 రూపాయలు చేసి ఐదు సంవత్సరాలు కాకముందే దాన్ని డబుల్ చేసి 2,000 రూపాయలను కూడా ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో గల ఐదువేలు మంది పింఛన్‌దార్లకు పెరిగిన పింఛను పత్రాలను అందించారు. అలాగే విశాఖ డెయిరీ జోనల్ కార్యాలయం వద్ద పాడి రైతులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ జన్మదిన వేడుకలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ చలపతిరావు, ప్రభాకరచౌదరి, గొంతిన నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రంగనాయకులు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొటారు సాంబ, ఎంపీపీ రమేష్ కుమార్, విజయబాబు, అనిత, మంజు, మండలపార్టీ అధ్యక్షులు కాండ్రకోట చిరంజీవి, ధీన్‌బాబు, ముసలినాయుడు, నర్సింగరావు, జెడ్పీటీసీ శ్రీనివాస్, నారాయణమ్మ, వెంకట్, కొండబాబు, పట్టణ కార్యదర్శి పట్టా శ్రీనుజగన్నాథం మాస్టారు, సాయిబాబా, బాలు కౌన్సిలర్లు వై.గోపీ, బి.చంద్రరావు, పందు శ్రీను, పడాల సూరిబాబు, రామకృష్ణ, గోవింద్ పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో విశాఖ డెయిరీ ట్రస్ట్ ఛైర్మన్, యలమంచిలి పట్టణ తేదేపా అధ్యక్షులు ఆడారి ఆనంద్‌కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండ లంలోని కోమాళ్లపూడిలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గేదెల సత్యనారాయణ మాట్లాడుతూ ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో డెయిరీ తరుపున అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎంవీవీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ డి.అప్పల నాయుడు, జ్యోతిర్మయి ట్రస్ట్ సభ్యులు, బుచ్చెయ్యపేట, రావికమతం, రోలుగుంట మండ లాల నుండి పలువురు పాలసంఘాల అధ్యక్షులు,సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి టీడీపీ కృషి

ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పంచకర్ల

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం (టీఎన్‌యూఎస్) డైరీని, క్యాలెండర్‌ను ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది చంద్రబాబు ప్రభుత్వమేనని ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పంచకర్లలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, జిల్లా తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రొంగలి రాంబాబు, ప్రధాన కార్యదర్శి పీవీఎస్ వర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, రాష్ట్ర కన్వీనర్ పి.సూరిబాబు, సంఘ ప్రతినిధులు బి.అప్పలరాజు, శారదా, పి.ఓంకార్, వి.అప్పలరాజు పాల్గొన్నారు.



తెలుగునాడు ఉపాధ్యాయ డైరీని ఆవిష్కరించిన ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే పంచకర్ల


కనక మహాలక్ష్మి అమ్మవారి తీర్థానికి పోటెత్తిన ప్రజలు



అమ్మవారిని దర్శించుకున్న విజయకుమార్

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: ఎలమంచిలి పట్టణంలో ధర్మవరంలో వెలసిన శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవానికి పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో ఎల్ఐసీ కార్యాలయం నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు పోలీసులు ఆంక్షలు విధించారు. ఆర్టీసీ బస్సులు దారి మళ్లించారు. అమ్మవారి గుడి వద్ద భారీ క్యూలైన్లలో భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు స్టేజ్‌పైన బుల్లితెర నటులు, జబర్దస్త్ టీం దర్శనమివ్వడంతో ప్రదర్శన స్టేజ్‌ల వద్ద ప్రేక్షకుల తాకిడి పెరిగింది. ఈ కార్యక్రమంలో జోగి బ్రదర్స్‌తో కలిసి జనసేననేత సుందరపు విజయ్‌కుమార్, పలువురు నేతలు కనక మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో రైజింగ్ రాజు, శాంతి స్వరూప్ ఒక స్టేజ్ మీద ప్రదర్శన ఇస్తే, జనసేన నాయకుడు సుందరపు విజయ్‌కుమార్ ఏర్పాటు చేసిన స్టేజ్ మీద జబర్దస్త్ టీం అప్పారావు, కుమార్, శ్రీను తదితరులు ప్రదర్శించిన హాస్యవల్లరి ప్రేక్షకులను ఆకట్టుకుంది.

గ్యాస్ వాడకంపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న నూకరాజు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఇళ్లలో, కేటరింగ్‌లలో వాడే గ్యాస్ వాడకాలపై గ్యాస్ కంపెనీలు, గ్యాస్ డీలర్లు గ్యాస్ వాడకంపై అవగాహన కల్పించకపోవడం వలన గ్యాస్ పేలుడు వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని మామిడి నూకరాజు, కటమూరి బాబి, నీలపర్తి ప్రసాద్, రాజేశ్ తెలిపారు. గ్యాస్ వాడకం విధానంపై అవగాహన కలిపిస్తే గ్యాస్ వలన జరిగే ప్రమాదాలను నివారించవచ్చునని తెలిపారు. అలాగే కేటరింగ్ చేసేవారు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఎటువంటి అనుమతులు లేకుండా నాలుగైదు బండ్లతో ఆరుబయట వంటలు చేస్తున్నా ఎవరూ చర్యలు తీసుకోవడంలేదని, ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు. కేటరింగ్ వారిపై విజిలెన్స్ దృష్టి పెట్టడంలేదని తెలిపారు.

వృద్ధులను నిర్లక్ష్యం చేయడం తగదు



గుర్తింపు కార్డులు అందిస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని గవరపాలెం వీవీ రమణ రైతుభారతిలో గ్రామీ వయోవృద్ధుల ప్రజా సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రాబ్యాంకు మేనేజర్ ఎన్.నిరంజన్ విచ్చేసి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆస్తులను తమపేరున మార్చుకున్న పిల్లలు పెద్దలను వేదిస్తూ నిరాధరణ గురవుతున్నారన్నారు. మహిళా వృద్ధులు సంఖ్య రానురాను పెరుగుతుందని, వయో వృద్ధులకు బ్యాంకు ద్వారా సాధ్యమైనంత వరకు సహకారం అందిస్తానని అన్నారు. అనంతరం వృద్ధులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాండ్రేగుల అప్పారావు, శరగడం నూకరాజు, పాండు రంగారావు, బుద్ద వెంకట రామ అప్పారావు, ఎమ్ఎన్ఎస్ అప్పారావు, కర్రి శ్రీరాములు, ఐ.సత్యనారాయణ, బి.అనంతరం తదిరులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండువేల రూపాయలు పింఛన్ పెంచినందుకు సీనియర్ సిటిజన్లు చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల జాతర



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: ఉత్తరాంధ్రా జిల్లాల్లో ప్రఖ్యాతి గాంచిన వేల్పులవీధి శ్రీగౌరీపరమేశ్వరుల మహోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఉత్సవం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. నేలవేషాలు, బుర్రకథలు వంటి పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ ప్రసాద్ ఆదేశాల మేరకు సీఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు. రథంపై ఉత్సవ విగ్రహాన్ని పట్టణ పురవీధులలో ఊరేగించారు. ఉత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు సహకారాన్ని అందించారని సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

సీలేరులో అంతరాష్ట్ర కబడ్డీ పోటీలు

సీలేరు, న్యూస్‌లీడర్: సీలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శ్యామూల్‌రాజ్ స్మారక అంతరాష్ట్ర కబడ్డీపోటీలను ఏపి జెన్‌కో డిఈఈ మల్లేశ్వరప్రసాద్ ప్రారంభించారు. ఈ పోటీలను సీలేరు ఎంగ్‌స్టార్స్ నిర్వహిస్తుంది. ఈ పోటీలకు ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాలకు చెందిన 24 జట్లు పాల్గొంటున్నా యని నిర్వాహకులు తెలిపారు. శనివారం రాత్రి సీలేరు, ఎంగ్‌స్టార్స్, తూర్పుగోదావరి జిల్లా బచ్చులూరు జట్లు ఆట ప్రారంభించాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు వసతి, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విభూషణరావు, మాజీ ఎంపిటిసి సాంబమూర్తి, మాజీ సర్పంచ్ పరదేశి పాల్గొన్నారు.

22న శ్రీసుబ్రహ్మణ్యేశ్వర యాగం

నర్సీపట్నం, న్యూస్‌లీడర్

ఈ నెల 22న నర్సీపట్నం జాలుమూరి బంగారాజు థియేటర్ గ్రౌండ్ వద్ద షడార్చనా సహిత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర యాగం నిర్వహించనున్నారు. శ్రీవల్లీదేవాసేనా సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి షడార్చనా సహిత కళ్యాణ మహోత్సవంను వైదిక బ్రాహ్మణ పురోహిత, అర్చక సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో జరపనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా రాహుకేతు, కాలసర్ప(నాగ) దోష నివారణ, కుజదోష నివారణ(వివాహ, సంతాన, విద్య, ఉద్యోగ, వ్యాపార, సంబంధిత ఆటంక నివారణార్ధం) భక్తుల వారి గోత్రనామములలో వారి స్వహస్తములో శాస్త్రోక్తంగా జరిపించుటకు సంకల్పించామన్నారు. లోక కళ్యాణార్ధం శ్రీవల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరపనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన కార్యక్రమం జరుగునన్నారు. మరెన్ని వివరాలకు 9704552925, 9652624856 నెంబర్లకు సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

బలిజిపాలెంలో వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ

రోలుగుంట, న్యూస్‌లీడర్

మండలంలోని గుండుబాడు పంచాయతీ బలిజిపాలెం గ్రామంలో యువకులు అందరూ కలిసి వివేకానందస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశాఖపట్నం శ్రీరామకృష్ణమిషన్ మిషన్ శ్రీహరి కృపానందమహారాజ్ విచ్చేసి విగ్రహాన్ని వైభవంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని యువకులు ముందుకు వచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. వివేకానంద ఆశయ సాధనకు యువకులంతా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

27వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం



విజయ్‌కు హారతులు ఇస్తున్న మహిళలు

నర్సీపట్నం రూరల్, న్యూస్‌లీడర్: నర్సీపట్నం మున్సిపాలిటీలోని అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ 27వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వార్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలవేసి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. మహిళలు విజయ్‌కు హారతులు ఇచ్చి బొట్టులు పెట్టారు. ఇంటింటికి వెళ్ళేటప్పుడు వార్డులో చేసిన అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలపై అందించి ఆడపడుచులకు గొడుగులను బహుకరించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్మశానాల అభివృద్ధికి రూ.కోటి మంజూరు

మాకవరపాలెం, న్యూస్‌లీడర్

మండలంలో భవనాలు లేని శ్మశాన వాటికల్లో భవనాలు నిర్మించేందుకు కోటి రూపాయల నిధులు మంజూరైనట్టు ఉపాధి హామీ పథకం ఏపిఒ యరకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 25 పంచాయతీలు ఉండగా, ఇటీవల 15 పంచాయతీల్లో పంచాయతీరాజ్‌శాఖ ద్వారా భవనాలు పూర్తి చేసినట్టు చెప్పారు. మిగిలిన పది పంచాయతీల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కోటి రూపాయలతో శ్మశాన వాటికల్లో భవనాలు, మృతదేహాలు దహనం చేసే యూనిట్ ప్రహరీ గోడలు నిర్మించనున్నామని వివరించారు. ఇందుకోసం ఒక్కో గ్రామంలో 10 లక్షల రూపాయల చొప్పున ఖర్చు చేయనున్నట్టు చెప్పారు. రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తాయని, ఆ వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

వడ్డాది వెంకన్న ఆలయానికి రహదారి సౌకర్యం



నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: మండలంలోని వడ్డాది శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి రహదారి సౌకర్యం ఏర్పడింది. భక్తులు గిరిజాంబగిరిపైకి స్వామి దర్శనానికి వెళ్లేందుకు స్థానిక నెయ్యిల వీది నుండి, శ్రీవారి మెట్ల పక్క నుండి కొండ చుట్టూ రూ.50లక్షలతో నూతనంగా సీసీ రోడ్లు నిర్మించారు. స్థానిక వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఈ నిధులు మంజూరు చేసారు. ఈ నిధులతో కొండపైకి సీసీ రోడ్డు నిర్మించారు. వచ్చే మార్చి నెలలో స్వామివారి కళ్యాణోత్సవాలు జరగనున్న నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వైస్ ఎంపీపీ దాడి పర్యవేక్షణలో ఈ రోడ్డు నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేశారు. భక్తుల సౌకర్యార్ధం కొండ పైన ఆలయ ప్రాంగణం కూడా ఫ్లాట్‌ఫాం నిర్మించారు.మెట్ల దగ్గర నుండి కొండపైకి వెళ్లే వరకు రోడ్డును మరింత అభివృద్ధి చేస్తామని వైస్ ఎంపీపీ దాడి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఏజెన్సీ పెరిగిన చలి తీవ్రత

చింతపల్లి, న్యూస్‌లీడర్

విశాఖ ఏజెన్సీలోని చలి విపరీతంగా పెరిగింది. దీంతో గిరిజనులు అవస్థలు పడుతున్నారు. ఉదయం 10 గంటలు అయినప్పటికీ మంచు తెరలు వీడటం లేదు. దీంతో రోజువారీ పనులకు గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. చలితో గిరిజనులు అవస్థలు పడుతుంటే పర్యాటకులు మాత్రం మంచు అందాలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో ఏజెన్సీ ప్రాంతాలకు వస్తుంది. ముఖ్యంగా లంబసింగికు పర్యాటకుల సంఖ్య ఏ మాత్రం తగ్గలేదు. ఆదివారం భారీ సంఖ్యలో పర్యాటకులు వచ్చి మంచు అందాలను వీక్షించారు. కొందరు అక్కడ చలి మంటలు వేసుకొని సందడి చేశారు.



మంచు కురుస్తున్న దృశ్యం

ఆడపిల్లల ఉచిత వైద్య శిబిరానికి స్పందన



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: లైఫ్ స్ప్రింగ్ ఆసుపత్రి వారిచే సుమారు 195మంది ఆడపిల్లలకు ఆరోగ్యం, పరిశుభ్రత సమస్యలపై అవగాహన తరగతులు నిరసించారు. చికిత్సలు చేయించి, మందులతో పాటుగా కాల్షియం, ఐరన్, విటమిన్లు తో కూడిన టానిక్‌లు అందజేశారు. రక్తపరీక్షలు బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత శరీరంలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించి మందులు ఇవ్వడం జరిగినది. గ్రామీణ ప్రాంతాల్లో పండించుకునే నువ్వుల చక్కి, బంగాళాదుంప కట్లెట్‌లను పోషక విలువలు తగ్గకుండా వండుకునే పద్దతులను పోషకాహార నిపుణులు అక్కడే వండి చూపించారు. అలాగే మహాత్మ గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వారిచే 35 మంది మహిళలకు అత్యాధునిక సాంకేతిక పరికరాలతో కూడిన మొబైల్ హాస్పిటల్ బస్సులో క్యాన్సర్ పరీక్షలు(అల్ట్రాసోనోగ్రఫీ, మేమ్మొగ్రాఫీ, సి-ఎక్రే, పాప్ స్మెర్స్, బయో స్పై, బ్లడ్ టెస్ట్) నిర్వహించారు. అందరికి అల్పాహారము, మజ్జిగ, త్రాగునీటి సదుపాయం కల్పించాము. ఈ శిబిరాలు ప్రతి నెల మొదటి ఆదివారం 3వ ఆదివారాలు జరుగుచున్న బ్రాండిక్స్ ఇండియన్ పాట్నర్ దొరస్వామి తెలిపారు.

ట్రాక్టర్ కార్మికుడు మృతి



మృతి చెందిన తలారి సత్యారావు

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని గోపాలపురం రెవెన్యూ పరిధిలో గల సర్వే నంబరు 111లో తలారి సత్యారావు సొంత నివాసం కోసం మట్టిని గునపాముతో తవ్వు తుండగా భారీ మట్టి పెడలు తనపై పడి మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం జరిగింది. మండలంలోని గొలగాం పంచాయతీ కొత్త తలారివాని పాలెం గ్రామానికి చెందిన తలారి సత్యారావు (46)కు భార్య నూకాలమ్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య సిమెంట్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ ఆదినారాయణరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు గొర్లి సూరిబాబు, చీకటి రాంబాబు, వైస్ ఎంపీపీ గొర్లి అప్పలరాజు, ఇతర పెద్దలు మృతుడు సత్యారావు కుటుంబీకులను ఓదార్చారు.

పశు వైద్యశాలకు రెగ్యులర్ వైద్యుల నియామకం

నాతవరం, న్యూస్‌లీడర్: గునుపూడి, నాతవరం పశువైద్యశాలలకు రెగ్యులర్ పశువైద్యులను ప్రభుత్వం నియమించిందని శృంగవరం వైద్యాధికారి ఆడారి సాయిశంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నాతవరం పశువైద్యశాల వైద్యాధికారిగా డి.వంశీకృష్ణ, గునుపూడి వైద్యాధికారిగా సి.మోక్లారెడ్డిలను నియమించారన్నారు. ఇంత వరకూ రెండు పశువైద్యశాలలకు వైద్యులు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారు. రెగ్యులర్ వైద్యులు విధుల్లో చేరడంతో వీరి ఇబ్బందులు తొలగనున్నాయని తెలిపారు.

అంగన్వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి

గొలుగొండ, న్యూస్‌లీడర్: అన్ని గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ అన్నారు. గొలుగొండ విలేకరులతో మాట్లాడారు. మండలంలో వడపర్తి, జమ్మవరం, గుండుపాల, జిల్లేడుపూడి, పుత్తడిగైరంపేట, పేటమాలపల్లి గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న భవనాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు మంత్రి అయ్యన్నపాత్రుడుతో చర్చించినట్లు తెలిపారు. అలాగే అమ్మపేట, కొత్తమల్లంపేట, గొలుగొండ గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి అయిన భవనాలను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.

కంపుకొడుతున్న మాడుగుల



పేరుకుపోతున్న చెత్త

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల బస్టాండ్ ప్రాంతం నుంచి ప్రధాన వీధులలో చెత్త ఎక్కడబెడితే అక్కడే ఉండిపోవడంతో తీవ్రమైన దుర్వాసన రావడంతో మాడుగుల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి ముందు నుంచి పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడంతో వారు సమ్మె చేయడం ప్రారంభించారు. ప్రస్తుతం వీధులన్నీ చెత్తాచెదారంతో నిండిపోవడంతో తీవ్ర దుర్వాసన కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఈ పరిస్థితి గమనించి పంచాయతీ అధికారులు సమ్మె చేస్తున్న సిబ్బందికి జీతాలు ఇచ్చే ఏర్పాటు చేసి వీధులను శుభ్రం చేయించాలని మాడుగుల ప్రజలు కోరుతున్నారు.

మంచుతో మామిడి రైతుల ఆందోళన

రావికమతం, న్యూస్‌లీడర్



మండలంలో కురుస్తున్న మంచుతో మామిడి తోటలు ఆందోళన చెందుతున్నారు. ఎన్నడూ లేని విధంగా తేనె మంచు కురుస్తుండటంతో పూత, పిందెను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. అయినా పురుగు పట్టేస్తోందని, సగానికి సగం పూత పిందె రాలిపోతుందని వాపోతున్నారు. మండలంలో సుమారుగా వెయ్యి ఎకరాల్లో మామిడి సాగు అవుతోంది. అయితే కురుస్తున్న మంచుతో పూత, పిందె దశలో ఉన్న పూత దశలోనే పాడవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా గత 15 రోజుల నుంచి మంచు కురుస్తోంది. దీని దెబ్బకు తేనె మంచు పురుగులు, బూడిద తెగులు ఎక్కువగా నష్టం కలిగిస్తున్నాయి. దీంతో రైతులు మోనోక్రోటోపాస్, వెట్టబుల్ సల్ఫర్ కలిపి పిచికారీ చేస్తున్నారు. తరచూ పిచికారీ చేసినా పిందె రాలిపోతుందని, పురుగు చావడం లేదని, కార్బన్‌డిజమ్ మందును కూడా పిచికారీ చేస్తున్నామని రైతులు తెలుపుతున్నారు. ఉద్యానశాఖాధికారులు తగిన సూచనలు, సలహాలు అందించాలని కోరుతున్నారు.

ఎంవివి.ప్రసాద్ ఎంపిక పట్ల హర్షం

సీలేరు, న్యూస్‌లీడర్

ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంవివి.ప్రసాద్‌ను ఎంపిక చేయడం పట్ల ధారాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మాడుగుల పాపారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఎంవివి. సత్యనారాయణ హయం నుంచి ఎంవివి ప్రసాద్ సామాన్య కార్యకర్తగా అంచెంచెలుగా ఎదిగారన్నారు. నియోజకవర్గంలో చురుకైన కార్యకర్తగా పార్టీ సిద్దాంతాలకు కట్టుకొని కొయ్యూరు, జికెవీధి, చింతపల్లి మండలాల్లో పార్టీ పటిష్టతకు కృషి చేశారన్నారు. ఎంవివి.ప్రసాద్ సేవలను అధిష్టానం గుర్తించి పదవిని కేటాయించడం అభినందనీయమని ఆయన తెలిపారు.

ముగ్గురు డీఎస్పీలకు బదిలీ

విజయనగరం న్యూస్‌లీడర్: జిల్లాకు చెందిన ఇద్దరు డీఎస్పీలకు బదిలీలయ్యాయి. శనివారం రాత్రి ఈ మేరకు ఉత్తర్వులను విడుదలు చేశారు. ఎస్సీ ఎస్టీ సెల్‌లో విధులు నిర్వర్తిస్తున్న టి.త్రినాథ్‌కు విశాఖపట్నం అదే విభాగానికి బదిలీ కాగా, సీసీఎస్ డీఎస్పీ ఏఎస్ చక్రవర్తికి శ్రీకాకుళం సీసీఎస్‌కు బదిలీ అయ్యింది. ఈయన స్థానంలో విశాఖపట్నం గ్రామీణ మహిళా స్టేషన్ డీఎస్పీ జె.పాపరావు వస్తున్నారు. అయితే త్రినాథ్ స్థానంలో ఎవర్నీ నియమించలేదు. విజయనగరం మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ కె.కుమారస్వామిని విశాఖపట్నం మహిళా గ్రామీణ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈయన స్థానంలో ఎవరినీ నియమించలేదు.

ముదపాక గ్రామ సభ విజయవంతం

వీఎంఆర్డీఏ కమిషనర్ బసంత్ కుమార్


గ్రామ సభలో మాట్లాడుతున్న కమిషనర్ బసంత్ కుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ నగర పరిధిలోని అర్హులైన వారికి ఇళ్ళు నిర్మిచేందుకు పెందుర్తి మండలం ముదపాకలో వీఎంఆర్డీఏ కమిషనర్ బసం త్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ముదపాక లో 500 ఎకరాలను పూలింగ్ ద్వారా సమీకరించనున్నామని, రైతులు వారి అంగీకారాన్ని ఇచ్చేందుకు ముందుకు రావాలని వీఎంఆర్డీఏ కమిషనర్ బసంత్ కుమార్ కోరారు. ఈ నెల 27 వరకు అభ్యంతరాలను, అంగీకా రాలను స్వీకరిస్తామని, సందేహాలున్నవారు రెవెన్యూ, వీఎంఆర్డీఏ అధికారులను సంప్రదించాలన్నారు. అభ్యంతరాలను ఫారం-2 ద్వారా రాత పూర్వకంగా తెలియజేయాలని తెలిపారు. సమీకరించిన భూమిని గృహ నిర్మాణాలకు అభివృద్ధి చేసి అందిస్తామని అన్నారు. కమిషనర్ బసంత్ కుమార్ పిలుపు మేరకు సుమారు 300 ఎకరాలకు రైతులు తమ సమ్మతిని తెలియజే శారు. సమ్మతి నిచ్చిన వారిలో 140 మంది ఆక్రమణ దారులు ఉండగా , 136 మండి అసైన్డ్ రైతులు ఉన్నారు .ఈ గ్రామ సభలో ఎస్టేట్ అధికారి మురళి, విశాఖ రెవెన్యూ డివిసనల్ అధికారి తేజ్ భరత్ , చీఫ్ అర్బన్ ప్లానర్ భవాని శంకర్, వీఎంఆర్డీఏ తహసీల్దార్ ప్రసాద్ పెందుర్తి తహసీల్దార్, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు .

రూ.26 లక్షలతో బుద్ధా స్క్వేర్ పార్క్ ఏర్పాటు


ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : బుద్ధా స్క్వేర్ పార్క్ ఆహ్లాదానికి, ఆధ్యా త్మికతల మేళవింపుగా జిల్లా కలెక్టర్, జివియంసి ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్ పేర్కో న్నారు. జివియంసి ప్రాంగణంలో రూ.26 లక్షలతో బుద్దుని విగ్రహం, పార్కును ఆయన ప్రారం భించారు. అధికారులు, సిబ్బంది, కార్యాలయ సందర్శకులు వినియోగించుకోవాలని అభిలషించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను జివియంసి కమిషనర్ హరినారాయణన్ సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్లు జి.వి.వి.యస్ మూర్తి, విజయ్ మనోహర్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, డిసిఆర్ సోమన్నారాయణ, సిసిపి విద్యుల్లత, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, యస్.ఇ వేణుగోపాల్ ఇఇలు, డి.ఇలు తదితరులు పాల్గొన్నారు.

గిరిభూమి వేగం పెంచాలి

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : గిరిజనులకు అటవీహక్కుల చట్టం కింద ఇచ్చిన భూముల వివరాలను "గిరిభూమి" పోర్టల్‌లో నమోదుచేసే ప్రక్రియకు సహకరించాలని ఉపకలెక్టరు టీఎస్ చేతన్ ఆదేశించారు. శనివారం సబ్‌కలెక్టరు కార్యాలయంలో ఉపప్రణాళిక ప్రాంతంలో తహసీల్దార్లుతో సమావేశాన్ని నిర్వహించారు. ఉపప్రణాళిక ప్రాంతంలోని ఎనిమిది మం డలాల్లో 40వేల ఎకరాల్లో అటవీభూములకు పట్టాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈభూముల యజమానులను గుర్తించి వారి వద్ద ఉన్న దస్త్రాల నకళ్లను ఐటీడీఏ కార్యాలయానికి అందించాలని ఆదేశించారు. పట్టా నకలు, ఛాయాచిత్రాలు, భూమికి సంబంధించి ఇచ్చిన రేఖాచిత్రం, ఆధార్ కార్డు నకలు అందించాలన్నారు. దీనిపై సత్వరం స్పందించాలని కోరారు. జాప్యం జరిగితే.. గిరిభూమి నమోదు మరింత జాప్యం అవుతుందని, దీన్ని నివారించేందుకు అందరూ సహకరించాలని సబ్‌కలెక్టరు చేతన్ అన్నారు.

పశు వైద్యశాలలకు సొంత భవనాలు

బొబ్బిలి,న్యూస్‌లీడర్ మండలంలోని పారాది, కారాడ గ్రామీణ పశువైద్య కేంద్రాలకు సొంత భవనాలు నిర్మిస్తున్నారు. ఒక్కో భవనానికి రూ. 27లక్షలు చొప్పున మంజూరుచేసారు. రెండు నెలల క్రితం పనులు ప్రారంభించారు. ఇన్నాళ్లు పక్కా భవనం లేక శిథిల గదుల్లో చాలా ఏళ్లుకేంద్రాలను నిర్వహించారు. భవనం కూలే పరిస్థితికి రావడంతో సిబ్బంది చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మార్చి నెలలోగా ఈ పనులు పూర్తయ్యేలాచర్యలు తీసుకుంటున్నట్లు పిరిడి పశువైద్యాధికారి అనిత తెలిపారు.

తెరుచుకున్న మీ సేవ కేంద్రాలు

బాడంగి, న్యూస్‌లీడర్ మండలంలోని మీ సేవా కేంద్రాలు తెరచుకున్నాయి. తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఈనెల 17నుంచి సమ్మెకువెళ్లిన నిర్వాహకులు ప్రభుత్వం హామీమేరకు సమ్మె విరమించారు. దీంతో ప్రజలు తమ అవసరాలకు వీటి దగ్గరకు వెళ్లిధరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు ప్రభుత్వం ఇచ్చినహామీలతో నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

సిరిసిరిమువ్వ బ్రోచర్ ఆవిష్కరణ


సిరిసిరిమువ్వ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్, విశాఖ ట్రావెల్, టూరిజం ఫౌండేషన్ వారి నిర్వాహణలో నూతన సంవత్సరంలో ప్రారంభమయిన టీవీ, టూరిజం ఛానెల్ వారి ప్రతిష్ఠాత్మక సిరిసిరిమువ్వ చిన్నారుల టాక్‌షో బ్రోచర్ ఆవిష్క రణ కార్యక్రమం ముఖ్యఅతిథి ప్రముఖ ఛాయగ్రహకులు మరియు కళ్ళు సినిమా దర్శకుడు ఎం.వి.రఘు, సీనియర్ నటుడు బి.వి.ఆర్.మూర్తి, సంస్థ అధినేత, దర్శకుడు ఆర్.మణిభూషణ్ ఆధ్వర్యంలో సంస్థ కార్యాల యంలో బ్రోచర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా ఎం.వి.రఘు మాట్లా డుతూ చిన్నారుల్లో అట్టడుగున దాగివున్న ప్రతిభని వెలికితీసి ప్రపంచానికి పరిచయం చేయడంలో టవీ టూరిజం ఛానెల్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, వారిలోని కళాతృష్ణను ప్రోత్సహించే విధంగా – వారి ప్రదర్శనకు ఇదో సరికొత్త వేదికని, ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే విభిన్న కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిందని, ఔత్సాహిక చిన్నారులు వారి ప్రతిభను ఈ ఛానెల్ ద్వారా చూపించవచ్చని మరింత సమాచారానికి 9848 418582 నెంబరు ద్వారా పొందవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సంస్థ సభ్యులు నీరజ, గుణాదిత్య, సీతారామస్వామి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన


ఇంజనీర్ విష్ణుమూర్తితో మాట్లాడుతున్న జమ్మాన ప్రసన్నకుమార్

పార్వతీపురం ,న్యూస్ లీడర్: పార్వతిపురం పట్టణానికి చెందిన కొత్త బెలగాం రైల్వే క్రాసింగ్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణానికి డిసెంబర్ నెలలో వైకాపా పార్టీ మరియు ప్రజలు భాగస్వామ్యంతో సంతకాల సేకరణ చేయడం జరిగింది, దీనిని రైల్వే అధికారులకు అందజేయగా శనివారం నాడు రైల్వే ఉన్నత అధికారి సీనియర్ డివిజనల్ ఇంజనీర్ విష్ణుమూర్తిని రైల్వే డివిజన్ కార్యాలయంలో వైకాపా నాయకులు జమ్మాన ప్రసన్న కుమార్ కొంత మంది కౌన్సిలర్స్ తో కలిసి రైల్వే గేటు వలన ప్రజలు పడుతున్న బాధ లను వివరించారు. ఈ విషయంలో రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జమ్మాన ప్రసన్నకుమార్ తెలియపరిచారు. త్వరలోనే రైల్వే అధికారులు స్థల పరిశీలన చేస్తామని తెలియజేశారు ఈ సంతకాల సేకరణలో సహకరించిన కౌన్సిలర్స్ గొల్లు వెంకట్రావు. భాస్కర్ .గౌరీశ్వరి. సంఘం రెడ్డి లక్ష్మి. పార్వతి దొడ్డి బాలకృష్ణ. మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవ కుమార్ అలాగే బాల గొడవకు చెందిన గ్రామస్తులు కూడా సహకరించారు.

ఏపీ సేవా డైరీ ఆవిష్కరించిన మంత్రి గంటా


డైరీ ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా, ఎమ్మెల్యే బండారు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ :దేశంలో సమాచారరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడానికి కృషిచేస్తున్న ఏపి సేవ సంస్థను మంత్రి గంటా శ్రీనివాసరావు అభినందించారు.నగరంలో ఒక ప్రైవేట్ హొటల్లో జరిగిన ఏపి సేవా డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యాతిధిగా హాజరయ్యారు.విశిష్ట అతిదులుగా ఎమెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి,కె. అప్పలనాయుడు,వాజీ కమ్యూనికేషన్ మేనేజింగ్ డైరక్టర్ జి.శ్రీనివాసరావులు హాజరయ్యారు.వారితో పాటుగా ఏపి హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ ఎన్.ఈశ్వర రావు,లోకల్ గవర్మెంట్ ఛాంబర్ జాతీయ అద్యక్ష్యులు మామిడి అప్పలనాయుడులు హాజరయ్యారు.కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనికేషన్ ఉద్యోగ సంక్షేమ సంఘం అద్యక్ష్యులు ఎస్.పరమేశ్వరరావు అధ్యక్షత వహించారు.డైరీ ఆవిష్కరణ అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాచార రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చేందుకు పాటుపడుతున్న ఏపి సేవా ప్రతినిధులు ఎంతైనా అభినందనీయులని అన్నారు.వాజీ కమ్యూనికేషన్స్ ఎండి మాట్లాడుతూ నిరంతరం అత్యాధునికతను ప్రపంచానికి పరిచయం చేస్తూ ప్రజల్లో నూతన చైతన్యం నింపుతున్న సమాచారరంగం ఉద్యోగుల శ్రమ అనిర్వచనీయమని అన్నారు.ఇప్పటికే ప్రజల్లో అత్యాధునిక పరిజ్ఞానంపై పరిపూర్ణ అవగాహన కలుగుతుందని,దాన్ని మరింత అభివృద్ధి చేసే సత్తా కేవలం కమ్యూనికేషన్ రంగానికే ఉందన్నారు.అలాగే ప్రభుత్వ కార్యకలాపాలు కూడా వేగవంతమై సంక్షేమ ఫలాలను నిబద్ధతతో ప్రజలకు చేరవేసేందుకు దోహదపడుతుందన్నారు.కార్యక్రమంలో ఏపి సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'జిలారా' వెండి ఆభరణాలకు సరికొత్త నిర్వచనం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ :జువెల్ వన్ షోరూం వారు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిలలో విస్తరించి ఉన్న తమ పదిహేను షోరూంలలో 'జిలారా' వెండి ఆభరణాల ప్రదర్శనను ఆవిష్కరించారు. జీవితం అందించే ఉత్తమ అవకాశాలు అనుభ వించుటకు మనిషి వెండి స్పూన్ తోనే జన్మించాల్సిన అవసరం లేదు. అందు కోసమే అందరికోసం జువెల్ వన్ సమర్పిస్తుంది "జిలారా" పేరిట వెండి ఆభరణాలకు సరికొత్త నిర్వచనం. ఈ కలెక్షలోని ప్రతి వస్తువు కూడ ఒక కళాత్మకంగా ఉత్తమ నైపుణ్యత, సృజనాత్మకత కలిగి పనితనంను ప్రతిబింబిస్తూ ఆకట్టుకుంటాయని జువల్ వన్ ప్రతినిధి ఈ సందర్భంగా వివ రించారు. నవ తరం వెండి ఆభరణాలు పట్ల మక్కువ చూపుతున్నట్లు అందుకు అవి రోజువారీ వాడకంనకు సులభంగాను, అందు బాటులో వుండటం కారణమని చెప్పారు.ఈ జిలారా ప్రదర్శనలో అద్భుతమైన ఉంగరాలు, సొగసైన నెక్లీసు సెట్లు, మిరిమిట్లు గొలిపే చెవి రింగులు, మనోహరమైన చైనులు (గొలుసులు) మరియు ఆధునిక పోకడలతో వేలాడే ఆభరణాలు (పెండేంట్లు) అన్నీ కూడ ఆధునికత మరియు సాంప్రదాయత మేళవింపుతో వార్డ్ రోబ్‌లకు అనువుగా ఉంచారు.ఈ ప్రదర్శనలోని కలెక్షన్స్ లో ఉత్తమమైన తక్కువ బరువు కలిగిన ఆభరణాలు కూడ ఉన్నాయి. ఇందు కోసం దేశం నలుమూలలోని అత్యంత నైపుణ్యత కలిగిన నిపుణులు ఎందట్లో తమ వంతు కృషిని అందించారు. ప్రపంచంలో అతి గొప్ప ఆభరణాల తయారీ సంస్థలలో ఒకటైన మా మాతృ సంస్థ ఎమరాల్డ్ వారి సహకారంతోనే జిలారా ఏర్పాటైన దని ఇందులోని అత్యంత ప్రత్యేకత కలిగిన సేకరణలు (కలెక్షన్స్) ప్రతి ఒక్కరు సగర్వంగా ధరిస్తారని, తీసుకు వెళతారని నిర్వాహకులు తమ అభిప్రాయం వ్యక్తీకరించారు. చాలామంది ప్రజలు ప్రతిరోజు వెండి ఆభరణాలు ధరిస్తున్నారని, వారికి నెంబరు వన్ ఎంపికను అందించటం తమ లక్ష్యమని వారు ఈ సందర్భంగా చెప్పారు.

రెడ్‌క్రాస్ సంస్థకు వీఎంఆర్డీఏ రూ.10 లక్షల విరాళం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ రెడ్ క్రాస్ సంస్థకు వీఎంఆర్డీఏ ద్వారా రూ. 10 లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో వీఎంఆర్డీఏ కమిషనర్ బసంత్ కుమార్ రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్‌కు తన చాంబర్ లో అంద జేశారు . ఈ నెల 9న ఆంధ్ర యూనివర్సిటి కన్వొకేషన్ హాల్ నందు రెడ్ క్రాస్ నిర్వహించిన అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్ ఈ.ఎస్.ఎల్ నరసింహన్ మాట్లా డుతూ వీఎంఆర్డీఏ నుండి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయాన్ని చేయాలని కోరారు. గవర్నర్ గారి పి లుపు మేరకు అదే కార్యక్రమం లోనున్న బసంత్ కుమార్ స్పందిస్తూ వీఎంఆర్డీఏ నుండి రూ.10లక్షలు విరాళంగా అందజేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రూ. 10 లక్షలను గ్రీనరీ అభివృద్ధి, వృద్ధాశ్రమం నిర్వహణకు, ఇతర సేవ కార్యక్రమాలకు వినిఉయోగించే ఉద్దేశ్యం తో చెక్కును అందజేశారు.

ఉపాధి నైపుణ్యాలకు సహకారం

సాలూరు, న్యూస్‌లీడర్ గిరిశిఖర గ్రామాల్లో యువతీ యువకుల నైపుణ్యాభివృద్ధికి సహకరిస్తామని గ్రామీణ ఎస్సై గణేష్ అన్నారు. మండలంలోని కొఠియా గ్రామాల్లో పర్యటించారు. పగులుచెన్నెరు, పట్టుచెన్నెరు, డోటి యంబ, ముడకారు గ్రామాల్లో వివిధ అంశాలపైసర్వే చేస్తున్నారు. వారి ఉపా ధి అవకాశాలు,వంటివి పరిశీలించారు.

అధిక సంఖ్యలో యువతి యువ కులు పదో తరగతి చదవకుండా మానవేసినవారిని గుర్తించారు. ఈమేరకు వీరికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని గుర్తించారు.

ఆదరణ లబ్దిదారుల ఆందోళన

పాచిపెంట, న్యూస్‌లీడర్ ఆదరణ పథకం అమల్లో భాగంగా లబ్దిదారులకు పరికరాల పంపిణీలో జాప్యంతో పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయం పరిపాలన అధికారి జి.రామారావును కలసి తమగోడు వెల్లబుచ్చారు. మండలంలో చేతివృత్తులతో జీవనం సాగిస్తున్న రజక, వడ్రంగి, దర్జీ, నాయూబ్రాహ్మణ కులాలకు చెందిన 203 మంది లబ్దిదారులకు ఆదరణ పథకం మంజూరైనట్లు అధికారులు తెలిపారుని వివరించారు.పరికరాల కోసం పలుమార్లు కార్యాలయాలచుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవటంలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పరికాలను ఇప్పించాలనికోరారు.

డ్రైవర్, కండక్టర్, శ్రామిక్ ఉద్యోగాలకు ధ్రువపత్రాల పరిశీలన

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం రీజియన్లో కారుణ్య నియామకాలు ఉద్యోగం చేస్తూ మృతి చెందిన వారి పిల్లలకు డ్రైవర్, కండక్టర్, శ్రామిక్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది. శనివారం హాజరుకాని వారు సోమవారం ఉదయం 10.30 గంటలకు రీజనల్ మేనేజర్ విశాఖపట్నం వారి కార్యాలయాలకు హాజరు కావాల్సిందిగా తెలిపారు.

యధేచ్ఛగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణ



- పట్టించుకోని పురపాలక అధికారులు
- చోద్యం చూస్తున్న పోలీసులు



విజయనగరం,న్యూస్‌లీడర్: భలే మంచి చౌక భేరం..ఆలశించిన ఆశా భంగమే...అందరికీ ఇదొక సదవకాశమే.చిరు వ్యాపారం చేసేవారికి ఇదొక సువర్ణావకాశం.ఈ వ్యాపారాలకు ఎలాంటి అనుమతులూ అక్కరలేదు. ఎక్కడ చేసుకోవాలా అని ఆలోచిస్తున్నారా.? లక్షల్లో డిపాజిట్లు కట్టుకుని, వేలల్లో నెలవారీ అద్దె చెల్లించుకోలేకపోతున్నారా.? రండి...ముందుకు పదండి జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణంలోని ప్రధాన రహదారులకిరువైపులా నిర్మించిన ఫుట్‌పాత్(పాదచారుల రహదారి)లు ఉన్నాయి. పురపాలకవర్గం గూర్చి పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పోలీసుల గూర్చిన భయం అక్కర్లేదు. పురపాలక సంఘ అధికారులు పట్టించుకోరూ, పోలీసులు జోలికి రారు.అడపా దడపా అక్కడా,ఇక్కడా అలా..అలా కొద్ది మందికి చేతులు తడిపితే చాలు. హ్యాపీగా వ్యాపారం చేసుకోవచ్చు.మరి ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేసుకుంటే పాదచారుల పరిస్థితేమిటనా మీ అనుమానం? ఆవిషయంలో కూడా మీరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. విజయనగరం ప్రజలా శాంతి కాముకలు.ఎవరేంచేసినా మాట్లాడరు. వారు చచ్చినట్లు ప్రధాన రహదారిపైనే నడచి వెళ్తారు.

గంటస్థంభం సాక్షిగా..

జిల్లా కేంద్రమైన విజయనగరం పట్టణంలో ఫుట్‌పాత్ కబ్జా యధేచ్ఛగా సాగుతోంది. ముఖ్యంగా చిరు వ్యాపారులు మొదలు పెద్ద వ్యాపారులు వరకూ ఎవరికివారు తమస్థాయిలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించి తమ వ్యాపారాలు జోరుగా చేసుకుంటున్నారు. ఇది వ్యాపారులకోసమా అన్నట్లు ఇటీవలే ఫుట్‌పాత్‌లను కూడా బహు సుందరంగా నిర్మించారు. రోడ్ల విస్తరణలో భాగంగా పట్టణంలోని రహదారులను విస్తరించారు. రహదారులకిరువైపులా ఫుట్‌పాత్‌లను నిర్మించారు. ఫుట్‌పాత్‌లపై ప్రత్యేకంగా టైల్స్‌కూడా వేసారు. వాస్తవానికి పట్టణంలో ఫుట్‌పాత్‌లు ఉండాలి వీటిపైనే జనం నడవాలి. రహదారిపై ఏ ఒక్కరూ కూడా కాలు పెట్టకూడదు. ప్రధాన కూడళ్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి(పాదచారుల వంతెన),సబ్ వే(భూ గర్భ రహదారి) నిర్మించాలి. విజయనగరంలో అలాంటివేంలేవు. అస్సలు అలాంటివి ఉంటాయన్న విషయం బహుశా అధికారులకే తెలియకపోవచ్చు. ఈ కారణంగానే పట్టణంలో ఇంతవరకూ ఒక్క ఫుట్ ఓవర్ బ్రిడ్జి కానీ, సబ్ వే కానీ నిర్మించలేదు. ఇటీవల కాలంలో అనుకోకుండా ఫుట్ పాత్‌లను నిర్మించారు. ఇంకేముంది పాదచారుల సమస్య తీరిందని అందరూ భావించారు. ఇలా నిర్మించారో లేదో వ్యాపారులు ఆక్రమించారు. బడా వ్యాపారులు తమ దుకాణం ముందు ఫుట్‌పాత్ తమస్థలంగానే భావించారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను ఫుట్‌పాత్‌ల మీదే చేసుకుంటున్నారు. పాపం జనం రోడ్డుమీదే నడుస్తున్నారు. ఇదేంటని పురపాలకసంఘం అధికారులు అడగడంలేదు. పోలీసులు పట్టించుకోవడం లేదు. పోలీసులైతే తప్పంతా పాదచారులదే అన్నట్లు వారిపై కలియబడుతున్నారు. అంతే తప్ప చిరు వ్యాపారులను ఏమీ అనడం లేదు. దీంతో ట్రాఫిక్ సమస్య విపరీతంగా పెరిగింది. ఎక్కడికక్కడ వాహనాలు, పాదచారులు ముందుకు కదలలేని దుస్థితి నెలకొంది. ఎవ్వరైనా ధైర్యం చేసి చిరువ్యాపారుల వద్దకు వెళ్లి ఇదేంటని అడిగితే అందరూ ఒక్కసారి మీద పడుతున్నారు. మేం బ్రతకాలి కదా అంటున్నారు. అంటే ఒకరు బతకాలంటే వెయ్యి మంది చనిపోలన్నమాట.మరి జనం ఎలా బ్రతుకుతారు. దీనికి సమాధానం లేదు. ఇలాగని ప్రపంచంలో ఏ చట్టం చెబుతోందో అర్ధం కాదు. పురపాలనకు ఒక ప్రత్యేక చట్టం ఉంది. పోలీసులకు అనేక చట్టాలున్నాయి. కానీ ఏ చట్టాలూ కూడా ఇక్కడ పనిచేయటంలేదు. అటు పురపాలక సంఘ అధికారులు, ఇటు పోలీసుల దృష్టిలో ప్రజలే గొర్రెలు. చిరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించినా అడిగే నాధుడే లేకుండా పోయాడు. వీరికోసమే ఫుట్‌పాత్‌లను నిర్మించినట్లు మాట్లాడుతున్నారు. బహుసా రేపో మాపో ఎవ్వరికి వారు చిరువ్యాపారులు తాము ఆక్రమించిన ఫుట్‌పాత్ స్థలానికి సంబందించిన హక్కు పత్రాలకోసం ధర్నాలు, నిరసన దీక్షలు చేపట్టినా ఆశ్చర్యపోనక్కరలేదు.వారికి రాజకీయపక్షాలు వంతపాడినా ఖంగు తినాల్సిన పనిలేదు.మున్సిపల్ యంత్రాంగం నిద్రపోతోందో, నిద్ర నటిస్తోందో భోదపడదు.

మున్సిపల్ రూటే వేరు

ఇలాంటి విషయాల్లో మున్సిపల్ యంత్రాంగం రూటే సపరేటు. వారిదంతా సీతయ్యపాలసీ. ఎవ్వరి మాట వినరు. వారు చెప్పిందే వేదం.వారుచూసిందే నిజం.పొరపాటున అలా జరుగుతోందండీ అంటే అయితే ఫిర్యాదు చేయండంటారు. చూస్తామంటారు అంతే.మహాప్రభో ఇదేమి పరిస్థితని నిలదీస్తే కాస్త కరుణిస్తారు. ఆ అవకాశం మనకే ఇస్తారు. అలా ఎవరైనా అక్రమిస్తే ఆ ఏరియాకు సంబంధించిన ఉద్యోగికి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ఇది కూడా జనమే చేయాలంటే ఎలా.?జీతాలు మాత్రం ఎవ్వరికీ చెప్పరు, ఎవరూ చెప్పరు అయినా సరే ఒకటో తేదీ అయ్యేసరికీ అందుకుంటారు. సిబ్బందికి జీతభత్యాలు జనం చెబితేనే గానీ వేయని పరిస్థితుంటే బాగుంటుందన్న అభిప్రాయం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దీనికితోడు ఇంతోటి దానికి రాష్ట్ర స్థాయిలో పురపాలన యాప్ ఒకటి దానికి ఏ సమస్య పెట్టినా ఇంతే సంగతులు చిత్తగించవలెను. మంగళగిరి పానకాల స్వామి నోట్లో ఎంత పానకం పోసినా ఒక్క గుటకలో లోనికిలాగేసినట్లు ఈ పురపాలన యాప్‌లో ఎన్నివేల ఫిర్యాదులు చేసినా స్పందన ఏ మాత్రం కానరాదు.పైగా చిటికేస్తే సమస్య పరిష్కారమంటూ ఊకదంపుడు ప్రచార ప్రకటనలతో ఆర్భాటం చేస్తుంటారు.కనీసం సంబంధిత ఉద్యోగులు, అధికారులు స్పందించి కుర్చీలను వదలి కాస్తంత పట్టణం పరిధిలో తిరిగితే ప్రజాసమస్యలు తెలుస్తాయి. ప్రజలు వచ్చి సమస్యలు నివేదించటం కాదు. సమస్యలను తెలుసుకుని పరిష్కరించే భాద్య త అధికారులకు ఉందన్న విషయాన్ని గుర్తించాలి. అలాగే పురపాలక శాఖ,పోలీసుశాఖ మద్య సమన్వయం ఉండాలి. ఈ రెండు శాఖల మద్య సమన్వయం లేకపోవడంతో ఇదే అదనుగా వ్యాపారులు ఫుట్‌పాత్‌లను సొంత స్థలాలుగా అనుభవిస్తున్నారు.ఇప్పటికైనా ఇరు శాఖల అధికారులు కూర్చుని ఒక కార్యాచరణ రూపొందించుకుని వ్యవహరిస్తే ప్రజలకు ఇక్కట్లు తప్పుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

సంచలన వార్తా పత్రిక
లీడర్

ఎందుకు పారేస్తాను నాన్నా

(మే 1944 లో చాసో రాసిన ప్రసిద్ధ కథానిక నుంచి ముగింపు భాగం)

1944 మేలో చాసో రాసిన కథకు పేరుకు 'ఎందుకు పారేస్తాను నాన్నా', ఇది మరొక లీడింగ్ శీర్షిక. చదువుల్లో మంచి మార్కులు వస్తున్న ఎనిమిదో తరగతి కొడుకును ఇకపై చదువులకు తాము తూగలేము అని చదువు మాన్పించి చుట్టలు కొనుక్కు రమ్మని తండ్రి కొంత డబ్బు ఇచ్చి పంపిస్తాడు. ఆ పిల్లవాడు, ఆ బడ్డీ షాపుకు వెళ్లకుండా, స్కూల్ ఎదుట నిలబడి ఉంటాడు. పరీక్ష పాస్ అయి, కొత్త సంవత్సరం చదువులకు స్కూల్ కు పోతున్న తన నేస్తాలయిన పిల్లలతో మాటా మంతీ కలిపి, కొత్త పుస్తకాలలో ఏం ఉన్నదీ తెలుసుకుం టూ ఉంటాడు. తాను స్కూల్‌కు రాలేనని, తండ్రి చదువులు మాన్పిస్తున్నాడని చెప్పలేక, అక్కడే గుడ్ల నీరు కుక్కుకుని నిలబడతాడు. ఎంతకీ రాని ఈ కొడుకు ఎక్కడికి పోయాడో అని వెతుక్కుంటూ వచ్చిన తండ్రికి స్కూల్ ముందర కనిపిస్తాడు కొడుకు. చదువులంటే వాడికి గల ఇష్టం, శ్రద్ధ గమనించిన తండ్రి, తాను చుట్టలు మానేస్తే, పిల్లవాడిని చదివించవచ్చు గదా, అని తలిచి, ఎలాగైనా స్కూల్‌కు వెళ్తాను అంటున్న వాడిని బుజ్జగిస్తూ అడుగుతాడు. ఇందాక చుట్టలకని ఇచ్చిన డబ్బులు ఉన్నాయా? అని. అప్పుడు కొడుకు జవాబు 'ఎందుకు పారేస్తాను నాన్నా?'. చాసో మార్కు ఈ ముగింపు చిత్రణ తెలియ చేస్తుంది, ఎందుకు చాసో కథకుడిగా అంత కీర్తి పొందాడో –



"ఓరి వెధవా! చుట్టలు తెమ్మంటే ఇక్కడ దిగమారావేం?" అన్నాడు.

"చూడు" అన్నాడు కృష్ణుడు

"ఏమిట్రా చూడ్డం?" అన్నాడు తండ్రి.

"పాపం కనపడదు"

"ఏమిటిరా నీ శ్రాద్ధం?"

"నా శ్రాద్ధమే!"

"ఏమిటిరా?"

"వాళ్ళంతా బడికెళ్ళారు"

అప్పుడు తండ్రికి కొడుకు మోహంలో విచార రేఖలన్నీ కనబడ్డాయి.

"వెర్రి నాగమ్మా అదిరా! అన్నాడు. కృష్ణుడికి ఆనకట్టలు తెగ్గొట్టుకుని దుఃఖం కొట్టుకొచ్చింది. వెక్కివెక్కి చుట్టుకుపోతూ ఏడుపు మొదలెట్టాడు. కొడుకు బాధంతా తండ్రికి భోధపడ్డాది. కొడుకు బాధంతా తండ్రి పడ్డాడు.

"చదువు మానిపించానని అంత బాధ పడుతున్నావా? బడి వరండాలు పట్టుకుని దేవుళ్ళాడుతున్నావా నాయినా పద ఇంటికి" అన్నాడు.

"నేన్రాను!" అని భూమి బద్దలై పోయినంత గట్టిగా అరిచాడు.

"ఏం చేస్తావురా?"

"గోడకేసి బుర్ర బద్దలు కొట్టుకుంటాను!" అని ఇంకా గట్టిగా అరిచాడు.అంతపనీ చేస్తాడేమోనని వెళ్ళి తండ్రి కౌగలించుకున్నాడు.

"పద నాయనా ఇంటికి!" అన్నాడు

"బడి నాది అని గట్టిగా కేకేశాడు.

"నీదేనురా బాబూ!"

"బడిలోకి తీసికెళ్ళు మరి"

"తల తాక్కట్టు పెట్టుకునేనా బళ్ళో వేస్తాను ఇంటికి పద"

"ఇప్పుడే వెయ్యి!"

"డబ్బు చూసి వేస్తాను"

"ఇంటికెళ్ళి లేదంటావు"

"అన్నురా!"

"ఐతే పుస్తకాలు ముందు కొను"

"వెర్రి నాయినా! వాటికి మాత్రం డబ్బొద్దూ?"

"ఒక్క పుస్తకం కొను"

"ఏ పుస్తకం కొనమన్నావు?"

"ఇంగ్లీషు పుస్తకం కొను!"

"కొందాం పద ఏడవకు నాయినా. నేను చచ్చిపోయినా ఏడవకు!" అన్నాడు తండ్రి. తండ్రి చెయ్యిని చంకలో పెట్టుకుని గిలగిల కొట్టుకుని ఏడుస్తూ బడిలో స్టోర్సుకి తోవ తీశాడు. తండ్రి దీర్ఘంగా ఆలోచించాడు. చుట్టలు మానేద్దామనుకున్నాడు. ఎంత మానుదామనుకున్నా మానలేకపోతున్నాడు. చుట్టలు మానేస్తే కృష్ణుడి జీతానికి సరిపోతుంది! ఇంకో విధముగా పాలుపోలేదు.

"ఇందాకా చుట్టల్కిచ్చిన డబ్బులున్నాయా పారేశావా?" అనడిగేడు కొడుకుని.

"ప....ప్పు....ప్పారీ లేదు జేబులో ఉన్నాయి. ఎందుకు పారేస్తాను నాన్నా?"

అన్నాడు కృష్ణుడు.

ప్రతి సోమవారం
రైటర్స్ అకాడమీ
వారం వారం విపుల సాహిత్య విహారం

నా కలం

ఎవరెన్ని
రాళ్ళేసిన
మాటల ముళ్ళేసిన
నా కలం కదజాతి ఖ్యాతి వెలుగుకే
తోడుగుంటుంది
ఎందుకంటే
పొగడ్తల తడితో
భుజాలపై ఐట్టేసుకుని మురిసిపోయేది కాదు నా కలం
చెమటచుక్కల తడితో
సమాజానికి పట్టిన తారతమ్య మలినాలను
కగిడే తడిబట్టే నా కలం

ఉరి వేసుకుంటారా

ఇంకెంత కాలం
కష్టాలు పడి పడి
రైతులు మాత్రమే ఉరి వేసుకోవాలి
ఆ రైతులు యోగక్షేమాల గూర్చి
మాట్లాడి మాట్లాడి
అలసిపోయిన
ఈ నాయకులు ఉరివేసుకోవడంలేదు
ఎందుకు
బహుశా తాడు కూడా దొరకనంత
కష్టంలోకి జారుకున్నారే
నేను తాడు ఇస్తాను
ఉరి వేసుకోండి నాయకులారా
పాపం వెళ్ళిపోయిన ఆ రైతుల యోగక్షేమాలు
అక్కడ ఎవరు చూస్తున్నారో ఏమో
త్వరగా వెళ్ళండి
వాళ్ళు కష్టపడితే అసలే మీరు చూడలేరు
అందుకే త్వరగా ఉరివేసుకోండి
తాళ్ళు నేనిస్తాను

–అభిరామ్
7981463065

వైవిధ్య రచయిత 'వేంపల్లి'
చాసో స్ఫూర్తి అవార్డ్ బహుకరణ



జిల్లా గ్రంథాలయం మొదటి అంతస్తులో చాసో సాహితీ వేదిక హాల్ లో, చాసో 104వ జయంతి నాడు, విజయనగరంలో ఇరవై నాలుగేళ్లుగా చాసో కుమార్తె చాగంటి తులసి నిర్వహణలో చాసో స్ఫూర్తి అవార్డ్ ప్రదాన సభ జరిగింది. ప్రముఖ యువ కథకుడు, కేంద్రసాహిత్య అకాడెమీ యువ పురస్కార గ్రహీత వేంపల్లి షరీఫ్ కి ఇరవై నాలుగో చాసో స్ఫూర్తి అవార్డ్ అందచేశారు. సభ రాష్ట్ర నాటక అకాడెమీ ఉపాధ్యక్షులు కందిమళ్ళ సాంబశివరావు అధ్యక్షతన జరిగింది.

తులసి, చాసో కథా పఠనం అనే పద్ధతిని గత సభల్లో పాటించాము అని, ఈ సారి నుంచి, కథకి ప్రత్యేకమైన ఫోకస్ ఉండాలని, కథానాటికగా ప్రదర్శన చేశాము అని చెప్పారు. లోగడ కూడా మరొక చాసో కథ కుంకుడాకు, కూడా తులసి గారి నాటీకీకరణ, నిర్మాణంలో ప్రదర్శించారు.

సభాధ్యక్షులు కందిమళ్ళ సాంబశివరావు తొలి పలుకుల్లో, చాసో కథల విశాల ప్రయోజనం, వాటి ప్రత్యేకమైన శైలి గురించి సాంబశివరావు వివరించారు. తులసి గారి నాటీకీకరణలో ఆ కథల్లో కొన్ని ఎలా నిలదొక్కుకున్నాయో వివరించారు. చాసో కథలను ఎందుకు చదవాలి అన్న అం శం పై పాత్రికేయురాలు రెహానా మాట్లాడుతూ, కథల్లో గల విశిష్టత, భిన్న వర్గాల జీవితపు సమస్యలను చెప్పేందుకు చాసో ఎంచుకున్న తీరు వల్ల కథలు పాఠకుల చేత చదివి స్తాయని పేర్కొన్నారు. చాసో కథలు చదవడం నేటి యువతరం కథకుల బాధ్యత, అలా చేయడం వలన, జీవితంలో కథను నాటి, చెప్పే నేర్పు చాసో దగ్గర నేర్చుకోవలసిన అవసరం ఉందని చెప్తూ, ఎందుకు పారేస్తాను నాన్నా, వంటి కథను, స్త్రీ పరమైన సమస్యలను చిత్రించిన ఏలూరెళ్ళాలి , లేడీ కరుణాకరం వంటి కథలను ఉదహరించింది.

గౌరీ కృపానందన్ తమిళం లోనికి అనువాదం చేసిన చాసో కథలను, తమిళ నవలా కారులు దివాకర్ ఆవిష్కరించారు. తమిళ కథా రచయిత, జయకాంతన్ కథలు కూడా చాసో శైలి లోనే ఉంటాయని తెలిపారు. సాహిత్య అకాడెమీ, చాసో తమిళ అనువాద కథల ప్రచురణ చేయడం, దక్షిణ భారత సాహిత్య అనువాద ఆదాన ప్రదానం వేగవంతం కావడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. షరీఫ్ కథల పై జి.ఎస్.చలం మాట్లాడుతూ, మైనారిటీ సామాన్య జీవనాల బలమైన పరిచయం వీరి కథల ద్వారా జరిగిందని, బాల్యం ఇతివృత్తంగా, చాసో వలె, మంచి కథలు చెప్పిన పోలిక షరీఫ్‌కి తగినదని చెప్తూ, కథల్లో గల భిన్నమైన సామాజిక సమస్యల పై, రాసే సాహసంతో పాటే, షరీఫ్‌కి గల సామరస్య రచనా ధోరణిని కొన్ని కథలను చెప్తూ వివరించారు. ఆకు పచ్చ ముగ్గు, టోపీ జబ్బార్ వంటి కథల్లో గల ఆత్మ గౌరవ ప్రతిపాదన వివరించారు. 'జుమ్మా' కథలో గల సహజమైన హింసా వ్యతిరేకత ఎలా మతాలకు అతీతంగా పని చేస్తుందో పరిశీలన చేశారు.

పురస్కార ప్రదానం చేసిన చాసో స్ఫూర్తి ట్రస్ట్ కి రచయిత షరీఫ్ తన స్పందనలో కృతజ్ఞతలు తెలుపుతూ ఒక సామాజిక చైతన్య సారవంత భూమికకి చాసో మారుపేరు, వారి స్ఫూర్తిలో పొందిన ఈ పురస్కారం ప్రత్యేకమైనదిగా భావిస్తాను, తన రచనల్లో వారిని ప్రేరణగా స్వీకరిస్తాను అని చెప్పారు.

చీకటి దివాకర్ స్వాగతం / వందనసమర్పణతో ముగిసిన సభలో, సభా ప్రారంభంలో చాసో కథ వజ్రహస్తం, తులసి గారి ఏక పాత్రాభినయ నాటీకీకరణకు, వర్ధమాన రచయిత భైరవభట్ల విజయాదిత్య, నటనా ప్రదర్శనగా అందించారు. విజయనగరం, సమీప ముఖ్య నగరాలకు చెందిన ప్రముఖ రచయితలు, కవులు, సాంస్కృతిక రంగాల కళాకారులు పెద్ద సంఖ్యలో సభలో పాల్గొన్నారు.

అసాధారణ సాహితీమూర్తి ఇనాక్

ఆరున్నర దశాబ్దాలుగా సాహిత్యరంగంలో అలుపెరుగకుండా నిరంతరం రచనావ్యాసంగంలో మునిగి తేలడం ఆషామాషీ విషయమేమీ కాదు. పైగా ఊపిరిసలపని పనిలో తీరికలేకుండా ఒక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడిగా ఉంటూ కూడా సాహితీ సేద్యం చేయడం అసాధారణమే. ఆ అసాధారణ సాహితీమూర్తే 'జ్ఞానపీఠ మూర్తి దేవి' పురస్కార విజేత కొలకలూరి ఇనాక్. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుల జాబితాలో ఆయన ఇటీవల స్థానం పొందారు. ఒకవైపు ఆర్థిక ఇబ్బందులు, మరోవైపు కుల వివక్షల మధ్య సాగిన ఇనాక్ ఎనభై ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో మలుపులు, మరెన్నో మైలురాళ్లు. కొన్ని పోరాట స్ఫూర్తిని రాజేస్తాయి, మరికొన్ని ఆత్మస్థైర్యాన్ని కలిగించే ఆశాదీపాలవుతాయి. గుంటూరు జిల్లాలోని వేజెండ్ల అనే గ్రామంలో రామయ్య, వీరమ్మ అనే పేద దంపతులకు 1939 జూలై 1న జన్మించారు. దళిత కుటుంబంలో పుట్టినందుకు కుల వివక్షకు, పేద కుటుంబానికి చెందినవాడైనందుకు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ కష్టాల నావకు ఎదురీది, 1959లో ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి బి.ఏ. ఆనర్స్ పట్టా అందుకున్నారు. కాలేజీ రోజుల్లో వరుసగా మూడేళ్లు కథానిక, కవిత, నాటకాలకు ప్రథమ బహుమతి స్వీకరించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నుండి డాక్టరేటు పొందారు. ఈ రెండు విశ్వవిద్యాల యాల్లోనూ ఆయన ఉద్యోగబాధ్యతలు కూడా నిర్వర్తించడం విశేషం. డిగ్రీ పట్టా అందించిన ఆంధ్రా విశ్వవిద్యాలయ అధ్యాపకుడిగా ఉద్యోగ జీవితాన్ని ఆయన ఆరంభించారు.

బాల రచయితలను ప్రోత్సహిద్దాం




మొగ్గలాంటి విద్యార్థులను వారి స్వీయ రచనలు, సేకరించిన రచనలు, విద్యావికాస కార్యక్రమాలకు సంబంధించి ఉపాధ్యాయ మార్గదర్శకత్వంలో విరబూసిన పువ్వులవలె వికసింపజేయాలి."ప్రస్తుత పరిస్థితులలో బాల సాహిత్య సృజనకారులు, బాలలు, ఉపాధ్యా యులు, సమాజం, ప్రభుత్వాలు, వివిధ స్వ చ్ఛంధ సంస్థలపై మాటలను ఆచరించి బాలల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఎంతో వుంది.

బాల సాహిత్యం నిర్వచణం పరిధి

"బాలల కోసం, వారి స్థాయికి అనుగుణమైన, వారి నిత్య జీవిత అంశాలతో పాటు ప్రతిభను పెంచి, అభ్యసనమును సైతం తోడ్పడే అంశాలు బాలల రచనలు బాల సాహిత్యాన్ని సృష్టించే పెద్దల రచనలంతా కలిసి బాల సాహిత్యమే అవుతుంది. అంటే దీనికి కేంద్రం బాలల జీవితం బాల్య జీవితం." దీని పరిధిని ఆలోచించినప్పుడు విద్యార్థి తన పరిసరాలు, స్వీయ అనుభవాలు, అనుభూతులు చిన్ని చిన్ని మాటలలో రాయడంతో పాటు పాఠశాలలో ఉపాధ్యాయులు తమ పాఠ్య బోధనకు అనుబంధంగా సందర్భో చితంగా ఉన్ముఖీకరణ కోసం కొంత సాహి త్యాన్ని సృష్టించవలసి వుంటుంది. ప్రభుత్వ పరంగా పాఠ్య పుస్తకాల నిర్మాణంలో బాల సాహిత్య రచయితల సలహా ప్రకారం పాఠా లు, గేయాలు, కథలు, సంభాషణలు రూపొం దించవలసి వుంటుంది. మరో అడుగు ముం దుకు వేసి ప్రభుత్వం వివిధ స్థాయిలలో బాల సాహిత్యం గూర్చిన కార్యకలాపాలు నిర్వహించవలసిన అవసరం ఎంతైనా వుంది.

బాల సాహిత్య రచయితలు "బాలల జీవితం సమాజం సవాళ్ళను" ప్రాతిపదికగా చేసుకొని రచనలు చేసినప్పుడే దీని లక్ష్యం నెరవేరుతుంది. బాల సాహిత్యం పాత్ర కేవలం పాఠశాలలోనే గాక వివిధ అనియత కేంద్రాలు, అనాథాశ్రమాలు, శిక్షణా సంస్థలు ఇండ్లల్లో అంతటా కొనసాగాల్సిన సామాజిక బాధ్యత గలది. దీనికి నిర్దేశిత లక్ష్యాలు. ఆ లక్ష్యాలను ప్రస్ఫుటించే లక్షణాలు, లక్ష్యాలు, లక్షణాలను బాలల్లో వివిధ దశలలో నిబిడీకృతం చేయడానికి తీసుకోవలిసిన చర్యలు అర్థవంతంగా ఉన్నప్పుడే బాలల మూర్తిమత్వ వికాసానికి బాలసాహిత్యం దోహదపడుతుంది. అవి స్వీయ అనుభూతి చెందేలా వుండాలి. అంటే స్వీయ అనుభవాలు రచనకు ఉపయోగపడుతాయి. గేయాలు, సంభాషణలు, కథలు, చిత్ర కథలు, చిన్ని చిన్ని మాటలతో కూడిన వాక్యాలు, పెద్దలు, పిల్లల గూర్చి రాసిన పద్యాలు వేమన, సుమతి శతకంలోని పద్యాలు, నైతిక అంశాలు, కుటుంబబంధాలు, ధర్మాలు, మానవ సంబంధాలు, సాహసగాథలు, విజయ గాథలు, పరిసరాలు, పర్యావరణము వంటి అంశాలు మెండుగా వుండాలి. అవన్నీ బాలల స్థాయికి, వారి ఆలోచనా సరళికి దగ్గరగా అనుగుణంగా వుండాలి. స్వీయ రచనలు, సేకరించినవి. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో రూపుదిద్దుకున్నవి. బాల సాహిత్యం కథలు పిల్లల స్థాయికి దిగి అవగాహన అయ్యేవిధంగా రాసినదంతా బాలసాహిత్యమే అవుతాయి. స్ఫూర్తి కలిగించే అంశాలు, జ్ఞాన పరిధిని విస్తృతంచేసి అంశాలు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచి దేశభక్తిని అలవరిచేవి ప్రధానంగా చెప్పాలి. ఈ లక్షణాలతో కూడిన సాహిత్యం ద్వారా బాలలకు సంబంధించి ఏయే లక్ష్యాలు సాధించవచ్చో ఒకసారి పరిశీలిస్తే. విద్యార్థులలో దాగి వున్న సృజనాత్మకతను బయటికి తీస్తుంది. నిత్య పాఠ్యాంశాల అభ్యసనం. అభ్యాసములతో ప్రేరణ కలిగించి సులభ అవగాహనకు తోడ్పడుతుంది.



వేటూరి వైభవం

గోవుల్లు తెల్లనా...

కళాతపస్వి విశ్వానాథ్ తాసిన సప్తపది చిత్రంలో కులమత భేదాలు మనుషులను ఎలా దూరం చేసాయో తెలిపే సందర్భంలో వేటూరి రాసిన పాట ఇది.

కులమతభేదాలంటే ఏమాత్రం తెలియని ఓ చిన్న కుర్రాడు తన మనసులో మొలిచిన కొన్ని ప్రశ్నలను తన తండ్రిని అడుగుతాడు. సమాధానం తెలిసిన తండ్రి అది కొడుకుకి సులువుగా అర్థమయ్యేలా చెప్పాలి. ఇదే ప్రశ్న ఓ పెద్ద కులపు ఇంటిలో పుట్టదు. ఎందుకంటే, విభేదం చూపించేవాడికి ఇది తెలియదు కనుక. అవ మానం అనుభవించినవాడికే ఆ బాధ తెలుస్తుంది. అం దుకే, ఈ ప్రశ్న ఓ పశువుల కాపరి ఇంట్లో పుట్టింది.

ఓ రోజు అతడి కొడుకు ఇలా అడిగాడు. గోవులు తెల్లన గోపయ్య నల్లన.. గోధూళి ఎర్రన ఎందు వలన?"ఇన్ని రకాల రంగులు ఈ ప్రపంచంలో ఎందు కున్నాయి?" ఆ ఆ కుర్రాడి ప్రశ్న. దానికి పాట రూప మిచ్చారు "వేటూరి". ఆయన ఆలోచనల్లోకి వెళితే గోవులు, గోపాలుడు, గోధూళి ఎప్పుడూ కలిసుంటా యి. అలాంటప్పుడు అన్నీ ఒకేలా ఎందుకు సృష్టించేబ డలేదు? ఈ రంగుల (కులాలు) తేడాలేంటి? అనేది ప్రశ దీనికి కథతో కూడా సంబంధం ఉంది. మనుషులందరు ఒకే సమాజంలో బ్రతుకుతున్నప్పటికీ ఈ వర్ణ వర్గ విభేదాలెందుకు? అందరూ ఒక్కటిగా ఎందుకు ఉండలేరు? అనే ఆలోచననూ చెప్పడం జరిగింది.

తెల్లావు కడుపులో కర్రాలుండవా?కర్రావు కడు పునా ఎర్రావు పుట్టదా? తెల్లావు (తెలుపు), కర్రావు (నలుపు), ఎర్రావు (ఎరుపు). ఇక్కడ రంగులను ఎందు కు ప్రస్తావించారంటే నిజానికి ఇక్కడ ప్రస్తావించింది రంగులను కాదు. కులాలను. ఈ సినిమా ముఖ్య ఉద్దే శ్యం జవర్ణసంకరం" అని దూషించే అజ్ఞానపు సమా జానికి మనుషులంతా ఒకటేనన్న సత్యాన్నీ తెలపడం. వేర్వేరు కులాలకు చెందిన మనుషులు వివాహం చేసుకోవడం తప్పని చెప్పే సమాజానికి చెప్పిన సమా ధానమే పై రెండు వాక్యాలు. అందుకే, కులాలను ఉద్దే శించి రంగులను వాడుకొని చెప్పడం జరిగింది. ఈ ప్రశ్న గోపాలుడి ఇంట్లో పుట్టింది కనుక గోవులను ప్రస్తావిస్తూ చెప్పడం జరిగింది. గోపయ్య అదున్నా, గోపెమ్మ ఈదున్నా..గోధూళి కుంకుమై గోపెమ్మ కంటదా?అనడానికి, తిరిగి పాడుకోవడానికి ఎంతో సుల భంగా ఉన్న ఈ రెండు వాక్యాల భావాన్ని అర్థం చేసుకో వడానికి మళ్ళీ సినిమాను కళ్ళముందు తెచ్చుకోవాల్సిన అవసరముంది. అప్పటివరకు గోపాలుడి కుటుంబాన్ని చూపించి, విడిపోయిన ప్రేమికులను చూపిస్తారు. ఇక్క డ వారిద్దరినీ గోపయ్య (కృష్ణుడు), గోపెమ్మ (గోపి కలుగా పోల్చారు దర్శకరచయితలు. వేర్వేరుగా ఉన్నా రని మొదటి వాక్యం విన్నా లేదా ఆ సమయానికి వచ్చే దృశ్యం చూసినా అర్థమైపోతుంది. కానీ చిక్కంతా వచ్చింది రెండో వాక్యంతోనే. "గోధూళి కుంకుమై గోపె మ్మకంటదా?" అంటే దూరంగా ఉన్న గోపయ్య/ అబ్బాయి)ని సందిన గాలి (గోధూళి) అతడిని ప్రేమిం చిన గోపెమ్మ నుదుటి తాకదా అని వేటూరి ఉద్దేశ్యం. "నుదుటి గాలి తగలడం అనే భావనను "కుంకుమై గోపెమ్మ కంటదా" అనే పదాల ద్వారా పలికించారు. ఇంకొక విషయం నుదుటిన కుంకుమ అంటే పెళ్లి అనే అర్థం కూడా,

ఆ పొద్దు పొడిచేనా? ఈ పొద్దు గడిచేనా? "పొద్దు" పొడిచేనా అంటే మనసులో కోరిక తీరి చీకటి వీడి వెలుగు ఉదయిస్తుందా? సినిమాలో ఈ వాక్యం దగ్గర హీరోయిన్ ను చూపిస్తారు. "ఈ పొద్దుఐ గడిచేనా అన్నప్పుడు హీరోని చూపిస్తారు అంటే వారిని వేరు చూసిన కాలం కులం తిరిగి కలపదా పొద్దు గడ వటంలే కష్టం ఉందంటాం కదా! ఆ అర్థంలో వాడారు, ఎందువలన అంటే అందువలన ఎందువలన అంటే దైవఘటన

పిల్లనగ్రోవికి నిలువెల్ల గాయాలు అల్లన మోవికి తాకితే గేయాలు పిల్లనగోవి అడవిలో దొరికే "వెదురు తో చేయబడుతుంది. ఎక్కడో అడలో దొరికే వెదురు అంటే వెనుకబడిన జాతికి చెందినదిగా అనుకోవచ్చు. ఇది శ్రీకృష్ణుడు చేతిలోకి చేరడంతో దాని స్థాయి పెరిగింది. ఇదే భావనను సీతారామశాస్త్రి" గారు "ము నులకు తెలియని జపమును జరిపినదా మురళీగా నవెల్లి, వెనుకటి బ్రతుకున చేసిన పుణ్యంకాదుకదా" అని "నీ శ్వాసలో పాటలో కూడా వ్రాయడం జరిగింది. ఈ వాక్యాల భావన రెండు రకాలుగా ఉంది. ఒకటిపైన చెప్పినది. రెండవది ఈ కథతో సంబంధం కలిగినది. పిల్లనగ్రోతో వెనుకబడిన కులానికి చెందిన అబ్బాయి పోల్చారు. అల్లన మోవి అనగా శ్రీకృష్ణుడి పెదవి అన గా పెద్ద కులపు అమ్మాయి. అంటే, ఇద్దరూ ఒకటైతే ఆనందం (గేయాలు) అని భావన. ఇంకా సినిమాలో హీరో వేణు విధ్వాంసుడు కూడా, చేతిలో ఎప్పుడూ ఫ్లూటుంటుంది. ఈ వేణుధరుని చెంతకు ఆ లలన చేరితే ఆనంద గీతాలే కదా, ఆ మురళి మూగే, ఈ పేద మోడినా ఆ గుండె



గొంతులో ఈ పాట నిండదా? ఈ రెండు వాక్యాలు చమత్కార ప్రయత్నాలు. వీటిలో ఈ ప్రేమికులను మురళి, పేదతో మళ్ళీ పోల్చడం జరిగింది. పెద్ద కులానికి భయపడి ప్రేమను గెలిచే ప్రయత్నంగా గొంతెత్తలేని అబ్బాయి. పెద్దలకు గౌరవ మిచ్చి నోరు మెదప ని అమ్మాయి గురించి చెబుతూ, అందరి ముందు మాట్లాడలేకపోయినా కూడా వారి మనసుల్లో ఇద్దరు వ్యక్తులను కలపలేని ఈ కులమతా లేందుకు?" ఆ "ప్రశ్న" స్థానంలో "ఈ పాట నిండేదా" అని చేసిన ప్రయత్నం, ఆ గోపాలుడు కుటుంబం పాడు కునే పాట విడిపోయిన ప్రేమికుల మనసులో కూడా మెదులుతోందని చెప్పడం.. ఈ కడిమి పూసేనా? కడిమి పువ్వు పూయడానికి అన్ని పువ్వుల కంటే చాలా ఎక్కువ సమయం తీసుకుంటుంది. మొగ్గ వికసించ డానికి కొన్ని రోజులు వారాలు కూడా పడుతుందట. సినిమా లో వీరి ప్రేమకథ కూడా అంతే కదా!ఆ కలిమి చూసేనా? కలిమి అంటే ఐశ్వర్యం,ఆనందం, సంతో షం,ఆరోగ్యం.ఆయుష్షు అనేనానార్థాలున్నాయి. ఈ మోడుబారిపోయిన ప్రేమికుల జీవితాలు మళ్ళీ సంతో షంతో వికసిస్తాయా? మళ్ళీ ఒకటవుతారా ఆ ఈ వాకా ల సారాంశం. ఎందువలన అంటే అందువలన ఎందు వలన అంటే దైవఘటన. ఎవరి మీద తప్పు తోయ కుండా వేటూరి ఆ కనపడని దేవునిపైనే భారం వేసేసారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
సోమవారం 21-1-2019

సామాజికసేవను బాధ్యతగా భావించాలి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి లావు నాగేశ్వర్రావు ఘనంగా లోక్‌నాయక్ ఫౌండేషన్ పురస్కార వేడుకలు





విశాఖపట్నం,న్యూస్‌లీడర్: సామాజికసేవను ప్రతిఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి లావు నాగేశ్వ ర్రావు తెలిపారు. కళాభారతి ఆడిటో రియంలో లోక్‌నాయక్ ఫౌండే షన్ 15వ వార్షిక పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజానికి సేవచేయ డంలో కలిగే ఆనందం మరెం దులోనూ దొరకదన్నారు. త్యాగాలు చేసి సేవచేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరూ ఎంతోకొంత సమాజ సేవకు తోడ్పడితే చాలన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జాస్తీ చలమేశ్వర్ మాట్లాడుతూ సమాజానికి సేవచేయాలన్న వారి సంఖ్యరోజు రోజుకు తగ్గిపోతోం దన్నారు. సమాజానికి సేవ చేసేవారే నిజమైన సెలబ్రెటీల న్నారు. కేరళా హైకోర్టు న్యాయమూర్తి దామా శేషాద్రి నాయుడు మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి ప్రకటించిన అంతరించిపోయే బాషల జాబితాలో తెలుగు వుందని, మనబాష అంతరించి పోతే మన సంస్కృతి కూడా అంతరించిపోతుం దన్నారు. కేరళ మానవహక్కుల కమీషన్ చైర్మన్ ఆంథోని థామ్‌నిక్ మాట్లాడుతూ ముగ్గురు గొప్పవారికి అవార్డులు ఇవ్వడం అభినందనీయ మన్నారు. తెలుగుజ్ఞానపీఠ్ అవార్డు గా పేరొందిన లోక్‌నాయక్ ఫౌండేషన్ జీవితసాఫల్య పురస్కార అవార్డుగ్రహీత అంపసయ్య నవీన్ మాట్లాడుతూ సాహిత్యంతో మనిషి ఆలోచనలో మార్పు వచ్చి సంస్కారవంతుడవుతాడన్నారు. సాహిత్యం వలన మనిషి మహాంకత్వంనుంచి బయటపడతాడని, అలెక్స్‌హెలీ నవల రూట్స్ ని అమెరికా లో టీవీలలో సీరియల్ గా వేయడం వలన క్రైంరేటు తగ్గిందన్నారు. కేవలం ఒక సాహిత్యం మాత్రమే మనిషిని ప్రభావితం చేస్తుందన్నారు. లోక్‌నాయక్ ఫౌండేషన్ జీవితసాఫల్య పురస్కారం తనకి ఇవ్వడం అదృష్టంగా బావి స్తున్నానన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహితీవేత్తలు, కళాకారులు, సంఘ సంస్కర్తలను గుర్తించి గత పదిహేను సంవత్సరాలుగా అర్హులైన వారిని గుర్తించి అవార్డు, రివార్డులతో సత్కరించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ కర్యాక్ర మానికి రాజకీయనాయకులను గౌరవ అతిదులుగా పిలవకుండా రాజకీయనేపద్యం సోకకుండా కార్య క్రమాన్ని నిర్వహి స్తున్నామని తెలిపారు. లోక్ నాయక్ ఫౌం డేషన్ జీవిత సాఫల్య పురస్కా రంతో పాటు రూ. 1.5లక్షల నగదును అంపసయ్య నవీన్‌కు అందించారు. అదేవిదంగా బాలల వికాసానికి చేసిన కృషిని గుర్తిస్తూ గుంటూరుకు చెందిన మంగాదేవీకి, కళా సాంస్కృతిక రంగాలలో సేవలం దించిన హైదరాబాదుకు చెందిన వంశీ రామరాజుకు జీవనసాఫల్య పురస్కారాలతో పాటు రూ.50వేల నగదును ముఖ్య అతిదుల చేతుల మీదుగా అందించారు. అవార్డు గ్రహీత లను ప్రముఖ జర్నలిస్ట్ అప్పరసు కృష్ణారావు సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు సాహితీప్రియులు, కళాప్రియులు హాజరయ్యారు.













బాల్యం ముద్దు మురిపాలతో సాగాలి : సుప్రీంకోర్టు న్యాయమూర్తులు



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవితంలో మొత్తం బాల్యమంతా మురిపాలతో సాగినప్పుడే వారి ప్రాథమిక హక్కుకు మద్దతునిచ్చిన వారమవుతామని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్, ప్రస్తుత న్యాయమూర్తులు జస్టిస్ శరత్ అరవింద్ బాబ్డే, జస్టిస్ లావు నాగేశ్వరరావులు అన్నారు. శనివారం పిఠాపురం కాలనీలో చైల్డ్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం నేతృత్వంలో రూపొందించిన బాల్యమే ముద్దు వారి జీవితాలు పనిభారం కానీవ్వొద్దు" పేరిట ముద్రించిన అవగాహన కరపత్రాలను సుప్రీంకోర్టు కోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ చలమేశ్వర్, శరత్ అరవింద్ బాబ్డే, లావు నాగేశ్వరరావు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, లీడర్ దినపత్రిక సంపాదకులు వివి రమణమూర్తిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ మాట్లాడుతూ చైల్డ్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం రూపొందించిన ఈ కరపత్రంలో ఒకవైపు బాలల హక్కులు రక్షణపై సమాజాన్ని మేల్కొలిపేదిగా ఉందన్నారు. అలాగే బాల్య దశలో వివాహాలు చేయడం వలన వారి జీవితాలు శారీరక మానసికంగా ఏవిధంగా కృంగి కృశించి పోతుందో చక్కగా ప్రచురించి వైద్యుల సూచనలు, సలహాలను బహిర్గతం చేయడం అభినందించ విషయమన్నారు. బాలలకు ఉపయుక్తంగా ఉండే కరపత్రాన్ని రూపొందించిన గోండు శీతారామును అభినందించారు. జస్టిస్ అరవింద్ బాబ్డే, జస్టిస్ లావు నాగేశ్వరరావులు మాట్లాడుతూ బాల్య వివాహాల అనర్థాలు, బాల కార్మిక వ్యవస్థల వల్ల జీవితాలు చిన్నాభిన్నం కాకుండా రూపొందించిన ఈ కరపత్రం ఓ ఆధ్యాత్మిక పేజీ వంటిదన్నారు.

ఈ కరపత్రాన్ని ప్రతి ఒక్కరూ చదివి మనసులో సంగ్రహించుకొంటే బాలలను ఎట్టి పరిస్థితుల్లోనూ బందీలుగా కాకుండా భవిష్యత్ తరాలకు చక్కని దిశ దిశా నిర్దేశకులుగా మార్చవచ్చున్నారు. చైల్డ్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం రాష్ట్రమంతటా ఇటువంటి కరపత్రాలను ప్రచురించి నేరుగా సమాజానికి చేరేలా కృషి చేయాలన్నారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, లీడర్ పత్రిక సంపాదకులు వివి రమణమూర్తిలు మాట్లాడుతూ సిఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం నిత్యం పిల్లల సంక్షేమం వారి హక్కుల రక్షణే ధ్యేయంగా ముందుకు వెళు న్నారని అన్నారు. ఆయనకు తాము పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి శకుంతల, జిల్లా అధ్యక్షుడు పి సత్యకుమార్, ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, కార్యదర్శి కె ఎల్లయ్య, ఉప కార్యదర్శులు పి శేఖర్, రుక్మిణిలు పాల్గొన్నారు.

15వ వార్డులో రావాలి జగన్.. కావలి జగన్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రావాలి జగన్.. కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా గడపగడపకూ నవరత్నాలు కార్యక్రమాన్ని దక్షిణ నియోజకవర్గంలోని 15వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి ముఖ్య అతిధిగా హాజరై వార్డులోని గడపగడపకూ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, రాబోయే రోజుల్లో జగనన్న అధికారంలోకి వస్తే ప్రజా సంబంధిత సంక్షేమ కార్యక్రమాలైన నవరత్నాల వలన ప్రజలు అన్ని విధాలా లబ్దిపొందుతారని ప్రజలకు తెలియజేశారు. రాజన్న బిడ్డ జగనన్నను ముఖ్యమంత్రిని చేసిన నాడే మళ్లీ రామరాజ్యం సిద్ధిస్తుందని ఆయన అన్నారు. స్థానిక వార్డు అధ్యక్షుడు ఎన్.సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జాన్ వెస్లే, లంక శ్రీను, చిన్ని, గోవింద్ రెడ్డి, గణేష్ రెడ్డి, అమ్మాజీ, అప్పారావు, ప్రసాద్ రెడ్డి, ప్రసాద్.పి, ఈశ్వరరెడ్డి, పెద్దరాజు, షరీఫ్, అధిక సంఖ్యలో మహిళలు, వైఎస్ఆర్ సీపీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటా జనసేన ప్రచారం

జనసేన పార్టీ నాయకులు సుందరపు విజయ్ కుమార్





అచ్యుతాపురం : జనసేన పార్టీ యలమంచిలి నియోజకవర్గ నాయకులు సుందరపు విజయకుమార్ జనబాట కార్యక్రమం ఆదివారం అచ్యుతాపురం మండలం చీమలపల్లి గ్రామం లో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో సుందరంపు విజయ్ కుమార్ జనసైనికులు ఇంటింటికి వెళ్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలు ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. జనసేన పార్టీ అధికారం వస్తే ఉచిత గ్యాస్ పంపిణీ , విద్య , వైద్యం అందుతుందని జనసేన పార్టీతోనే ప్రజా సంక్షేమం పథకాలు సాధ్యమని విజయకుమార్ తెలిపారు.


ఆయన గ్రామంలో సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జనసేన పార్టీ శాఖ జిల్లా సోషల్ జస్టిస్ కమిటీ సభ్యుడు సతీష్ పైలా రామానాయుడు , గుర్రాల బద్రి, పి అప్పలరాజు, పి శ్రీను , పారి రవి పిల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

భిన్న అస్తిత్వాలు తొలగిపోవాలి

ప్రజాస్వామిక రచయిత్రల వేదిక జాతీయ అధ్యక్షురాలు రజిత



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: ప్రస్తుత మహిళలు, రచయితలు మధ్య బిన్న అస్తిత్వాలు తొలగిపోయి స్నేహ సహను భవాలను అబివృద్ది చేసుకోవాలని ప్రజా స్వామిక రచయిత్రిల వేదిక జాతీయ అధ్యక్షురాలు అనిశెట్టి అజిత సూచిం చారు. ఆదివారం వేదిక ఆద్వర్యంలో వీజెఎఫ్‌లో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ హేతుబద్ధ ఆలోచనా విదానం, స్వేచ్ఛా సమానత్వ విలువల వాస్తవీకరణ తదితర అంశాలపై అవగాహన కోసం ప్రరవే ఆద్వర్యంలో ఫిబ్రవరి 2,3 తేదీలలో సమాలోచన మరియు వార్షిక సదస్సు కార్యక్రమాన్ని ఆంధ్రాయూనివర్సిటీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ హిందీ సమావేశమందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామిక రచయితల వేదిక స్థాపించి తొమ్మిదేళ్ళు అయిందని గతంలో మనలోమనం పేరుతో ఒకసంవత్సరం కార్యక్రమాలు నిర్వమించామని, మొత్తం పదేళ్ళు పూర్తయిన సందర్భంగా జాతీయస్థాయి కార్యక్రమం విశాఖలో ఏర్పాటుచేస్తున్నామన్నారు. స్త్రీల అస్థిత్వం సాంస్కృతిక సవాళ్ళు ప్రదానాంశంగా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రైటర్స్ అకాడమీ చైర్మన్ వివి రమణమూర్తి మాట్లాడుతూ స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు, కులమత దాడులకు వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం వుందన్నారు. ప్రజాఉద్యమాల్లో అందరూ బాగస్వాములు కావాలన్నారు. థాంసన్ రిక్రూటర్ ఫౌండేషన్ నిర్వహించిన సర్వేలో స్త్రీలకు అత్యంత ప్రమాదకరంగా గుర్తించిన దేశాలలో భారతదేశం అయిదవ స్థానంలో వుండటం దారుణమన్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ కార్యదర్శి కెఎన్ మల్లేశ్వరీ, జాతీయ సమన్వయకర్త బండారు విజయ, తెలంగాణాశాఖ కార్యదర్శి కాత్యాయని విద్మహి పీవోడబ్యూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి లక్ష్మీ, ప్రరవే సభ్యురాలు జహారా, వర్మ తదితరులు పాల్గొన్నారు.



అరకులోయంలో బెలూన్ ఫెస్టివల్ అంగరంగ వైభవంగా సాగుతోంది. ఆదివారం ఈ గగన విహారానికి శుభం కార్డు పడుతుంది.
- న్యూస్‌లీడర్, అరకు

అఖిల్.. నో ఫార్మాలిటీస్



అక్కినేని కుటుంబంతో తారక్ అనుబంధం ఎలాంటిదో మిస్టర్‌మజ్ను ట్రైలర్ వేదుక రివీల్ చేసింది. కింగ్ నాగార్జునను బాబాయ్ అంటూ ఆప్యాయంగా పిలిచారు యంగ్ టైగర్. చైతన్య అఖిల్ ఇద్దరినీ సోదర సమానులుగా భావిస్తాడు. సొంత కుటుంబం అన్న భావన తనకు ఉందని వేదికపైనే తారక్ అన్నారు. మజ్ను వేదికపై తారక్ స్పీచ్ ఆద్యంతం ఎంతో ఎమోషనల్ గా సాగింది. అక్కినేనీస్ తో తన బాండింగ్ గురించి ఎవరికీ తెలియని సంగతుల్ని చెప్పారు తారక్. ఇదే వేదికపై తారక్ తో తన అనుబంధాన్ని అఖిల్ గుర్తు చేసుకున్నాడు. ఎన్టీఆర్ని నేను టైగర్ అని పిలుస్తాను. నిజంగా ఆయన టైగర్. ఎందుకంటే ఆయన ఎనర్జీని ఎవరూ మ్యాచ్ చేయలేరు. తారక్గారు అంటే ఆయన తట్టుకోలేరు. అలా అంటే ఎంట్రా బలిసిందా? అని అంటారు అని అఖిల్ అన్నారు. తారక్ ఇక్కడ వచ్చినందుకు థాంక్స్. తను ఈ ఫంక్షన్ కి వస్తున్నానని చెప్పగానే తనకు థాంక్స్ మెసేజ్ పంపాను. అరే అలా ఫార్మల్ గా ఉండకు. ఇది నా బాధ్యత అని తను అన్నాడు. అక్కినేని ఫ్యాన్స్ ఎన్టీఆర్ అభిమానులకు థాంక్స్. మీరే మా ధైర్యం.. మా అండ అంటూ అఖిల్ వేదికపై ఎమోషనల్ అవ్వడం సర్వత్రా చర్చకొచ్చింది. అఖిల్ అక్కినేని మాట్లాడుతూ – సినిమా సక్సెసవ్వాలంటే మంచి నిర్మాత కావాలి. ఈ సినిమాకు గాడ్ ఫాదర్ బివిఎస్ ఎన్.ప్రసాద్ గారు. మా తాతగారితో సినిమా చేసిన ఆయన నన్ను నమ్మి సినిమా చేసినందుకు ఆనందంగా గర్వంగా ఉంది. ఈ ఆల్బమ్ నాకు ఎంతో స్పెషల్. శేఖర్ మాస్టర్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఇక డైరెక్టర్ వెంకీ నాకు మంచి ఫ్రెండ్. మూడేళ్ల క్రితం నాకు తను ఈ స్క్రిప్ట్ చెప్పాడు. మూడో సినిమాకు ఈ స్క్రిప్ట్ కరెక్ట్ వెయిట్ చేస్తావా? అన్నాను. తను సరేనని వెయిట్ చేసి ఇప్పుడు సినిమా తీశాడు. తను నాకు పెద్ద ఫ్యాన్. నా కోసం వెయిట్ చేసినందుకు తనకు థాంక్స్. నా మెంటర్ గైడ్ నాన్నగారే. ఆయన నాకు స్నేహితుడు.. పెద్దన్నయ్యతో సమానం. ఆయన ఇచ్చే సపోర్ట్.. గైడెన్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే.

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సంచలనం..!

క్వార్టర్ ఫైనల్‌కు చేరిన ఆష్‌బార్టీ.. షరపోవా ఓటమి



కాన్‌బెర్రా: ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సంచలన జరిగింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ ప్రీక్వార్టర్స్‌లో దిగ్గజ క్రీడాకారిణి మరియా షరపోవా అనూహ్యంగా ఓటమిపాలయ్యారు. షరపోవాపై 4–6, 6–1, 6–4 తేడాతో సంచలనం ఆష్‌బార్టీ సంచలన విజయం నమోదు చేశారు. ఆదివారం ఇక్కడి మెల్‌బోర్న్ పార్క్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో ఆష్‌బార్టీ అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్నారు. దీంతో గ్రాండ్‌స్లామ్‌లో తొలిసారి ఆష్‌బార్టీ క్వార్టర్ ఫైనల్‌కు చేరారు. ఈ దశాబ్దంలో తొలిసారి అస్ట్రేలియన్ క్వార్టర్ ఫైనల్‌కు చేరిన తొలి ఆస్ట్రేలియన్ ప్లేయర్‌గా ఆమె రికార్డు సృష్టించారు. 22 ఏళ్ల ఆష్‌బార్టీ 5సార్లు గ్రాండ్‌స్లామ్ విజేత అయిన షరపోవాను ఓడించడం విశేషం.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**